
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

40 పైసలు

19-9-69



జీవితానికి అర్థం ఫలానా అని నిర్ణయించి లేదు
మనం అర్థం చేసుకోవడంలో ఉంది.



ఉత్తరాలు

కార్టూన్

ఈమధ్య మీ సచిత్ర వార పత్రికలో వేయుచున్న కార్టూనులలో ఇంజనీర్ల నిరుద్యోగసమస్యకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నారు. ఆకార్టూనులు నవ్వుకుబదులు, కడుపులో వికారము కలిగిస్తున్నవి. ఏ అమ్మాయి యీకాలంలో ఇంజనీరును తన భర్తగా వద్దంటుంది? **మనదేశ పురోభివృద్ధి ఇంజనీర్ల భుజస్కంధాలపై నిలిచియున్నదన్న నగ్నసత్యం మరువరానిది! అట్టిసత్యమును** విస్మరించి దేశ పునర్నిర్మాతలైన ఇంజనీర్లపై యిట్టి కార్టూనులు వేసి ప్రజలలో ఒక అపోహ కల్గించుట నిజముగా మీ పత్రికకు సిగ్గుచేటు. ఇంజనీర్లు నిరుద్యోగులు కావటానికి ప్రభుత్వ దమన నీతి, చేతకానితనము కారణము కాని, యింజనీర్లయొక్క తెలివితేటలు శక్తి లోపించి కాదు. అవకాశము రావాలే కాని యింజనీర్లు వారి శక్తిని నిరూపించుకోవటానికి ఎప్పుడూ సిద్ధముగానే యున్నారు. తెలివి తేటలు కలిగియుండి కృషి చేసే వారిని అట్టడుగునత్రొక్కి ఉత్తరాయణం దక్షిణాయణం కోసం ప్రాకులాడే యీ ప్రభుత్వం మీద ఏమున్నా మీకు చాతనైతే కార్టూనులు వేసుకోండి! అంతేగాని ఏవోకార్టూనుల నేసేశాం, ప్రజలు నవ్వేస్తారని చంకలు గుద్దుకోవడంలో సరిపోదు. ఏమీ ఆలోచించకుండా నిరుద్యోగానికి కారణం యింజనీర్లేయని భావించే మూర్ఖులు కొందరుంటారు. కాని వాటిని ఆలోచించకుండా ప్రచురించే మిమ్మల్ని ఏమనియనాలో ఏ నిఘంటువు వెతికినా కనబడుట లేదు. పత్రికా సంపాదకునిగా మీరు మీబాధ్యతలు విస్మరించారనుటకు యిది ఒక నిదర్శనము. ఇలాంటివి మళ్ళీ భవిష్యత్తులో జరుగకుండా జాగ్రత్తపడతారని, యిది వ్రాస్తున్నాము. పత్రిక పేరు ప్రతిష్ఠలు పోగొట్టుకొనడానికి యిలాంటి కార్టూనులు ప్రచురించడం కారణభూతమవుతుంది ఆలోచించి, ప్రభుత్వము తన కర్తవ్యము గుర్తించే విధముగా ఏమన్నా కార్టూనులు వేయండి. అంతేగాని, అమాయకులైన యింజనీర్లను మీ కార్టూనులతో బాధ పెట్టవద్దు. ఉత్తరాల శీర్షికలో ఈ ఉత్తరం తప్పక ప్రకటిస్తారని ఆశిస్తూ, మీ పత్రిక పురోగాభివృద్ధి కాంక్షించే

—డి. వి ప్రసాద్ బాబా, ఛైర్మన్,
ఏక్షన్ కమిటీ,
(ప్రభుత్వం ఇంజనీరింగ్ కాలేజీ) కాకినాడ

వ్యాసాలు

పారిశ్రామికరంగంలో ఆంధ్రులలో పోటీపడే శక్తి తెలంగాణా "సోదరులకి లేక, ఆ అసమర్థతను ఈర్ష్యగా మార్చుకొని ఉక్రోషం కొద్దీ ఆంధ్రుల మీద విరుచుకుపడుతున్నారు ఆంధ్ర పారిశ్రామిక దారుల పెట్టుబడిని రూపుమాపడమే ఉద్దేశంగాగల,ఇతర రాష్ట్రాల పెట్టుబడిదారులు ఈ అగ్నికి ఆజ్యం పోస్తున్నట్లు కనబడుతున్నది. అన్యాయ పద్ధతులలో ఎన్నికలు గెలిచే నాయక శిఖామణులు అవకాశము ప్రజలకు తప్పుదోవ పట్టించేందుకు కంకణం కట్టుకుంటే ఇక చెప్పవలసిందేముంది?

ఈ పరిస్థితులలో ఈ రెండు ప్రాంతాలవారు విడిపోవడమే పరువురికీ (ముఖ్యంగా ఆంధ్రులకి శ్రేయో దాయకంగా కనిపిస్తున్నది

పి. ఆర్. సంపత్ (బరోడా)

* * *

బెహన్‌జీ మీద కోపముగాదు. ఈ రోజులలో ఎమ్ ఎ, బి ఎ, ఎల్. ఎల్. బి, మొదలయిన డిగ్రీలు కల నిరుద్యోగులు ఎంతోమంది ఉన్నారు! కాని ఇలా ఎవరూ వ్రాయలేదు. ముఖ్యముగా నా తమ్ముడు ఎమ్ ఎస్ సి., ఇతనికి ఉద్యోగంలేదు. రెండవ తమ్ముడు ఎమ్. ఇ. (మెకానికల్) దేర్ ఈస్ నోజాబ్ ......

ఒక తెలుగు సోదరుడు (షిల్లాంగ్)

* * *

దాదాపు పన్నెండు సంవత్సరాల నుండీ నేను ఆంధ్ర సచిత్రవారపత్రికను చదువుతున్నాను ఇది ఒక మంచి పత్రిక అనే సద్భావం నాకుంది. ఈమధ్య అంటే దాదాపు రెండు నెలల నుంచీ మన పత్రికలో తెలంగాణా సమస్య గురించి ప్రచురించబడుతున్న రాశి గారి మరి యితరుల వ్యాసాలు నాటి మీద జరిగే వాదోపవాదాలు చూచి బాధపడి యిది వ్రాయక తప్పలేదు.

25—7—69 సంచికలో తెలుగు సమైక్యతా మైదానంలో తోడేళ్ళ గుంపు అనే పేరుతో శ్రీ వై. యాదగిరిగారు తెలంగాణా ఉద్యమకారులకు నాయకులు రోజూ ఫలహారాలు పెట్టించారనీ, ముమ్మర సత్యాగ్రహంలో పురుషుడికి మూడు రూపాయలు, స్త్రీలకు ఆరు రూపాయలు ఇచ్చి, టాక్సీ ఊరేగింపులలో ఒక్కొక్కరికి 10 రూ. ఇచ్చారని అనేక నిందలు మోపారు. తెలంగాణా నాయకుడు శ్రీ అమోస్ కేరళీయుడని అన్నారు. శ్రీ అమోస్ గారిది నల్లగొండ జిల్లాలోని ఒక గ్రామమని వారికి తెలియదేమో! వారు పైన చెప్పిన వన్నీ ఎంత నిజాలో దీన్ని బట్టే తెలుస్తున్నది

తెలంగాణా ఉద్యమాన్ని నడిపిస్తున్నది తెలుగేతరులు శ్రీయుతులు పిట్టీ, మేల్కోటే, మల్లికార్జున్, మదన్‌మోహన్, అమోస్ గారలు అనీ వారికి తెలుగులో మాట్లాడుటమైనా తెలియదనీ కూడా అన్నారు. షహభాష్! సర్వాబద్ధాలతో, వ్యక్తి దూషణలతో వ్రాసే ప్రతి ఉత్తరాన్ని ప్రచురిస్తున్న సంపాదకులు అభినందనీయులు.

ఇవన్నీ చూసిన శ్రీ యాదగిరిగారు సమైక్యతా ఊరేగింపులు చూడలేదా? వారే గనక చూచి వుంటే రోజుకు అన్నపానాలతో, 15 రూపాయలు ఇచ్చి తీసుకొని వచ్చిన లంబాడీలు, వ్యవసాయకూలీలు కనిపించలేదా? కావాలని కళ్ళు మూసుకున్నారా? మా ప్రాంతంలో ఒకచోట జరిగిన సమైక్యతా సదస్సులో కాస్త విద్యాకేటెడ్‌కి 7 రూ.లు, కూలాళ్ళకు, రిక్షావాళ్ళకు 5 రూ. లు ఇచ్చి ఊరేగింపు ఎదన్ను జరిగిన సంగతి గూడా బహుశా వారికి తెలిసి వుండదా! ఎటు చూసినా అందమైన భవనాలు, సినిమా పరిశ్రమలు, ఫ్యాక్టరీలు మొదలైన వాటితో హైదరాబాద్ సరిహద్దులు లేకుండా పెరిగిపోయిందన్నారు. ఆంధ్రులు రాకపోతే పెరిగేది కాదా? స్వాతంత్రం వచ్చిన తరువాత అత్యంత అభివృద్ధిగాంచిన అన్నినగరాలకు వెళ్ళి ఆంధ్రులే అభివృద్ధి చేశారా?

ఇక 1—8—69 సంచికలో రాశి గారు ఒకరికి ఇచ్చిన జవాబులో తమిళులనీ, కన్నడం వారినీ ఉత్తరదేశం వారినీ వదిలిపెట్టి కేవలం ఆంధ్రులను మాత్రమే హింసించే (తెలంగాణా వారి) మనస్తత్వం శాస్త్ర పరిశోధనకు తగిన వస్తువన్నారు. అంటే వారిని గూడా హింసించి పారద్రోలమనే రాశి గారి మనస్తత్వం యెటువంటిదో!

ఒక ప్రభుత్వోద్యోగి సజీవ దహనం జరిగిందన్నారు. నిజమే! అయితే అది ఎవరు చేశారు. తెలంగాణా ఉద్యమకారులేనా? నిజానిజాలు వారికే మాత్రం తెలవదని నా అభిప్రాయం.

వారికి పరిచయమున్న వ్యక్తి తెలంగాణా వీరుల దెబ్బలకు గురి అయి చనిపోయినాడట, ఒక మాజీ పార్లమెంటు సభ్యుడి (పేరేమిటో మరి?) కన్ను పీకేశారట.

మా కాలనీలోని ఒక తెలంగాణా అసిస్టెంటు ఇంజనీరు విజయవాడకు పోతుంటే మధ్య దారిలో (నందిగామ) ఆపి కొట్టారు ఆంధ్రులు. డెబ్బై లారీలలో రెండు వేల మంది తెలంగాణా మీదికి అనేక ఆయుధాలతో, దాడికి వచ్చి కోదాడ దగ్గర అభాసుపాలయి వెనక్కిపోయారు. ఆంధ్రులు (ఈ వార్త ఆంధ్రపత్రిక దినపత్రికలోనిదే) దీన్ని చూసే ఎవరు సహనం కలవారో తెలుస్తూనే వుంది.

సమైక్యత కావాలి అని కొందరు, మనం విడిపోదాం అని కొందరు వ్రాశారు. మన పత్రికలోని ఉత్తరాల శీర్షికకు చూస్తేనే తెలుస్తుంది ఒకరిపై ఒకరికి ఎంత సద్భావమున్నదో. భావసమైక్యతే లేనప్పుడు వ్యక్తి సమైక్యత ఎక్కడిది?

మనం విడిపోదాం అని మీరూ నేనూ అన్నంత మాత్రాన చాలదు. అనవసర వాదోపవాదాలెందుకు! పత్రిక మీద ఉన్న సద్భావం పోవటానికి తప్ప దేనికీ పనికిరానివి వాదోపవాదాలు.


దీన్ని సంపాదకులెలాగూ ప్రచురించరని నాకు తెలుసు. ఫరవా లేదు! ప్రచురించకపోయినా దీని భావాన్ని గ్రహించి అనవసర వాదోపవాదాలు నిలిపి వేస్తే చాలు.

కే. వి. దుర్గామోహన్‌రావ్ (మిర్యాలగూడా)

* **జవాబు.**

పూర్తిగా విడితెలంగాణావాదాన్ని బలపరిచే ఈ విలేఖరి ఎవరు ఎవరిని హింసించినా మంచిదికాదని మనవి చేసుకుంటున్నాడు.

—రాశి.


"చదువులోనూ ఆటలోనూ
ఆమె నేర్పు గలది!"
కాని, కొన్నాళ్లకు ముందు ఆమెకు ఎంతో నీరసంగా వుండేది. నేను ఆమెను డాక్టరికి చూపించాను.
డాక్టరు ఇలా అన్నారు: "అదనపు శక్తి కోసం మీ అమ్మాయికి రోజూ హార్లిక్స్ ఇవ్వండి."
హార్లిక్స్ త్రాగటం వల్ల ఇప్పుడు ఆమె ఉత్సాహంతో ఉబ్బి పోతున్నది!
హార్లిక్స్ ఆమెకు శక్తి ఉత్సాహములను యిచ్చింది!
పెరిగే పిల్లలకు చురుకుగా వుండుటకు కావలసిన అదనపు శక్తిని యిచ్చుటలో హార్లిక్స్ సహాయపడుతుంది. డాక్టర్లు పిల్లలకు హార్లిక్స్‌ను సిఫార్సు చేస్తారు. ఎందుకంటే అది వారికి దృఢత్వాన్నీ బలాన్నీ యిస్తుంది. మీ అమ్మాయికి కూడ హార్లిక్స్ అవసరము!
Horlicks
THE IDEAL FOOD DRINK FOR ALL AGES
పూర్తి మీగడ గల పాలతో గోధుమ పిండి మరియు మాల్టెడ్ బార్లీల పోషకవంతమైన సారముల చేర్చి తయారు చేయబడినది
హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!
HL 7573 AN

గౌరవనీయులైన ఆంధ్రసచిత్ర వారపత్రిక సంపాదకుల గారికి, నమస్కారము. ప్రతివారము ఉత్తరాలు శీర్షిక చదివే వారిలో నేనొకడిని నా యందు దయతలచి నా ఉత్తరమును కూడా పత్రికలో ప్రచురించవలెనని కోరుచున్నాను.

విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, వ్యాపారులు, తల్లిదండ్రులు 'ప్రత్యేక తెలంగాణా రాష్ట్రము కొరకు' దీక్షా కంకణము వహించి పోరాడుచున్నవారు. మీ ఆంధ్రప్రాంతమువారు వ్రాసే ప్రతిమాటా అత్యంత బాధ కలుగుచున్నది విజయవాడ, గుంటూరులలో ఉన్న కొంతమంది ప్రబుద్ధులు ఆంధ్రులకు తెలంగాణాలో రక్షణ కల్పించాలని ఆస్తి ప్రాణ నష్ట పరిహారము చెల్లించాలని వాగుచున్నారు. అమాయకులైన తెలంగాణ ప్రజల ప్రాణాలు బలిగొంటున్న రాక్షసముఖ్యమంత్రి పదవినుండి దిగిపోవాలని మాత్రము కోరడం లేదు అంతేకాకుండా హైదరాబాద్ రేడియో ప్రచారం చేసి (ప్రతిమాటా, ప్రతిచర్య ఆంధ్రప్రాంతము మీద పక్షపాతంతో తెలంగాణాలోని అత్యాచారాల గురించి ప్రస్తావిస్తారు) తెలంగాణా వారికి జరుగుచున్న అన్యాయాలను గురించి చర్చించడం లేదు పత్రికలు, రేడియో మొదలుకొని ప్రతివార్తా సంస్థ ఆంధ్రప్రాంతము వారిదే పెత్తనం కొనసాగడం వల్ల తెలంగాణా చాలా బలహీనమైన పరిస్థితికి ఎడిపోయింది రక్షణ రక్షణ అని అంటారే తప్ప హైదరాబాద్ తదితర తెలంగాణా ప్రాంతము విడిచిపెట్టి వెళ్ళడం లేదు మీ ఆంధ్రులు. ఆత్మాభిమానం లేనివాడు చెప్పుతో కొట్టినా, కాళ్ళు పట్టుకు కానిమీ ఆంధ్రప్రాంతమువాళ్ళు ఎంత నీచులో చెప్ప నవసరము లేదు తిన్న ఇంటివాసాలు లెక్కపెట్టే, అన్నం పెట్టిన వారికి సున్నం పెట్టిన వంశానికి చెందిన వారు మీ ఆంధ్రప్రాంతీయులు ఎవరో ఒకపత్రికలో ఎమ్మెల్యేల గురించి వ్రాస్తూ 'తెలంగాణ ఆంధ్రులు' అని అంటున్నాడు అసలు తెలుగు భాషకు ఆంధ్రభాష అని వేరేపేరు ఉన్నదే పోకాని మేము ఆంధ్రులము అని అనిపించుకోవడానికి అంగీకరించం. ఆంధ్రులంటేనే విషము కన్నా ప్రమాదమైనదివాళ్ళు. తెలంగాణాలో తాత్కాలిక ఆందోళన విరమణ వల్ల మురిసిపోతున్న ముఖ్యమంత్రి ఇతర అతని బంట్రోతులు (మంత్రులు) (వారితో మీ ప్రాంతపు.. కరిసారం కొండి) మురిసిపోతున్నారే తప్ప రేపు ఏమవుతుందో అని ఆలోచించటం లేదు రెండవ ప్రపంచ యుద్ధం లాంటిది వస్తే మనలోనే రావాలికాని వేరొకటికాదు. 1972 లో ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు కాక తప్పదు. అంతవరకు డబ్బు సంపాదించుకోవాలని ఆశతో సంపాదించుకోవాలేతప్ప మాపై అనవసరపు ప్రచారాలు చేసే ఇక్కడ నివసించే మీ ప్రాంతము వారి ప్రాణాలతో చెలగాట మాడుకుంటారని ఆంధ్రప్రాంతపు పత్రికలకు హెచ్చరిస్తున్నాం ముఖ్యమంత్రి ఇతర మంత్రులు మా దృష్టిలో కేవలం •• •• ••• తాత్కాలిక ఎన్ జి. వో. ల ఆందోళన విరమణ, విద్యార్థుల నిస్సహాయవల్ల ఉద్యమం కొంతకాలం నెమ్మదించుకొంటున్నది. జై హింద్

—ఆర్. మోహన్‌రావు. (భువనగిరి)

ఉత్తరాలు

25—7—69వ తేదీ సంచికలోని వై. రంగాచారి గిరి గారి 'తెలుగుసమైక్యతా మైదానంలో తోడేళ్ళ గుంపు' వ్యాసము చదివాకా ఈ లేఖ వ్రాయకుండా ఉండలేకపోతున్నాను యాదగిరిగారు వ్రాసినవన్నీ నిజమేనని ఆంధ్రరాజధానిలోనున్న ప్రతిఒక్కరికి తెలుసును ఈ విషయాలను తెలపడానికి ఎంతో మంది సంకోచించారు. కాని అవే విషయాలను యాదగిరిగారు నిర్భయంగా తెలిపినందులకు నా అభివందనములు.

జి సర్వానంద్, (హైదరాబాద్)

*   *   *

ఈనాటి తెలంగాణా ఉద్యమం, రాజ్యాంగంసరిగా తెలియని 'పెద్దమనుష్యులు' తెచ్చిపెట్టిన చిచ్చు. ప్రభుత్వం చేసిన తప్పులకు తోటి సోదరులను భరించటం భావ్యంకాదు. రక్షణలపేరుతో కాంపిటీషన్ తొలగించటం కాదు, గాని ఇంకా వెనుకబడేటట్లు చేయుటమే అవుతుంది విద్యార్థులలో అభివృద్ధికి ప్రత్యేక విద్యాబోధన, ఉద్యోగాలలో అభ్యర్థులకి ప్రత్యేక శిక్షణముఖ్యం దేనికైనా సామర్థ్యత అవసరము ప్రాంతీయతకాదు అని తెలుసుకోవాలి తెలంగాణా నాయకులు అసూయ ఆకలి తీర్చదు! ఉద్యమం మంచి చెడులు ఎలా ఉన్నా, నాయకులలో అధికారులలో నిష్పక్షపాత పరివర్తన కలిగితే అది నూతన తెలుగుదేశానికి నాంది తెలంగాణీయులకేకాదు— అన్యాయాలు జరిగింది భారతదేశం అంతా ఉన్న జాడ్యం ఇది ప్రత్యేక తెలంగాణాలో అవి అన్నీ తొలగవు ప్రతి 'కొత్తసీసాలో పాతసారా' అవుతుంది. కాగా తెలుగుదేశం ముక్కలవుతుంది

ఈనాడు రక్షించాల్సింది భారతదేశాన్ని తెలంగాణానికాదు ప్రాంతీయ, భాషా, కులమత పక్షపాత పాశాలనించి కాపాడవలసింది విశాలభారతాన్ని. ఈ విషయం ఇప్పుడైనా తెలుసుకుంటే మంచిది దృష్టిని అటు మరల్చాలి.

శ్రీ వావిలాల (అ) భాగ్యనగరం

*   *   *

ఈమధ్య మీ పత్రికలో ప్రచురితమవుతూ వున్న తెలంగాణాపై వ్యాసాలు చదవటము జరిగినది అందులోను శ్రీ యాదగిరిగారు వ్రాసిన తెలుగు సమైక్యతలో తోడేళ్ళున్న వ్యాసం కూడ చదివాను భారత రాజ్యాంగము ప్రకారము ప్రతి పౌరునికి వాక్ స్వతంత్ర్యము కలదు అతడు తెలుగు వాడైనప్పటికి కాకపోయినప్పటికిని తెలంగాణాలో జరుగుచున్న అన్యాయములను ఖండించడానికి అధికారము కలదు వ్యాసకర్త వ్యాసము ప్రకారము శ్రీ మర్రి చెన్నారెడ్డి, శ్రీ మదన్‌మోహను, మరియు శ్రీ అహ్మద్ తెలుగువారైనప్పటికిని వారిని తెలుగువారు కాని వారిగా ప్రచురించి నందుకు విచారము ఇకపోతే శ్రీ రాశిగారు వ్రాసినట్లుగా తెలంగాణా వానిని నెప్పగొట్టడము లేదని చెప్పటము కంటే దొంగ లెక్కలు తాయారు చెయ్యడం చేతనేకావటం లేదు అని అంటే సుంచిది. మీ పత్రికలో, వ్యాసాలు ప్రచురించినంత మాత్రమున మా ప్రత్యేక తెలంగాణా ఉద్యమము ఆగిపోదు విజయం సాధించే వరకు మాకు విశ్రాంతి లేదు

జ్యోతి (హైదరాబాద్) తెలంగాణా.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం, 19 9 '69
శ్రీ సౌమ్యనామ సం॥ భాద్రపద మా శు అష్టమి

సంపుటము : 62 సంచిక : 2

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26 00
6 మాసముల చందా	13 00
3 మాసముల చందా	6 50

విషయానుక్రమణిక


పాడు సిండికేటు!
పరవాలేదు, నేను బాగు చెయ్యగలనేమో!
మొరార్జీ విషయం
రష్యా
నా దగ్గరకి రా! నే మేనమామని!
హో మరణం తర్వాత వియత్నాం
నిన్న
కూర్చుందాం. సమస్యల్ని పరిష్కరించుకుందాం.
.... నేడు

అరాజకశక్తులకి ప్రోత్సాహమా?

మక్కాలోనే విగ్రహారాధన మొదలుపెడితే ఇస్లామ్ ఏమయిపోతుంది— అని ఒక పాత పారశీకపు సామెత.

అలాగే కాబినెట్ మంత్రులే అరాజక ధోరణు లని ప్రోత్సహిస్తే దేశంలో శాంతిభద్రతలు ఏమయిపోవాలి—అని ఇప్పటివారు అడగవచ్చు.

కొన్ని రోజుల మునుపు కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి బాబూ జగజీవనరామ్ గారు ఒక ఉద్బోధన చేశారు. భూములు లేని వారందరూ ఖాళీగా ఉన్న నేలనీ, బంజరు భూములనీ తీసుకుని వ్యవసాయం మొదలు పెట్టమన్నారు. దీనివల్ల అలజడి ఏర్పడవచ్చునన్నారు. అవసరమయితే కారాగృహ వాసం కూడా తప్పదన్నారు. అయితే ఇదంతా బెదరికంకన్నా, అవమానాలకన్నా నయం అన్నారు. ప్రభుత్వం సోషలిజమ్ మార్గాన్ని దృఢంగా అనుసరిస్తోందన్నారు మంత్రిగారు. అప్పు అనేది శ్రమపడగలిగిన శక్తిని బట్టి ఇవ్వాలి అన్నారు వారే.

లార్డు వేవెల్ పోషణ

కామరాజ పథకం అప్పుడు కొంతకాలం తీసి వేస్తే బాబూ జగజీవనరామ్ 1946 నుంచీ కేంద్రమంత్రి వర్గంలో ఉంటూ వచ్చారు.

అసలు వీరిని పదవికి తీసుకువచ్చిన వ్యక్తి లార్డ్ వేవెల్. ఆయన శ్రీ జగజీవనరామ్‌ని అంబేద్కర్‌ని నాశనం చెయ్యటానికి పదవికి తీసుకు వచ్చారు.

బాబూ జగజీవన్‌రామ్ గారు (నేటి) రాజేంద్ర ప్రసాద్‌రోడ్‌లో ఒక పెద్ద బంగళాని తీసుకున్నారు. దీని ఆవరణ పెద్దది, లోపల చక్కటితోట. కాని, బాబూ జగజీవనరామ్ గారు ఒక్క హరిజనుడి నయినా తన ఇంట్లో వాటా తీసుకోమని పిలిచారా? లేదు. ప్రస్తుతం వారు ఉంటున్న ఇల్లు అంత కన్నా చిన్నదె అయినప్పటికీ మొత్తం మీద పెద్దదే.

బాబూ జగజీవన్‌రామ్ ఆహ్వానం?

ఎందరో హరిజనులకి తలదాచుకునేందుకు ఇంటి మీద కప్పు కూడా లేదు బాబూ జగజీవనరామ్ గారు వెంటనే కొందరు ఢిల్లీ ఉద్యోగి పేదలని తమతో వచ్చి ఉండమని ఆహ్వానిస్తే బాగుంటుంది. సోషలిజమ్ ఇంటి దగ్గరే మొదలు పెట్టినట్లు అవుతుంది -

ప్రధానమంత్రి మేడమ్ గాంధిగారు అప్పు ఇచ్చే పద్ధతి మారాలని అన్నారు. ఒక పథకం కలవ్యక్తి అప్పుకి తగిన వాడా అని ఆలోచించకుండా ఆపథకం అప్పుకి తగినదా అని చూడాలన్నారు. ఆమెకీ, ఆమె తండ్రిగారికీ కూడా విశ్వాస పాత్రుడయిన శ్రీకృష్ణమీనన్ ఆమెని అనుసరిస్తూ— ఆస్తి లేకపోయినా పెట్టుబడిని సృష్టించే శక్తి గల వారికి అప్పులు ఇవ్వాలన్నారు. ఈ విధంగానే సమాజంలో పరిణామం ఏర్పడుతుందన్నారు. జాతీయం అయిపోయిన పద్నాలుగు బాంకుల నిధులను ప్రజలకోసం వాడాలన్నారు.

వల్లింపు

వీరి మాటలనే బాబూ జగజీవనరామ్ గారు వల్లిస్తున్నారని, గ్రహించవచ్చు. ఇక ప్రధాన మంత్రి తమ ప్రసంగాలలో చెప్పినదానిని బట్టి పద్నాలుగు జాతీయ మయిన బాంకుల నిధులనీ రిక్షాబళ్లు నడిపేవారికీ, రాళ్లు పగులగొట్టేవారికీ, తాకట్టు లేకుండా ఇస్తారని ఊహించవచ్చు. ఈ ఊహ సరికాదని కాలక్రమేణ తెలిస్తే కొందరిలో అసంతృప్తి ఏర్పడవచ్చు.

మరొకమాట: బాంకుల నిధులతో కొందరు స్పెకులేటర్లు జూదం ఆడుతున్నారనే ఆరోపణ ఈ మధ్య వినిపించింది. కాని, నిధులు స్పెకులేటర్లవా, ఎందరో మధ్యతరగతి వారు చెమటోడ్చి కష్టపడి దాచుకున్నవా?

1967 దాకానే అంకెలు దొరుకుతున్నాయి. మొత్తంలో 56.8 శాతం లేక 2012.7 కోట్ల రూపాయలు వ్యక్తులవి. ఈ వ్యక్తులలో కొందరు కమ్యూనిస్టులు కూడా ఉన్నారు. వీరి సంఘంకాని సమాజంకాని లేదు. వారు దాచుకున్న ఈ నిధులని మేడమ్ గాంధిగారు ఏవిధంగా వినియోగిస్తారు? ఎవరికి తెలుసు!

సహకార సంఘాలు, బాంకులు ఎలా పని చేస్తూ వచ్చాయో మాత్రం అందరికీ తెలుసు. చివరికి జరగపోయే దేమిటో నిరసన ప్రదర్శనలే తెలుపగలవేమో..... ..

నివేదికలు

ఈవారం పార్లమెంటు వాయిదా పడింది కొన్ని నివేదికలు వెలువడ్డాయి ఆర్థికసంఘం (ఫయినాన్స్ కమిషన్) సూచనలని ప్రభుత్వంవారు చాలా వరకు అంగీకరించారుట. మహారాష్ట్రవారు దీనిని విమర్శించారు. ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేనివారికి ఇది లాభదాయకంగా ఉందని అన్నారు.

జాతీయ పారిశ్రామిక సంఘం (నేషనల్ లేబర్ కమిషన్) వారి నివేదిక వెలువడింది ఈ సంఘాన్ని నెలకొల్పిన వారు అప్పటి పారిశ్రామిక శాఖామంత్రి బాబూ జగజీవనరామ్. ఇప్పుడు వారు వ్యవసాయ, ఆహారశాఖామంత్రి త్వరలో వ్యవసాయ సంఘం నిర్మించాలంటున్నారు.

యూనియన్ల అభివృద్ధి

పారిశ్రామిక సంఘం వారు ట్రేడ్‌యూనియన్ల అభివృద్ధి కోసం కొన్ని సూచనలు చేశారు ఉద్యోగులు తమ హక్కులు కాపాడుకునేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి కాబట్టి బలమయిన యూనియన్లు అవసరం అన్నారు. దీనికి కావలసిన పథకాలు కొన్ని వివరంగా వర్ణించారు. యూనియన్లమధ్య శత్రుత్వాలు తగ్గటానికి సూచనలు చేశారు. వీటిలో కొన్ని:

(అ) యూనియన్లు అన్నీ రిజిస్టర్ అయితీరాలి,

(ఆ) యూనియన్లు గుర్తింపబడటానికి సభ్యుల సంఖ్య కనీసం ఒకస్థాయిని చేరుకోవాలి.

(ఇ) సభ్యత్వం రుసుము కనీసం ఇంత, అని ఉండాలి.

(ఈ) యూనియన్లలో బయటి వారి సంఖ్య తగ్గాలి. నాయకత్వం ఉద్యోగులదే అయివుండాలి.

భారతదేశంలోని ట్రేడ్ యూనియన్లలో బయటి వారి పాత్ర ఎప్పుడూ ముఖ్యంగానే ఉంటూ వచ్చింది. విద్యావంతులయిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల యూనియన్లలో కూడా శ్రీయుతులు ఎస్. ఎం. బెనర్జీ, నాద్‌పాయ్‌ల వంటివారు ప్రముఖనాయకులు. ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులయిన లాలా గుల్జారీ లాల్‌నందా బయటివారే.

ఉమ్మడి బేరాలు

ఆర్థిక సంఘం వారి మరొక సూచన.. మధ్యవర్తిత్వం తగ్గి యూనియన్—మానేజిమెంట్ వారు తమలో తామే అన్ని సర్దుబాట్లు చేసుకోవాలని. అయితే ఈరకం పరిణామం క్రమంగానే జరుగగలదని వారు గుర్తించారు. పారిశ్రామిక వివాదాలలో కొత్త పద్ధతినే ప్రభుత్వం వారు బల పరుస్తూ రావాలని సూచించారు

ఈ పద్ధతి (కలెక్టివ్ బర్గెయినింగ్)నే ఉమ్మడి బేరం పద్ధతి అనవచ్చు ఇది పెంపొందటానికి కావలసిన ఏర్పాట్లు చెయ్యాలి. వీటిలో ఒకటి, ప్రాతినిధ్యం వహించే యూనియన్ తప్ప మరెవరూ బేరం చెయ్యరాదనే చట్టాన్ని అమలు పరచాలి. అంతేకాక, సమ్మె, లాకవుట్ మొదలయిన వాటి పాత్రని, ప్రాముఖ్యతని నిర్ణయించాలి ఇవి లేకపోతే ఉమ్మడి బేరం వీలుకాదు

రాజీ పద్ధతి విజయవంతం కావాలంటే దీనికి కావలసిన సాధనాలు అవసరం—బయటి వారి

పెత్తనం తగ్గాలి, రాజీ చేయించే సంస్థ లేక శాఖలో కావలసినంతమంది ఉద్యోగులు ఉండాలి. ఈ సంస్థ లేక శాఖ అందరికీ విశ్వాస పాత్రంగా ఉండాలి. రాజీ—సంస్థ లేక శాఖని పారిశ్రామిక సంబంధాల సంఘం (ఇండస్ట్రియల్ రిలేషన్స్ కమిషన్) లో ఒక భాగం కావచ్చు. దీనివల్ల ఎన్నో ముఖ్యమయిన మార్పులు వస్తాయి.

తరిఫీదు

ఈశాఖ లేక సంస్థ ఉద్యోగులని ఎంతో జాగ్రత్తగా ఎన్నుకోవాలి. వారికి తగిన తరిఫీదు ఇవ్వాలి. ఈ తరిఫీదు పనిలో చేరేముందూ తర్వాత కూడా ఇవ్వాలి.

ఘెరావ్ సక్రమమయిన పారిశ్రామిక నిరసన పద్ధతి కాజాలదు. ఎందుచేతనంటే దీనివల్ల శారీరకమయిన బలవంతం తప్ప ఆర్థిక మయిన వత్తిడి కలుగదు. దీనివల్ల పారిశ్రామిక వర్గం వారే దెబ్బ తింటున్నారు. కాలక్రమేణ దేశానికే దెబ్బ రావచ్చు.

కొన్ని రకాల పరిశ్రమలలో, ఉద్యోగాలలో సమ్మె, లాకవుట్‌లు జాతీయ శ్రేయస్సుకు విరోధం కావచ్చు. అటువంటి పరిశ్రమలలో తగిన మధ్యవర్తిత్వపు ఏర్పాట్లు చేయించాలి.

హెచ్చరిక అవసరం

పని హటాత్తుగా ఆగిపోతే ఆర్థిక పరిస్థితి కొంత చెడక తప్పదు. అందుచేత ప్రతి సమ్మె, లాకవుట్ ముందు తగిన హెచ్చరిక ఉండాలి. అసలు సమ్మె చేసేముందు యూనియన్ అధికారులు సభ్యుల అభిప్రాయాన్ని వోట్లద్వారా సేకరించాలి. ముగ్గురిలో ఇద్దరు చెప్పినట్లు చెయ్యాలి.

ఇవన్నీ ఆర్థిక సంఘం వారి సిఫార్సులు అయితే బెంగాలులో ఘెరావ్ మనిషి హక్కులలో ఒకటి కింద పరిగణింప బడుతోంది. వారు ఈ సిఫార్సులని ఆమోదిస్తారా?

కేంద్ర ప్రభుత్వం ఈ పద్ధతిమీద అధికంగా శ్రద్ధని ఏర్పరుస్తూ ఉంటే చాలు. ప్రస్తుతం కార్మిక విషయాలు రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినవి. దేనినయినా అమలు పరచాలన్నా రాష్ట్రం అనుమతి సహకారం అవసరం.

కనీస వేతనం గురించిన చర్చ ఇప్పటికి 20 సంవత్సరాలుగా జరుగుతోంది దానిని అమలు పరచాలని ఆ. సం. వారు సూచించారు.

పత్రికల విశేషాలు

ఈ వారమే వెలువడిన నివేదికలు రెండు— ప్రణాళికా సంఘం వారి వార్షిక ప్రణాళిక, నివేదిక (1969—70, 1967—68 కి సంబంధించినవి రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ నివేదిక ఎప్పటి లాగ ఈ ఏడు కూడా వెలువడింది. దీనిలో గమనించ తగ్గ విశేషాలు —

(అ) భారత దేశంలో రాయబార వర్గాలు కల 76 దేశాలలో 24 దేశాలు 103 వార్తా పత్రికలు, ఇతర పత్రికలు వెలువరుస్తున్నాయి. వీటి మొత్తం సర్క్యులేషన్ 12.71 లక్షలు. అంటే మొత్తం పత్రికల అమ్మకాలలో 5.4 శాతం.

(ఆ) 1963 లో మొత్తం 67 మాత్రమే ఉండేవట. 1965 కి ఈ సంఖ్య 94 అయిందట.

(ఇ) అన్నిటికన్నా ఎక్కువ పత్రికలు వేసే రాయబారవర్గం సోవియట్ రష్యాది. 46 మాగజయిన్లు (6.52 లక్షలు). తర్వాత అమెరికా రాయబార వర్గంది: 15 (5.14 లక్షలు). తూర్పు జర్మనీ ప్రతినిధులవి: 6 (35000).

బ్రాకెట్లలో అంకెలు అమ్మకాలు. అన్ని 1968 వి.

ఆగస్టు నెల అంతా పత్రికల సమీక్ష జరుగుతూ వచ్చింది. కేంద్ర సమాచార శాఖ మంత్రి పత్రికలకి వాక్స్వాతంత్ర్యం ఉన్నా అవి స్వతంత్ర మయినవి కావన్నారు. కొందరు ధనికులు కొన్ని పత్రికలని నడుపుతున్నా రన్నారు. జరిగిన దేమిటంటే కొన్ని పత్రికలు ప్రభుత్వ విధానాన్ని బలపరచలేదు.

భారత దేశంలో ఇంకా కొందరు సంపాదకులు "పత్రికల రక్తంలోని ఎర్ర కణాలే పత్రికా వృత్తిలో ఇమిడి ఉన్న విలువలు" అంటారు. పాఠకులకి జరుగుతున్నది తెలుపటమే తమ ధర్మం అని వారు నమ్ముతారు. జరుగుతున్నది తెలుసుకోవటం పాఠకుల హక్కు అని వారు నమ్ముతారు.

కొందరు రాజకీయ నాయకులు మాత్రం పత్రికలు మోనోపలీ పత్రిక లని ఆరోపిస్తున్నారు. ఈ రకం పత్రికలని దెబ్బ తియ్యడానికే న్యూస్ ప్రింట్ విధానాన్ని మారుస్తున్నారు.

నేడు ప్రభుత్వాన్ని బలపరిచే పత్రికలే నిన్నా, మొన్నా ప్రభుత్వాన్ని ఖండించినవి. ఏమి జరుగనున్నదో కాలమే తెలుప గలదు.

ఇటీవల వియత్నామ్‌లో ఒక అమెరికన్ సైనికుల గుంపు ముందుకి, శత్రుప్రదేశంలోకి వెళ్లటానికి నిరాకరించిందిట. ఆ తర్వాత పై అధికారుల వత్తిడిమీద ఆజ్ఞలని శిరసావహించి నప్పటికీ ఎవరికీ ఇష్టం లేని ఈ యుద్ధంలో అనవసరంగా ప్రాణాలు ఎందుకుకోల్పోవాలనే భావాన్ని సైనికులు కొందరు ప్రకటించారుట. వియత్నామ్ యుద్ధంపట్ల సందేహాలూ, వివాదాలూ 'రణరంగం' లోనేకాక అక్కడికి కొన్నివేల మైళ్ళ దూరంలో ఉన్న అమెరికా దేశంలోనే అవర్ణనీయమయిన కలవరాన్నీ సంచలనాన్నీ కలిగిస్తూ వస్తున్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల నాయకులు ఈ యుద్ధంనుంచి బయటపడనూ లేక, గెలుపునీ సాధించలేక సందిగ్ధావస్థలో పడిపోయారు. దానికి తోడు వియత్నామ్ యుద్ధంలో పాల్గొనటంచేత అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కూడా కొంత వత్తిడికి లోనవుతోంది. ఇంతదాకా దాగి ఉన్న లోపాలు ఎన్నో బయట పడుతున్నాయి. ప్రపంచంలోని దేశాలన్నిటిలోనూ బలవంతమయినదేకాక, అన్నిటిలోనూ సంపన్నమయిన అమెరికా ఈ చిక్కులో ఇరుక్కోనటానికి చారిత్రికమయిన కారణాలు ఎన్నో ఉన్నా వియత్నామ్ వంటి చిన్నదేశంలో సగంభాగం దీనిని సాధించగలిగిందంటే హో-చీ-మిన్ నాయకత్వమే ప్రధాన కారణం అని అంగీకరించక తప్పదు. కొన్ని వందల




హో—చి—మిన్.

సంవత్సరాలుగా విదేశ పరిపాలనకి లోనయిన వియత్నామ్ ప్రజలలో ఎందరికో హో—చీ—మిన్ ఎటువంటి కష్టాలనయినా సహించగలిగే ధైర్యాన్ని, దృఢసంకల్పాన్నీ ప్రసాదించాడు. ఆయన అస్తమయంతో ఈ ప్రాంతం రాజకీయాలు మారిపోవచ్చు కాని తన ఆదర్శాలకోసం మానవుడు ఎటువంటి పరిస్థితులనయినా ఎదుర్కోనగలిగి పోరాడగలడన్న సత్యానికి హో—చీ—మిన్ పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే ఒక చిహ్నం.

* * *

ఆంధ్రరాష్ట్ర శాసనసభలో ఈమధ్య జరుగుతున్న అలజడినిబట్టి 'తెలంగాణా ఉద్యమం' కొందరు నాయకులు ఆశించినట్లుగా అణిగిపోలేదని ఊహించవచ్చు. 'తెలంగాణా ఉద్యమం' మొదలయినప్పటినుంచీ నేటి దాకా 'ఆంధ్రప్రదేశ్' ప్రభుత్వాన్ని నడుపుతున్న నాయకవర్గం వారు అనుసరిస్తూ వచ్చిన ఉపాయాలు ఏవీ నెగ్గలేదనికూడా ఊహించవచ్చు. ప్రస్తుతం 'ఆంధ్రప్రదేశ్' రాజధానిలోనే ఎక్కడచూసినా కనిపించే రక్షకభట దళాలు ఎంతకాలం ఉండాలనే ప్రశ్న ఎందరినో వేధించకుండా ఉండదు. తెలంగాణా ప్రాంతంలో ఏర్పడిన అసంతృప్తికి కారణాలు ఏవయినప్పటికీ అధికారంలో ఉన్న కాంగ్రెసు నాయకులు ఈ అసంతృప్తిని పోగొట్టటానికి అవలంబించిన మార్గాలు ఏమాత్రం జయప్రదం కాకపోవటానికి కారణాలు రాజకీయాలలోనే ఇమిడి ఉన్నాయని తెలుసుకోనటం కష్టం కాదు. మొదటి నుంచి తెలంగాణా ఉద్యమం నడిపేవారిదే పైచెయ్యిగా ఉంటూ వచ్చింది. శ్రీ చెన్నారెడ్డి గారివంటి పెద్దనాయకులని నిర్బంధించి అధికార వర్గంవారు వారికి మరింత చేయూత నిచ్చారు. రాజకీయోద్యమాలని నడిపే వారిని సాధారణ నేరస్థులవలే పరిగణించటం పెద్ద పొరపాటు. న్యాయస్థానంవారుకూడా దీనినే నిర్ధారణ చేశారు. ఇప్పటికి ఎనిమిది నెలలుగా ఎందరో తెలుగువారి జీవితంలో చిచ్చులుపెట్టిన 'తెలంగాణా సమస్య' పరిష్కారం సాధించాలంటే ఒకటే మార్గం; అధికార వర్గంవారు తెలంగాణా ప్రజలందరి ఆదరాభిమానాలనీ చూరగొన్నవారిని సంప్రదింపులకి పిలిచి 'ఆంధ్రప్రదేశ్' అనబడుతున్న రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పటానికి తక్షణమే ప్రయత్నాలు ప్రారంభించాలి ఎటువంటి పరిణామాలకయినా సిద్ధంగా ఉండాలి.





హిందీ భాష - నియంతృత్వ ధోరణి

హిందీని గూర్చి పత్రికల్లో వచ్చిన వ్యాసములను చదివిన పిమ్మట నా అభిప్రాయాలను కూడ వ్రాయాలనే ఉద్దేశంతో ఈ వ్యాసం వ్రాస్తున్నాను.

మనది ప్రజాస్వామ్య దేశమని చెవిని ఇల్లు కట్టుకొని చెబుతుంటారు నాయకులు. కాని ఏ పని ప్రజాభిప్రాయాని కనుగుణంగా జరుగదు. [illegible]

ప్రస్తుతమైనా ఇక్కడ ఒక విషయం చెప్పాలి. ప్రధాని శ్రీమతి గాంధి రాష్ట్రపతి ఎన్నికలో సభ్యులకు స్వేచ్ఛ ఉండాలన్నారు. ఎందుకన్నారు? తమకు ఇష్టమైన వ్యక్తి ఆ పదవికి నిర్ణయించబడాలనే గదా! గతంలో ఏం జరిగింది? రాష్ట్రపతి పదవికి డా. హుస్సేన్‌ను కాంగ్రెసు తరఫున నిలపాలని శ్రీమతి గాంధి తలబెట్టినపుడు తిరిగి రాధాకృష్ణన్‌నే నిర్ణయించాలని శ్రీ మొరార్జీ దేశాయ్, పాటిల్, కామరాజులు ఎంత చెప్పినా వారి మాట లెక్క చెయ్యక డా. హుస్సేన్‌ను అంగీకరింప చేశారు. మరి శ్రీ దేశాయ్ ప్రభృతులు ఆయనకు వ్యతిరేకంగా పని చెయ్యలేదు సరిగదా ఆ అభ్యర్థి ఎన్నికకు ఎంతో పాటుపడ్డారు. అంతే గాని ఇప్పటి శ్రీమతి గాంధి వలె నియంతృత్వ ధోరణిని ప్రదర్శించనూ లేదు; స్వేచ్ఛ అనే మాట ఎత్తనూ లేదు.

అయితే హిందీని దేశ భాష చెయ్యవచ్చేసరికి శ్రీమతి గాంధికి కుడి భుజంగా నిలుస్తారు దేశాయ్, పాటిల్, జగ్జీవన్‌రామ్ ప్రభృతులు. విచిత్రం ఏమంటే ఆ నిర్ణయంలో ఉన్న లోపాలు తెలిసిన నాయకులు కూడా దాన్ని సమర్థించడమేగాక ప్రజలకు నచ్చచెప్పాలని ప్రయత్నిస్తూనే బలవంతాన దాన్ని నియంతృత్వ ధోరణితో ప్రజలపై రుద్దుతున్నారు. మరి ఇక్కడ ఆత్మ ప్రబోధము, స్వేచ్ఛ అనే ప్రశ్న ఉదయించదా? హిందీయేతరుల ఆత్మలను తెలుసుకోడాని కెందుకు ప్రయత్నించరు? మరి మద్రాసువారు వేర్పాటు కోరుతున్నారూ అంటే ఎందుకు కోరరు? ఇలా బలవంతంగా ప్రజలపై కొద్ది మంది అభిప్రాయాలను రుద్దడానికి ప్రయత్నించడమే దీనికి కారణం. ఛాగ్లావంటి దూరదృష్టి గల వ్యక్తులు చెప్పే మాటలు వారి చెవిన పడవు. అట్టి వారికి ప్రభుత్వంలో స్థానమే ఉండదు. శ్రీ ఛాగ్లా భాషా విషయమై ఉత్పన్నమైన వివాదంలో ప్రభుత్వముతో రాజీ పడలేక రాజీనామా ఇచ్చినపుడు అది చాలా ధైర్యంతోను, సాహసముతో గూడిన పనిగా శ్రీ పాటిల్ అభివర్ణించినట్లు జ్ఞాపకం. మరి హిందీని హిందీయేతరులపై రుద్దడాన్ని నిరోధించడానికిగాని, దాన్ని వ్యతిరేకిస్తూ ఆయన మాట్లాడిన సందర్భంగాని కానరాదు.


జనసంఘ్ పార్టీవారు ఉన్నారు. వారి ధోరణి ఎలా ఉంటుందంటే హిందీ మాట్లాడగల్గితేనే భారతీయుడు. హిందీ మాట్లాడగలిగితేనే దేశాభిమాని. అనే ధోరణిలో ఉంటుంది. దానికో ఉదాహరణ ఇస్తాను.

ఒకసారి శ్రీ రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నపుడు పార్లమెంటు నుద్దేశించి తమ ప్రసంగాన్ని ఇంగ్లీషులో చదువుతున్నారు. శ్రీ రాధాకృష్ణన్ ఇంగ్లీషులో ప్రసంగించరాదనీ హిందీలో మాత్రమే ప్రసంగించాలనీ వారు సభలో వాదించి, రభసచేసి దేశాధ్యక్షులనే గౌరవమయినా చూపకుండా నిరసన తెలియజేస్తూ సభనుండి నిష్క్రమించారు. ఇక్కడ గమనించవలసిన విషయ మేమిటంటే, ఒక హిందీయేతరుడు— దేశాధ్యక్షుడయిన వ్యక్తి— వారికి హిందీ రాదు.— అట్టివారు ఇంగ్లీషులో— అదిన్నీ దేశ భాషగా ఉన్నది కూడాను— ఆ భాషలో ప్రసంగించుతూ ఉంటే గౌరవించని జన సంఘమువారు, భారతీయుల దురదృష్టవశాత్తూ అధికారము లోనికి వస్తే ఇంక హిందీయేతరులపాట్లు వేరే చెప్పాలా? వూహించుకోవచ్చు. ఇది దేశంలో వెర్రి తలలు వేస్తున్న హిందీ దురభిమానం. ప్రజలకు ఎంతో హానికరంగా ఉంది. హిందీ రాజభాషగా ఎందుకు తగి ఉంది అంటే వారు చెప్పేది ఒక్కటే. 'అది ఏ ఇతర భారతీయ భాషకన్నా కూడా ఎక్కువ మందిచే మాట్లాడ బడుతున్నది' అని. కాని ఆ భాషనే రాజభాషగానూ, అనుసంధాన భాషగానూ వ్యతిరేకించేవారు అధిక సంఖ్యలో ఉన్న సంగతి తెలిసినా పట్టించుకోరు.

గోవా మహారాష్ట్రలో చేరాలా వద్దా అన్నప్పుడు ప్రజాభిప్రాయం తెలుసుకున్నప్పుడు — రాష్ట్రపతిని ఎన్నుకోడానికి స్వేచ్ఛ ఉండాలన్నపుడు— ఓ హిందీయేతరుడా నీకు హిందీ అంగీకారమా కాదా అనే విషయాన్ని అభిప్రాయ సేకరణ ద్వారా ఎందుకు తెలుసుకోరు?

వారికి తెలుసు ప్రజాభిప్రాయం ఎలా ఉందో.


తందికొండ చంద్రమౌళి ప్రసాదరావు.





విక్స్ వేపొరబ్ జలుబు భారాన్ని వెంటనే తొలగిస్తుంది. ముక్కుదిబ్బడ పోగొడుతుంది తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. పాపహాయిగా, చక్కగా నిద్రపోతుంది.

విక్సు వేపొరబ్ లో వున్న ఓ గొప్పగుణం: జలుబు బాధలు కలిగే ముక్కు, గొంతు, గుండె, వీపుల మీద రాయచ్చు. ముక్కుదిబ్బడ ఎంత తొందరగా పోయి, జలుబు బాధ తగ్గి పాప ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమంటే జలుబు బాధలు తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది:



బయట-చర్మం మీద



లోపల-ఊపిరి ద్వారా


1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే వంటి నొప్పుల్ని తగ్గిస్తుంది. హాయినిస్తుంది.

2. లోపల-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందుఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చిన ప్పుడల్లా ఈ మందుఆవిరి వంట్లో ప్రవేశించి. ముక్కుదిబ్బడను పోగొడుతుంది. గొంతు నొప్పిని, గుండెల్లో బరువుని తగ్గిస్తుంది. ఈ విధంగా మీ జలుబు భారాన్ని మాయంచేస్తుంది.

ప్రత్యేక గమనిక



బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా రుద్దండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.



516 C

విక్స్ వేపొరబ్ - జలుబుబాధలకి ఆధునిక ఔషధం



జీతప్రారబ్ధం

ముక్తిరామ్

ఆడదాన్ని వయసూ, మగవాడ్ని జీతమూ ఎంత అని అడక్కూడదుట. ఎందుకో?- ఎందు కేమిటి, అడక్కూడదు. అంతే.

పెళ్ళికాకముందు మా పెద్దవాళ్ళు ఏం' అడిగా[illegible] ఎవరో గాని, కాలానికి వచ్చాక యూ ఆవిడ నేను నీ కెన్నేళ్ళు? అని ఏనాడూ అడగలేదు.

[illegible] వచ్చినప్పుడల్లా నాకు [illegible] నన్ను మీ జీతం ఎంతండీ? నిజం చె[illegible] అంటూ తరిచి తరిచి అడగటం ఎందుకూ [illegible] ఏ నెల కా నెల జీతం రాగానే కవర్ అన్నీ [illegible] ఇదిగో బేలన్సు [illegible] అప్పు సొప్పులన్నీ చెబుతూనే ఉంటా[illegible], మళ్ళీ మళ్ళీ ఎందుకూ ఆ ప్రశ్న?—తనకు [illegible] నేనేదో మాటు పెడుతున్నాననేగా దీని అర్థం?

మొన్ననొకసారిలాగే నన్ను రొక్కాటించి అడిగే సరికి—అంత నా మాటమీద నమ్మకం లేకపోతే చూడు, పత్రికల్లో చాలామంది ప్రశ్నలకు సమాధానా లిస్తున్నారు పోనీ, వాళ్ళ నడిగి తెలుసుకో అన్నా.

అనేటప్పటికి—నా మొగుడెవరో ఆయన గారి ఉద్యోగమెంతో, జీతమెంతో వాళ్ళకేం తెలు స్తుందీ నా మొహం? ఏ గొడవ తెలీకుండా వాళ్ళు మాత్రం సమాధానం ఏమిటిస్తారు?- అంటూ గొణుక్కుంది.

* *

ఇవాళ జీతాల రోజు. జీతపురాళ్ళు చేతిలో పడటానికి ముందుగా రివిన్యూ స్టాంపు అంటించి సంతకం పెట్టాలిగా?—స్టాంపు విలువ పది పైసలు చిల్లర లేక రూపాయిచ్చి తక్కినదిమ్మంటే, అందులో మళ్ళీ పది పైసలు తక్కువవేసి, ఎనభయ్యే ఉండంటూ చేతికిచ్చాడు క్యాషియరు.

* * *

జీతం పుచ్చుకుని వచ్చేసరికి వస్తూంటే, మా ఆఫీసుకి నీళ్ళుపోసే కుర్రది కనబడింది. తలకో పావలా ఇస్తే దానికో జీతం. ఏదో పాపం, ఇలా పొట్ట పోసుకుంటుందిలే. పోనీ, దానికో పావలా ఇద్దామని చూస్తే—ఐదు పైసలు చిల్లర లేక పోయింది. మూడు పదులు ముప్పయి దాని చేతిలో పడవేశా. అదో చిలక నవ్వు నవ్వేసి చెయ్యెత్తి దణ్ణం పెట్టింది.

నా కెందుకు నమస్కారం, అదుగో ఆ ఏడు కొండలవాడికి పెట్టు అంటూ గోడని వేలాడు తున్న వెంకటేశ్వరస్వామి పటం చూపించే...

... సరికల్లా మా వెంకటేశ్వర్రావు ఎదురయ్యాడు. తీసుకున్నావా జీతం? అని పరామర్శించి, ఇదుగో ఒక్క పదియ్యి చెప్తానని, లేదు లేదంటూనా వినిపించుకోకుండా ఎగరేసుకుపోయాడు....

* * *

లక్ష్మీ చంచల—ఆ మాట అక్షరాలా సార్థకమని పిస్తూందివాళ. సాయంత్రం ఇంటికి చేరుకునే దాకా అయినా ఈ లక్ష్మిని ఎలా కాపాడటమా అనే సమస్య పట్టుకుంది. అంతలోనే గుండేశ్వర్రావు ఏదో లిస్టులు పట్టుకు సిద్ధం. వీడో ఉద్ధరింపు గాడు. వరద రిలీఫ్‌ఫండ్‌కిగాను ఇదే ఆఖరికోతట. దీనికితోడు, ఆఫీసులో ఇద్దరు బ్రహ్మచారుల పెళ్ళిళ్ళు...మేం చేసుకుని బావుకుంటున్నా? చాలదూ?—అయినా ఒక్క నెల్లోనే ఇద్దరూ అఘోరించాలా?—ఈనెల ఒకడూ, వచ్చేనెల ఒకడూ ఏడవకూడదూ?—ఇద్దరికీ చెంరొక డొనేషనూ ఇస్తుంటే చేతులు వణికాయి....

* * *

ఇహ ఇంటికి కదుల్దామా అనుకునేటంతలో యూనియన్ సెక్రటరీ వచ్చి, ధరనా కూచుని, ఏదో అప్పున్నట్టు ఖరాగా పన్నెండు రూపాయిలూ పట్టుక పోయాడు.

సన్నివేశాలన్నీ ముగిసి పోయాయనుకుంటూ బయల్దేరా. మళ్ళీ ఒక శకునం ఎదురు—ఆఫీసర్స్ క్లబ్‌వాలా, బెనిఫిట్ షో ఆట. బలే ట్రాజెడీ ఆట. నా పనే అసలు ట్రాజెడీగా వుంటే! మొహమాట పెట్టి కనీసపు టిక్కెట్ అని చెప్పి రెండు రూపాయలు కొట్టేశాడు.

* * *

జేబులో మిగిలున్న జీతపురాళ్ళు - బిక్కు బిక్కు మంటూ నాకేసి చూస్తున్నాయి.

దోవలోనే గుడి. నాలో ఇంకా దైవభక్తి చావ లేదు నెలకొక్కమాటు కదా అని, ఓ కొబ్బరికాయ కొట్టి అర్చన చేయించా. విపరీతమయిన ధరలని దృష్ట్యా, మరొక్క పావలా ఎక్కువిమ్మన్నాడు పూజారి. దేవుడే మనకుంటాడో అని పేరవాడలే!

సంద, మళ్ళీతే మా ఫామిలీ డాక్టర్‌గారి డిస్పెన్సరీ. తప్పించుకో వెళ్ళేని అయితేమ్ మళ్ళీ కొద్ది రోజుల్లోనే ఏదో బాపతు అందదా? అనిచెప్పి సగం బాకీ వెళ్ళ పెట్టా.

వరసగా కిళ్ళీ కొట్టు, చిల్లర దుకాణం, కట్టెల అడితీ, కాఫీ హోటలు, ప్రస్టందరికీ తలో కాస్త ముట్టజెప్పి, పంచిపెట్టుకుంటూ వచ్చాక, ఒక సారి జేబులో చెయ్యి పెట్టి చూసుకున్నా. కాగితాల్లాంటివేం తగల్లే. అయినా—చిల్లరతో జేబు బరువుగానే వుంది.

* * *

మా ఆవిడకి ఉల్లిపాయ పకోడీలంటే ఇష్టం. కుర్ర వెధవకి స్వీటుగాని పనికిరాదు. పాపకింకా పళ్ళు రాలే. పాలు తప్ప తినలేదు. ఈ మిగిలిన చిల్లర డబ్బుల్తో ఇన్ని వస్తువులూ వస్తాయా? . అనుకుంటూ, ఎందాకా వచ్చానా అని చూసుకుంటూ గదా, —ఇంటిగుమ్మందాటి అల్లంతదూరం వచ్చేశా. ఇదిగో, ఇయా! —ఇదీంయిల్లు!! అని కేక. రక్కున ఆగి, వెనక్కి తిరిగా.

* * *

ఈజీతపురాళ్ల వెనక ఇంతా—మరో అంతా బాగోతం వుంది కనుక—నీ జీతమెంతా అని నన్ను మీరడక్కూడదు, నేన్చెప్ప కూడదు.



ప్రక్కని ఆకృతిలో మోటు కంఠస్వరం లాగా ఈ ఊహాగానాలు మనని సాధారణంగా హెచ్చుతగ్గులు చేస్తాయి. కవి అంటే ఎలా ఉంటాడు? వస్తాదంటే ఎలా ఉంటాడు? సుందరి అని పేరుంటే ఆవిడెలా ఉంటుంది? పర్వతవర్ధని అని పేరుంటే ఆవిడగారెలా ఉంటుంది? 'ఇంత అందంగా మాట్లాడుతుంది మనిషెంతటి అందగత్తో.' 'ఇంత కురూపికంఠం ఊహించలేం బాబూ' అంటూ మనం వద్దన్నా మన మనస్సు ఇతరులను గురించి ఊహాగానాలు చేస్తూనే ఉంటుంది. ఇంతెందుకు ఈమధ్య రచయిత్రులమధ్య ఇంతటి రాద్ధాంతం లేపిన ఘనత ఊహాగానానిదే కదా!!

ఊహాగానం చేయడంలో తప్పులేదు.



గాలిమేడలు కట్టడం తప్పుకాదు. ఎటొచ్చి వాస్తవంలో మనం ఊహించనివి ఎదురైనప్పుడు, మనం ఊహించినవి తలక్రిందులైనప్పుడు తబ్బిబ్బు అవకుండా ఉండాలి అదీ ముఖ్యం. ఈ తబ్బిబ్బవడంలో ఆడవాళ్లదే పైచేయి తమ ఊహలకి తలకిందులుగా ఊహించిన వ్యక్తి ఉంటే మగవాడో క్షణం అటూ ఇటూ అయి తట్టుకుంటాడు. ఎదుటి వ్యక్తికి తాను ఊహించిన ధోరణి తెలుస్తే బాధపడతాడని పైకసలు తెలియనీయడు. అదే ఆడవాళ్ళయితే ముఖంలోనే కన్పించేస్తుందా రంగులమార్పు ఇంకా భోళారాం అయితే 'అబ్బే ఇలా ఉన్నారేమిటి? ఛచ అసలిలా ఉంటారని కలలోనూ అనుకోలేదుసుమండీ, సుందరంటే శిల్పి చెక్కిన బొమ్మలాగా అజంతా శిల్పంలాగా ఉంటారనుకున్నాము. చూడబోతే నాకన్న పొట్టిలా ఉన్నాదే?' అంటూ ఎదుటివారి హావభావాలనేనా గమనించకుండా వాగేస్తారు. సినిమాల్లో అయితే డైరెక్టరు ఓ షాటు వదేస్తాడు — అప్పటి దాకా ప్రేయసిగురించి ఊహాగానాలుచేసిన హీరో ఆమె కాస్త తటపటాయించేసరికి ... ఆపాదమస్తకం అక్షరాలా చూస్తాడు. సంగీత దర్శకుడు నేర్పుగా జలతరంగిణి ఓ సారి మోగించి వదలిపెడతాడు! అంటే ప్రియురాలు ఊహలకి మించి అందంగా ఉందని మనం అనుకోవాలి. ఎప్పుడూ సినిమా హీరోలకే ఇలా అదృష్టం పడుతుంది. వారి ఊహలకి మెరుగులుదిద్దే హీరోయిను ఉంటుంది. అదే హీరోయిను ఏ గుడ్డిదో కుంటిదో అయితే హీరో దీర్ఘంగా నిట్టూర్చేస్తాడు. ఒక్క తీగెమీద 'టుయ్' అంటూ సంగీత దర్శకుడు సూచించేస్తాడు. అబ్బాయిలూ యిక్కడ హీరోగారి ఊహ తల

డాక్టర్ తెలుపు

గోళ్లకి మందు-గుండెజబ్బు నయం అయ్యే సూచనలు!

ఒక పేషంటు గోళ్లలో చీడకి మందు ఇస్తే అతని గుండె జబ్బు ఒకటి (ఆన్‌జయినా పెక్టోరిస్) నయం అయ్యే సూచనలు కనిపించాయట.

గోళ్లకి చీడపట్టటం అంటే గోళ్లు పొడలు పొడలుగా విరిగిపోవటం. ఇది తగ్గటానికి 'గ్రిసియోఫుల్విన్' అనే మందు వాడుతారు. ఆ యిచ్చిన గుణం కనిపించగానే అదే మందుని గుండె జబ్బువల్ల నెప్పికల వారికి కొందరికి వాడారుట. ఈ రకం నెప్పిగలవారు సాధారణంగా 'నైట్రోగ్లిసరిన్' మాత్రలు వాడుతూ ఉంటారు. వీటి వాడకం అవసరం లేకుండా కొత్త మందు తినమన్నారుట

ఆన్‌జయినా పెక్టోరిస్ నెప్పులు క్రమంగా తగ్గిపోయాయిట. అయితే గ్రిసియోఫుల్విన్ మానగానే బాధ మొదలయిందిట.



5.

ఇంకా ఈ మందు గుణాలని గురించి పరిశోధన జరుగుతూనే ఉంది కాని కొన్ని సమయాలలో విముక్తి ఎలా వస్తూఉంటుందో గమనించవచ్చు!

హెచ్. ఎల్. హెర్ట్సన్‌సోన్

(కాపీరయిటు)

వనితాలోకం...

కిందు[illegible]ందని — ఇది హీరో వర్షన్. అదే హీరోయిన్ అయితే కనురెప్పలు టప టప లాడిస్తుంది—(అదే వాస్తవ జీవితంలో అయితే బరి తెగించింది అంటారు) ఇంక ఏకాంతం చిక్కినప్పుడు డ్యూయెట్లు గట్రా అయ్యాక ఉబ్బొల్లాడుతూ 'మీరు నే ఊహించిన దానికంటె వెయ్యిరెట్లు అందంగా ఉన్నారనో' ఏదో అలాంటిదే అంటుంది. చెప్పొచ్చే దేమిటంటే మగవాడికి అక్కరలేని డైలాగు ఆడదానికి అవసరం అనిపించడం గమనించమని.

నిజజీవితంలో సర్వ సాధారణంగా ఊహలు తారుమారవడమే జరుగుతుంది.



నిజమైతే మన ఊహలు అటే మొగ్గి ఉంటాయి. కష్టాలు ఊహిస్తే కష్టాలు ఎదురవచ్చు. ఎదురు దెబ్బలు తగులవచ్చు— ఎందుకంటే వాటికి ఛాన్సు ఎక్కువ. మన జీవన విధానంలో ఎక్కువగా వాటికే పెద్ద పేట. అంతేగాని లక్షలు వచ్చినట్లు, వాటికింకా లక్షలు పుట్టినట్లు కలలు కన్నా అవి అంతే. వాస్తవికతకి నోచుకునే ఛాన్సు చాలా పల్చన.

ఊహాగానం మానసికంగా ఆహ్లాదాన్నిస్తుంది కనుక అడపాదడపా చేసినా తప్పులేదుగాని కథలో కన్నెపిల్లలా కాలితో ఉన్నదాన్ని విదిలించడం టూ మచ్.


(64 వ పేజీ చూడండి)


అక్షయ తూణీరం

వాక్షాను గేయాలు

శిశిర

(గత సంచిక తరువాయి)





6. నిద్రమత్తు వదల గొట్టు
పాతజల్ల వగుల గొట్టు
శ్రీ శ్రీ సాహిత్య ధార
ఇంకె సినీ సైకతాల.

7. పర భాషా పదగుంభన
భావ ప్రకటన గుంభన
గంగాధర తిలక్కాయ
కరిమింగిన వెలక్కాయ.

8. అప్పడాల పిండిలాగు
నేల విడిచి సాముసాగు
చక్కనైన కళ్లరాణి
చిక్కె సినీ కథల బాణి.

9. ఆరుద్రుడు ప్రాసమేసి
ఆరునెలలు సాము సేసి
మూలనున్న కూనలమ్మ
ముక్కుపట్టి యీడ్చెనమ్మ

10. తల నొప్పిని తెప్పించే
దివ్యౌషధ మొకటి కలదు
కోసల కొడూరి దేవి
ప్రిస్క్రిప్షను రాయ గలదు.

11. కథానికా సాహితిలో
కౌటుంబిక రచన మేటి
మనస్తత్వ పరిశీలన
నతగాడికి అతడె సాటి.

(ఇంకా ఉంది)





ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

జి. వి. ఆర్, కాకినాడ

మీరేం తప్పులు చెయ్యరా ?

.......కాని ఒకే రాతిని రెండోసారి కూడా గుడ్డిగా తన్నేరకం కాదు.

ఎస్. వి. ఆర్. ఆర్, కొల్లాపూరు

కవికి రచయితకు గల భేదమేమిటి ? మీ మాటలలో కవికి నిర్వచనం యివ్వండి

వచనం కానిదంతా కవిత్వం కింద చెలామణి అయ్యేది పూర్వం. ఇప్పుడు అలా చెప్పడానికి వీల్లేదు అంచేత వేరువేరుగా చెప్పుకోనక్కర లేదిప్పుడు అచ్చేసిన పద్ధతిని పట్టి— కవితయో వచనమో తెల్సుకోవచ్చు. ఇంక కవికి నిర్వచనం అంటారా? ఎవరి కిష్టమైనట్టు వారు నిర్వచించుకోవచ్చు. తన ఏకాకి తనాన్ని తానే ఉత్సాహపూరితం చేసుకుంటూ గానం చేసే పక్షిలాంటి వాడు కవి. కావాలంటే ఆ గాన మాధురి మనం పంచుకోవచ్చు. లేదా పట్టించుకోకుండా వూరుకోనూవచ్చు.

కె. ఎస్. వై. పి, విశాఖ

వలపులకూ వయస్సునకూ సంబంధం ఉందా ?

లేదు.

జి పి, చెన్నూరు

స్త్రీకి అనుకూలమైన ఉద్యోగంఏది ?

గడవకపోతే పై ఉద్యోగం. గడిస్తే ఇంటి ఉద్యోగం.

కె. ఎస్. ఆర్, బెక్కం

తెలుగు సామెతలను సంపూర్ణంగ తెలియచేసే పుస్తకం ఏదైనా వుందా ?

తెలుగు సామెతలు అని వో గ్రంధాన్ని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు ప్రచురించారు. వారి కార్యాలయానికి వ్రాయండి

సౌమ్యశ్రీ, హైద్రాబాదు.

అతిధికి అభ్యాగతికీ తేడా ఏమిటి ?

పిలిస్తే వచ్చినవాడు అతిథి. పిలవక వచ్చిన వాడు అభ్యాగతి.

పి. వి, రాజమండ్రి

ది 22-8-69 పత్రికలో మీరు కొత్తగూడెంనుంచి పంపిన ఎమ్. ఎల్. సిహెచ్. గారికి సమాధానం యిస్తూ నక్సలైట్ లంటే అర్థం తెలియదని వ్రాశారు. మీ సమాధానం గుంభనగానూ అసలువిషయం దాటవేసేదిగానూ ఉంది...

అలాగా? మీరు చెప్పారుగా వివరాలు థాంక్స్. నేను వ్యుత్పత్త్యర్థాలు స్వంతంగా చెప్పుకొంటూ ఉంటాను. అసలు నక్సలైట్ అంటే నెక్సుటు లైట్ అని చెప్పుకుంటాను. మీ రొప్పుకోరేమో కదూ?

కె. వి. ఆర్, కాకినాడ

మీరు రాచకొండ విశ్వనాధ శాస్త్రి, కవి సామ్రాట్ విశ్వనాధ సత్యనారాయణల రచనలలో ఎవరిని ఎక్కువగా అభిమానిస్తారు?

అభిమానించడం సంగతి దేవుడెరుగు— ఇద్దరూ ఒక రకంగా నన్ను తికమక పెట్టేస్తారు! రాచకొండ చదివి వో సారి అర్థం అవదు. విశ్వనాధ చదివి చెప్పించుకొన్నా ఒక్కొక్కప్పుడు అర్థం కాదు. నాది కొంచెం పదును తక్కువ మెదడు— క్షమించాలి.

బి వి, రాయచోటి

మీ రెవరినేనా ఆరాధించే వారా?

ఆ. ఇంకా ఆరాధిస్తూనే ఉన్నా!

జి ఎస్. ఆర్, ఎమ్. కె, కొత్తగూడెం

ప్రపంచంలో ప్రేమను జయించిన మహాపురుషు లెవరైనా ఉన్నారా?

ప్రేమను జయించడానికి మహాపురుషు లెందుకు మిత్రులారా! సామాన్య మానవుడు పెళ్ళి చేసుకొని ప్రేమను జయించుటలేదా!

డి. ఎమ్ ఆర్, సోంపేట

ఇప్పుడు 'ఉమెన్సుకి కాలేజీలు' వేరేగా ఎందుకు పెడుతున్నారండీ రామలక్ష్మి గారూ ?

ఎందుకేమిటి మన్మధరావుగారూ, మెన్సు కాలేజీల్లో ఉమెన్సుకి తగిన గౌరవంకనపడకకాబోలు!

కె. ఎల్. వి. ఆర్, పిఠాపురం

డిఫైన్ లా?

విస్తరణకోసం ప్రచారం! ప్రోపగాండా ఫర్ ప్రోపగేషన్ !

పి. బి. జి, మొలగవల్లి

ఆడదానికి కావలసిన ముఖ్యమైనదేది?

సౌశీల్యం., హుందాతనం. అవి లోపిస్తే ఎంత ఆడ తనమున్నా ఆడదని పించుకోదు ఆడది!

కె ఎస్. డి, రేపల్లె

స్త్రీకి లభించిన ఆర్థిక భావ స్వాతంత్ర్యాలు స్త్రీని నిరంకుశురాలిగానూ ఏకాకిగానూ చేయటం లేదు కదా? మీరేమంటారు?

నీ వూహ తప్పుకాదు సోదరీ. వ్యక్తిగత దృక్పధాన్నిపట్టి— ఈ ఆర్థిక భావ స్వాతంత్ర్యాల ప్రభావాలు వాస్తవ జీవితంపై ఉంటూ ఉంటాయి. నేల మీద కాలూని, బుర్రలో చేరిన విజ్ఞానాన్ని నిత్య జీవితంలో అమలు పెట్టితే చేకూరిన స్వాతంత్ర్యాలు పెడ తల పట్టవు— అని నేను నమ్ముతున్నాను.

పి. జె. ఎల్, హైదరాబాదు

అన్నయ్య చెయ్యిపట్టుకొని మాట్లాడ్డం తప్పా?

తప్పుకాదు. అన్నయ్యలాంటి వాడయితేనే ఇబ్బంది. మన నడవడి ఎదుటివారిలో అనుమానాలను కల్గించేదిగా ఎందుకుండాలి? అన్నయ్య చేతులు పట్టుకు వూగుతూ "అన్నయ్య సన్నిధి" పాడ్డానికి— జీవితం సినిమా కాదు పిచ్చితల్లీ. అన్నయ్యతో అన్నయ్యతోలాగే ఉండాలి. స్నేహితులతో స్నేహితులతోలా ఉండాలి. మీ దోర వయసు కన్నె పిల్లల కంతా ఇదే గొడవ— స్నేహం అనడానికి ధైర్యం ఉండదు. అందుకని అన్నయ్య ముసుగు వేయడం ఎందుకు? ధైర్యంగా నా క్లాస్‌మేట్ అనో పక్కింటబ్బాయి అనో, ఫ్రెండ్ అనో అంటే ఏ గొడవా ఉండదుగా?

సి. ఎస్. ఎస్, బెంగుళూరు

శరత్ దేవదాసుపై మీ విమర్శను సహించలేని ఒక పాఠకుడు అడిగిన ప్రశ్నకు ప్రమదావనంలో మాలతిగారు మీపై విసిరిన విసురు చూసే ఉంటారు గొప్ప రచయిత రచన లయినంత మాత్రాన వాటిని విమర్శించే హక్కు ఎవరికీ లేదా?

మనలో ఉన్న చిక్కే ఇది. విమర్శను వ్యక్తిగత కక్షగా తీసుకుంటే ఎలా? మీరంతా రాశాక చూశానా విసురు. దాల్లో నాకేం తప్పు గాని కించపడవలసినదిగాని కన్పించలేదు. ఎలాగా నక్షత్రం కాలేని నేను క్షణమైనా మినుగురునై మెరవాలనే ఉంది.... ఫరవాలేదు శర్మగారూ, టేకిట్ య్యీజీ అన్నారు పెద్దలు.

బి ఎల్. ఎన్, బళ్లారి

కొత్తగా పెళ్లి చేసుకువచ్చిన దంపతులని మీరెలా ఆశీర్వదిస్తారు?

"పరిమిత కుటుంబం పెంచి జీవితాంతం సుఖించండి" అని. ●





వనజాక్షి వస్త్రాపహరణం

బలివాడ కాంతారావు

[illegible] అసలు యిలాంటి సంఘటన మన భారతేతిహాసంలో జరిగింది. అప్పటినించీ యిప్పటివరకు యీ దేశంలో యిలాంటి సంఘటనలు జరుగుతున్నాయనటానికి నిదర్శనంగా ఆ మధ్య జరిగిన యీ సంఘటనను మీ ముందు పెట్టున్నాను.

ఆ వూరు పల్లెకంటె పెద్దది. పట్నంకంటె చిన్నది. ఆ వూరు యీ విశాల భారతావనిలో యే పేరుతో యే మూరుమూలనున్నా అందులో నివసించే జనం భారతీయులే. ఆ వూర్లోకి వనజాక్షి పెద్దకోడలుగా వచ్చింది. ఆమె పెద్ద పట్నంలో పెద్ద యింట పుట్టి పెద్దగా పెరిగింది. ఆడ మొగ మధ్య అనురాగాలను ఒకే దృష్టితో చూడటం ఆమెకు అలవాటు లేదు. అలంకరించుకోవటం, ఆశలల్లుకోవటంలాంటివే ఆమెకు. పాలిపోయిన అలంకరణ, జారిపోయిన ఆశలకు మళ్లీ మెరుగులు దిద్దుకోవటం అలవాటే. అందానికి ఆహారం వుంటేనే బ్రతుకుతుందన్న తత్వం ఆమెది. పై మగవాడు పలకరిస్తే ముఖం ముడుచుకోదు; ముక్తసరిగా జవాబివ్వదు. వాడి బుర్రలో యెంత సత్తా వుందో పరీక్షించి మరీ, వీలైతే ఓడించి మరీ విడిచి పెట్టుంది.

అలాంటి వనజాక్షి యీ పల్లెకాని పల్లె, పట్నంకాని పట్నంలోనికి కాపరానికి వచ్చేటప్పటికి పరిస్థితులివి.

1. భర్త ఒక పెద్ద కుటుంబంకు పెద్ద. అతని వయసు తక్కువైనా బాధ్యత సగం నెరిసింది. కారణం తండ్రి వదిలిన బాధ్యతలను నెత్తిమీద వేసుకోవటం మూలంగా. తను పెళ్లి చేసుకోకుండా ముగ్గురు తమ్ముళ్లా, నలుగురు చెల్లెళ్లకు పెళ్లి చేసాడు. ఇంకొక యిద్దరు చెల్లెళ్లు పెళ్లికున్నారు.

2. అతని వ్యవహార దక్షతకు ముచ్చటపడింది. ఆకాశం నెత్తినపడ్డా యీ మొగాడు చెల్లించడనుకుంది. ఇంట్లో ఆడబడుచులూ యెవరైనా వస్తే తలుపులు వేసుకుని సందునుంచి తొంగి చూడటం ఆమెకు నచ్చలేదు.

3 ఏ విషయంలోనూ వుదారత కనిపించలేదు. వనజాక్షి చేస్తున్న ప్రతిపనీ మాటి విరుపులకు; ప్రతిమాట హేళనకు

దారి తీస్తుండేది. ఆ పనేదో చాటు మాటుగా జరిగేది. ఒక వేలు యెడముగా నున్న మరిది చెంగయ్య. 'వదినా' అని నోటి నిండుగా పిలిస్తే 'ఏం మరిదీ' అని ఆమె కూడా అలాగే పలుకరిస్తే ఇంట్లో అత్తగారి దగ్గర నుంచి తోటికోడళ్ళందరికీ కోపమే వాడు మంచివాడు కాదంటారు 'వాడి చెడుగేదో నాకు అర్థం కాకుండా వాడ్ని చెడ్డవాడనటం యిష్టంలేదు.' అనేది. ఉన్న ఒకే సినిమాహాల్లో మర్యాదకు అటు భర్త, యిటు చంగయ్య మధ్య కూర్చుంటే హాలు హాలంతా వెను తిరిగి చూసింది.

మొగుడు అందగాడు కాడు. ఆమెకు అందంతో పనిలేనట్లే వుంది. మూడు రోజుల్లో మొగుడే ఈ ఆడదానిలో తన కంటే యేదో గొప్ప వ్యక్తిత్వం వుందని పసిగట్టేశాడు. ఉద్యోగం చెయ్యనంత మాత్రాన కార్యదక్షత లేదని కాదు. అతను ఒక బి. య్యే కానీ, వ్యవసాయం చేస్తున్నాడు. దానికితోడు తండ్రి వదలిన బట్టల వ్యాపారం చూస్తున్నాడు. ఎంత చేసినా నిందలూ, నిష్ఠూరాలూ, తిట్లూ. ఒకోసారి విసుక్కుంటున్న ఈ మగాడికి చెప్పుకోడానికి యిల్లాలు దొరికింది. మొదట పట్నం పిల్లనా అన్నవాడు తన చెల్లెళ్ళకూ ఈమెకు మనిషిగావున్న తేడాను గమనిస్తూనే వున్నాడు.

ఆరునెలలు గడిచేసరికి అతని ముఖంలో

వనజాక్షి...

కొత్త కాంతి. అతని మనసులో కొత్త ఊహాలను చొప్పించింది వనజాక్షి. చీకటిలో వెలుగుకోసం స్విచ్ వేసినట్లే, బాధలో ఆమె ప్రేమ చూస్తేసరి ఆ చిరునగవు అతనిలో ఆశాభావాలను వెలిగిస్తుంది. తమ్మారావు తనువంతా వనజాక్షి పరమై పోయింది.

ఒకనాడు ఆకాశం నిర్మలంగా వున్నరోజు. అందులో నిండు జాబిలి వెన్నెలను వెదజల్లుతున్న ఆరోజు. కలువభామ రెక్కలు విప్పి నిదానంగా చందమామవేపు చూసినట్లు వనజాక్షి మొగుడివేపు చూసింది. అంబరవీధిలో ప్రణయయాత్ర చెయ్యవలసిన ఆ సమయంలో ఆమె ప్రేమ పలుకులు పలుకబొయ్యలేదు. కానీ ప్రేమ నిండిన ఆడదిగా మాట్లాడింది.

'నేను సుఖంగా వున్నానా లేదా అని ఒకసారైనా అడగలేదేమండీ?' అంది.

తమ్మారావు తెలివి తెచ్చుకున్నట్లు నోరు ఆవులించాడు. ఆమె ఒక క్షణం ఆగింది.

'ఇంత చలాకీగావుంది కాబట్టి సుఖంగానే వుందనుకున్నారు. అంతేనా?'

తమ్మారావు తలవూపాడు.

'నా కార్యదక్షత నా వున్నతికే వినియోగించుకుంటే నాకు చివరికి మిగిలేదేమిటి?'

'తృప్తి' అన్నాడు.

కాయి – బుగ్గ

కొద్ది క్షణాలు మౌనంతో యేదో పిట్ట ఒంటిగా అరుచుకుంటూ యెగురుతోంది. తలెత్తి చూసేసరికి ఒక నల్లని మబ్బు తునక, ముక్కలుగా విడిపోయి కదిలి పోతోంది.

'నేననేది మీ కార్యదక్షత యితరుల బాగుకోసం కూడా వాడాలని, మీకు యింత వరకూ తట్టలేదా?'

'ఇదివరకు ఆలోచించాను. కొందరు కోరారు కూడాను. నేను రాజకీయాల్లో దిగాలి. దిగితే, నా ఆంతరంగిక జీవితం అనవసరంగా నిందలపాలవుతుంది. భూతద్దాలతో చూసి అతిశయోక్తులతో నింపుతారు సుఖంగానున్న జీవితాన్ని కష్టాల లోనికి దింపమని యెవరు చెప్పారు?'

ఆమె చిన్ననవ్వు నవ్వి.

'ఈ లోకం గుర్తింపబడటానికి కొంత సాహసం కావాలి మరి.'

'ఈ యింట్లో ఈ బరువంతా యెవరు మోస్తారు?'


'అయితే యేడాదినాటినా యింకా నా కార్యదక్షతమీద మీకు నమ్మకం కుదరలేదన్నమాట'

తమ్మారావు కూర్చున్నవాడు చప్పున లేచిపోయి ఆమెదగ్గర నిల్చుని తల నిమురుతూ,

'ఎక్కడనించి దిగివచ్చింది దేవత! నన్ను – నీ చేతనున్న వెలుగుతున్న దివిటీతో దారి చూపిస్తే నేను...'

ఇంక అతనికి మాటలు రాలేదు. ఆమె ఆ ఆవేశంతో ఆవులించిన నోటిలో చెయ్యిపెట్టలేదు, పెదిమలు అందించి అమృతం పోసింది.

ఇంటి బాధ్యతలు వనజాక్షి నెత్తిన వేసుకోవటంతో అంతా విడ్డూరంగా చూసారు. ఆమెకు తోచింది చెయ్యటానికి భర్త కాదనలేదు. కానీ తోటికోడళ్ళు, ఆడబడుచులు, అత్తగారు పరోక్షంగా అడ్డు తగిలినా ఆమె పట్టించుకోలేదు. ఏదో ఒక లక్ష్యం పెట్టుకున్న మనిషికి ఆవేశం పూని, అడ్డంకలను లెక్కచెయ్యకుండా పరిగెత్తింది. ఆమె లక్ష్యం యింటి బాధ్యతతో భర్త కాలం వ్యర్థపడకుండా చూడాలి. అతను ప్రజల్లో తిరిగి వారి కష్టసుఖాలు తెలుసుకోవాలి. అందులో



భాగం పంచుకోవాలి. అనుభవించడమే అర్థం కాదన్న తత్వం ఆమెది ఎగిరే పిట్ట గాలి వానలో గూటిలో వుంటుందిగానీ గాలిలో వుండదు. తన భర్తకు అవసరమైతే గాలి వానలో కదిలే గుండె నిబ్బరం రావాలి అతను నిజాయితీపరుడు నిజాయితీ అందమైతే దానికి తగిన అలంకరణ లుండాలి నిజాయితీ ఒకరి జీవితంలో వచ్చని పూలతోటైతే దానిని రక్షించే కంచ కావాలి. ఆ అలంకరణ. ఆ కంచె అతని కార్యదక్షత ఆ దక్షత గుండెనిబ్బరం వల్లనే వస్తుంది.

ఎక్కడకు చేరాలో యెలా చేరాలో నిర్ణయించుకున్నవాళ్ళకు కష్టాలు అడ్డంకులు యెదురుపడ్డా వెనకకు తిరిగిపోరు ఇంట్లో ఆమె నేనే పెద్దనన్నట్లు వ్యవహరించింది. ఇంట్లో పరిసరాలు మార్చగలిగిందేగానీ, బూజుపట్టిన ఇంటిలోని మనుషుల మనసులు తుడవలేకపోయింది. భర్తకు అండదండగా నిల్చింది ఆమె ఆలిగానే కాకుండా, మంత్రిగా వ్యవహరించింది. ఒరిగిననాడు చేయూత నిచ్చింది నిటారుగా నిల్చున్ననాడు ప్రక్కకు తప్పుకుంది. రాజకీయాల్లో రంకు బొంకులకు తావివ్వకుండా తమ్మా రావు మెసలుతున్నాడు.

ఒక వేపు వనజాక్షి అండగా నిల్చుంటే, రెండో వేపు చెంగయ్య వున్నాడు. వాళ్ళిద్దరూ అంత అన్యోన్యంగా వుండడానికి అవకాశం యిచ్చింది వనజాక్షి. చంగయ్య అప్పటికి చిన్నవాడైనా రాజకీయాల్లో ఆరితేరి వున్నాడు అతని సహాయం కొంతలో కొంత వుండబట్టి తమ్మారావు చుట్టూ ఆ పక్షులు వేగంగా చేరాయి.

తమ్మారావు కొద్ది కాలంలో ఛైర్మన్ గద్దెమీద కూర్చున్నాడు. చంగయ్య యింట్లో మనిషిగా వున్నాడు. ఇద్దరూ ఆలోచించుకునే యే పనైనా చేసేవారు. వనజాక్షిని సలహాలు అడుగుతూండేవారు వనజాక్షి, చంగయ్య ఒకరినొకరు యేనాడూ అసహ్యించుకోలేదు పైకి అలా అనుకోటానికి ఎలాంటి అవకాశమూ రాలేదు. అతని మాటల్లో 'వదినా' అన్న ఆప్యాయత, ఆమె నవ్వుతూ 'మరిది' అన్న జవాబుకు పెడార్థాలు ఆమె వినదల్చుకోలేదు.

నీలి కొండల్లో దాగున్న అగ్ని పర్వతం ఒక్కసారి పేలిపోయింది. ఇలా వస్తుందని

ఊరూరా అనుకొన్నారు. పేగు విడిచిన అన్నదమ్ములిద్దరూ పోట్లాడుకుంటున్నారన్న వార్త యీ కుటుంబంలో పాకిపోయింది ఊహాగానాలు బయలుదేరాయి. మీసాలు తిప్పుకున్నారు. తొడలు చరుచుకున్నారు. బలాబలాలు పరీక్షిస్తామన్నారు దీనికంతకూ కారకురాలు వనజాక్షి అని స్వంత తమ్ముడే అంటే తమ్మారావు లెంపలు వాయించాడు. దానితో వనజాక్షి యెంత ప్రయత్నించినా లాభం లేక పోయింది. అన్నదమ్ములు విడి పోయారు.

వనజాక్షి కళ్లల్లో నీరు కారకపోయినా ఆమె బాధ తెలుసుకున్న భర్త 'వెధవలు—దొంగవెధవలు— నీచులు—వాళ్ల మధ్యను ఉండొద్దు నివ్వు...'

ఆమెక్కు యేమీ తెలీదు అంతా తెలుసు—నన్నట్లే మౌనంగా వూరుకుంది. అతని ఆవేశం యింకా తగ్గలేదు

'ఒక ఆడది ముఖం ముడవకుండా మాటాడితే వీళ్లకు అర్థం ఆయ్యేది — ఏంకు! వీళ్లకింద యింత చేశామే—పోనీ నా ముఖమ్మైనా చూడొద్దా? నా పెళ్లాం సత్తువ నాకు తెలుసు—ఈ వెధవలందరికీ యేం తెలుసు?'

వనజాక్షి మళ్లీ అలా మౌనంగానే చూసింది.

'ఆ వెధవ మరదో అని నిండుగా పిల్చేదానవు అగ్గిలాంటి, నీ మీద నాతో చెప్తాడా? దొంగవెధవ. అక్కడే వాడి పీక తెగేద్దును. నీతో కాపరం చేసే భాగ్యం పోతుందని ఆగాను'

ఈ కోపాలూ తాపాలూ రాజకీయాల్లోకి పాకిపోయాయి. అతను మొదట రాజకీయాల్లో పాల్గొనడానికి దేనికి సంశయించాడో అదేజరిగింది. తమ్మారావు అన్నీ పెళ్లాంతో చెప్పుకుంటున్నాడు. ఆమె మౌనంగా వింటోంది. అలా వినటం వలన అతనికెంతో వుత్సాహంగా వుంది. ఎంతో గుండెనిబ్బరం. ఆమె మూగబోయింది. అసలు జరిగిన విషయం చెప్పలేదు. అది చెప్తే వాళ్లిద్దరూ విడిపోతారు. ఒకరినొకరు రోషాలతో, కత్తులతో పొడుచుకుంటారని చెప్పలేదు. దీని వల్ల నిజం భర్తకు కూడా చెప్పలేక పోయింది. లోకానికి ఎలా చెప్పగలుగుతుంది? చెప్పినా లోకం నమ్ముతుందా?

వనజాక్షి...

ఆడది అగ్గిలా వున్నా, ఆర్పగలిగే మొగాళ్లుంటారని ఆమె యిప్పుడే తెలుసుకుంది. కామపు మంటలు, నివురుగప్పి నిప్పులాంటి ఆడదాని శీలాన్ని మింగేయగలవని ఆమె కిప్పుడే తోచింది.

ఆమె మౌనానికి కారణం—ఆమె అసలు సత్యాన్ని దాచి మగడి దగ్గిర రెండు ఆకారాలతో బ్రతుకుతున్నానన్న బాధే. ఒక పచ్చని అడవిలో కారుచిచ్చు రగుల్కొన్నట్లుంది. చెట్లు, వేళ్లు పాతుకపోయినట్లు; ఆడదానికి శీలం పాతుకపోయినా చెట్లును పీకే గాలి వానలు, మొరుడుచేసే పిడుగులూ పడ్తుంటాయని యిప్పుడే ఆమె తెలుసుకుంది.

రాజకీయ తమాషాలు రంగస్థలి మెక్కాయి. ప్రేక్షకులు విరగబడి చూస్తున్నారు. రెండుపార్టీలు రచ్చకు దిగారు. చంగయ్య పార్టీకి పులిబ్బుర, నక్కగుండె వుంది. ఎప్పుడైతే మునిసిపల్ కౌన్సిల్లో ఛైర్మన్ ఓట్లతో దించలేక పోయారో రోడ్లమీద పడ్డారు. చంగయ్య గూండాలను దిగుమతి చేసాడు, హోర్తాళన్నాడు కొట్లు ముయ్యించాడు రోడ్లపై అడ్డంకులు' కలంపోట్లు బదులు కత్తిపోట్లకు నెట్టుకున్నాడు. పోలీసులు తుపాకులు పేల్చవలసి వచ్చింది. బోర విరుచుకుని ముందుకు వెళ్లాడు. చంగయ్య నిజంగా లీడరైపోయాడు. ప్రజలు అతని మీద భక్తితోకాదు, భయంతో అతనికి 'జై' అంటున్నారు. లోలోపల వాళ్లకున్న అసహ్యం బయటకు కక్కే గుండెధైర్యం లేని పిట్టలు. ఆలోచించి నడచుకోలేని మట్టి ముద్దలు వీళ్లు. యింకో మనిషిలో అమరత్వాన్ని ఎలా అర్థం చేసుకోగలరు?

ఈ తమాషాలో, యీ పశువుల కుమ్ములాటలో — ఒక అమాయకురాలైన ఆడదాని శీలం, ఆడుకోడానికి దొరికింది. ఏ గోడలమీద చూసినా, వనజాక్షి చంగయ్యల బొమ్మలూ, బూతులూ, తమ్మారావుని ఒక నపుంసకుడిగా చూపించి, ఆమె చంగయ్యతో కామవ్యాపారాలు జరుపుతున్నట్లు రంగురంగు బొమ్మలు. బూతు బొమ్మలు — వివిధ బూతు కవిత్వంతో ఊరంతా గోడలు, ఖాళీలేకుండా రాసారు. వాళ్ల తల్లీ, అక్కచెల్లెలు యెవరూ లేనట్లే. వాళ్లెవరూ యే మగాడి చెంతా చేరకుండా వాళ్లను కన్నట్లు రాసారు. మనుషులకూ, కుక్కలకూ భేదం లేనట్లు—మానవాళినే కుక్కలు చేసిన మానవ శునకాలు, పట్నం వాసులంతా కుక్కలనే భ్రాంతిని లేవదీశారు వాళ్లే. మనుషులయ్యుంటే యీ పోరాటాలను చూచి వూరుకుంటారా? అలా చేసిన వాళ్లపై యెందుకు తిరగబడలేదు? దానికి ఒక కారణమే అగుపిస్తోంది— అలనాడు నిండు సభలో ద్రౌపదీ వస్త్రాపహరణం చేసేటప్పుడు భీష్ముడు, ద్రోణుడులాంటి మహానుభావులే వూరుకున్నప్పుడు మనం యెందుకు వూరుకుని అంత గొప్పవాళ్లం కాకూడదనుకున్నారేమో?

అసలు జరిగిన సంగతి వనజాక్షి భర్తతో చెప్పలేకపోయింది. తన చనువును తన కామవిహారానికి వుపయోగించుకోలేని చంగయ్య లీడరై కూర్చుండటం ఆమె సహించలేకపోయింది కళ్లతో ఆ బూతు బొమ్మలను చూడలేకపోయింది. అంత ధైర్యమైన ఆడది మగడ్ని తప్పించి యింకెవర్నీ ప్రార్థించలేకపోయింది! ఆనాడు ఆడదాని శీలాన్ని రక్షించగలిగే ఆపద్బాంధవులు, ఈ పుణ్యభూమిలో ఎవరూ లేరని ఆ యిల్లాలికి తెలుసు. అందుకే ఆత్మహత్య చేసుకుంది. మగడికి వదలిన ఉత్తరంలో యిలా వుంది.

'నేనింత పిరికిదాన్నని నాపై జాలి పడ్తారు మీరు ఆడదాని శీలంతో చెలగాటమాడే ఈ మనుషుల మధ్య యింకొక్క నిముషం వుండటానికి రోత పుట్టింది. క్షమించండి.'

నిజం బయటపడిందని బలవంతాన చచ్చిందని యెవరో ఒక గోడమీద రాసారు. ఆ సమయానికి ఆమె ముఖం ప్రాణం లేకపోయినా హుందాగా వుంది. నిర్మలంగా వుంది. నిజంగా చిన్న నగవు కనిపిస్తోంది.

అలనాడు ద్రౌపదీ వస్త్రాపహరణం, ఒక మహాభారత సంగ్రామానికి దారి తీసింది. ఈనాడు వనజాక్షి వస్త్రాపహరణం దేనికి దారితీస్తోందో చూద్దాం!

NSF

మేతలు అధిక పాలవృద్ధికి, అధిక గ్రుడ్లకు


NSF పశువులమేతలు పాడి ఆవుల పాలవృద్ధిని అత్యధికము చేయును.
NSF కోళ్లమేతలు గ్రుడ్లను, మాంసమును అధికరించి మీకు
గంపెడు లాభాలను చేకూర్చును.

పుష్టి, వృద్ధి, శ్రేష్ఠము

NSF మేతలు విటమిన్లు నిండిన సమగ్ర, సంగ్రహ ఆహారము. మీ పశువులకు, కోళ్లకు కావలసిన పుష్టినిచ్చును.
ఈ NSF మేతలు రుచితర నిర్ణయమునకు, కఠిన పరీక్షలకు లోనైనవి.

సులభము, తేలిక, సునాయాసము

NSF మేతలు మీరు సులభముగా భద్రపరచి వాడుకోవచ్చును.
మీ పశువులు, కోళ్లు వీటిని ప్రీతితో భుజించి అతి సులభముగా జీర్ణించుకోగలవు.
NSF పశువులమేతలు 10, 25, 50 కిలోగ్రాముల సంచులలో గుండ లేక అణువుల రూపమున దొరకును.
NSF కోళ్ల మేతలు 10, 25, 50 కిలోగ్రాముల సంచులలో గుండ రూపమున దొరకును.




తయారుచేయువారు:
ది నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
శక్కరనగర్, నిజామాబాద్ జిల్లా
కేంద్ర కార్యాలయము:
ఫతేమైదాన్, హైదరాబాద్ 4
(ఆంధ్ర ప్రదేశ్)

పరివేష్టం

సీరియల్

శిఖా వెంకటరమణ



జ రి గి న క థ

జయ నేనమామ కొడుకు కాళిదాసు. చదువుల కోసం మద్రాసుకి వస్తారు. అక్కడ జయకి సాంబు కనిపిస్తాడు. సాంబు జయని గుర్తు పడతాడు గాని, జయ సాంబుని ఎరగనంటుంది. సాంబు కాళిదాసుతో తన కథ చెబుతాడు. రాజశేఖరం జయని పెళ్లి చేసుకోమని కాళిదాసుని అడుగుతాడు. భారతికి అన్యాయం చెయ్యడం అతనికి ఇష్టంలేదు. జయ సాంబుని గుర్తు పట్టినట్టు చెబుతుంది. మార్గరెట్ సాంబుని ప్రేమించిన వ్యక్తి. ఆమెకి జయ అంటే గిట్టదు. మార్గరెట్ సాంబుచేత తిరస్కరింపబడి స్వదేశానికి వెళ్లిపోతుంది. కాళిదాసు భారతి భార్యాభర్తలవుతారు.

7

రాజశేఖరం కళ్లు తెరిచేడు. అతని కళ్లయెదుట ప్రపంచం లెక్కలేనన్ని గొంతుకలతో వికటాట్ట హాసం చేస్తూ అతన్ని అపహేళన చేస్తోంది. చెవులు చిల్లులు పోయేట్లు దద్దరిల్లుతూ నవ్వుతోంది. చూపుడు వేళ్లతో అతన్నే గుచ్చి చూపిస్తూ పగలబడి వెక్కిరిస్తోంది. అతనికి వార్ధక్యం పైన పడింది. జీవితంలో అతనికి యెటువంటి ఒడుదుడుకులూ లేవు. ప్రేమించి యెదిరించి తనతో బాటు ప్రయాణం చేస్తూ తను అవునన్నదే వేద వాక్యంగా తలచే తనుతో జీవితం అతనికేనాడూ అసంతృప్తి కలిగించలేదు. వున్న దనిలో కుడిచేత్తో చేసే దానధర్మాలని యెడమ చేతికి తెలియనీయకుండా అతను యిన్నేళ్లల్లో యే నాడూ కూడా బాధ పడడం కానీ ఆత్మపరిశీలన చేసుకోవడం కానీ యెరగడు. రాజశేఖరం కళ్లల్లో చాలాకాలం తరువాత యించుమించు బాల్యావస్థ తరువాత దుఃఖపు ఛాయలు మెదిలాయి. జయ...అతని చేతులు గుండెల మీదికి వెళ్లి ఆగాయి. 'నేను కన్న జయేనా యింత దిగజారిపోయింది. ఒక్కమాట నాతో అనివుంటే, నేను కాదనేవాడినా?' అతని కళ్లల్లోంచి నీళ్లు టప టపా రాలేయి.

రమ అతనికి దూర దూరంగా తప్పించుకు తిరుగుతోంది. కనబడితే పట్టుబడతానేమోననే భయం జయ కన్నా రమనే యెక్కువగా బాధించసాగింది. 'నువ్వు కన్న బిడ్డ నిన్నూ నీ వంశాన్ని పోలి పుడుతుందేకానీ విత్తనం ఒకటి వేస్తే చెట్టు మరొకటి రాదు కదోయ్,' అంటున్నట్టు బాధపడింది. ఇన్నేళ్లు కాపురం చేసినా రమ యే ఒక్కరోజునా కూడా ధైర్యంగా తనకిది కావాలనిగానీ, అవసరం లేదనికానీ అని యెరుగదు. పెదవి కదిపి యెరగని రమ యీనాడు దోషిలా నిలబడిపోయి లోలోపలే దుఃఖిస్తోంది. తల్లికీ కూతురికీ వుండే సామాన్య అనుబంధం కూడా లేదు జయకీ రమకీ మధ్య — పిల్లను కని పన్నెండేళ్ల వరకూ ఆ పిల్లపట్ల యెంతో బాధ్యతని పెట్టుకుంది. పదహారోయేట పెళ్లి చేయమని భర్తని ప్రశ్నిస్తే అతను నవ్వి వూరుకున్నాడు పెద్ద చదువులూ, విదేశయాత్రలూ వీటికీ, పరువుప్రతిష్ఠలకీ లంకెవేసి నిర్జీవ ప్రతిమలా కూర్చుండిపోయింది.

మనోరమ జయని గుండెల్లోకి చేర్చుకుంది. జయ ఆవిడ చల్లని ఒడిలో తాత్కాలికంగా వుపశమనం పొందుతోంది. 'చెప్పు తల్లీ యిప్పుడే పెళ్లిచేయించేస్తాను వాడితో చెప్పి,' అన్నది.

జయ ఆవిడ వైపు ఒకసారి తీక్షణంగా చూసింది: 'నాకు తెలియదు. నన్నేమీ అడగద్దు,' అన్నది.


రాజశేఖరం మేనల్లుడిని చేరబిలిచి అన్నాడు: 'అయిందేదో అయిపోయింది. అది ఎన్ని విధాల ప్రయత్నించినా నిజం చెప్పడం లేదు అయినా ఈ సంగతినే పదే పదే ఆలోచించడం నాకు చేతగాని పని. యింక నాకు యింటరెష్టులేదు. కావలసినంత డబ్బు తీసుకుని వెళ్లు. దాన్ని యిదివరకు మెడ్రాసులో వున్నప్పుడే నీకు వప్పగించేను. అది నాకు పుట్టలేదని ఒక నిర్ణయానికి వచ్చేక నాకింకేమీ బాధలేదు. యిదివరకు నిన్ను నేనేమీ నా యిష్టానికి వుపయోగించుకోలేదు. యిప్పుడిక తప్పదు.

నేను నిన్ను పెంచి పెద్దచేసి యింతవాడిని చేశాను. నా డబ్బుతో నువ్వు వూపిరి పీల్చు కుంటున్నావు. తప్పదు కాళిదాసూ మనిషి స్వార్థాన్ని ఒకప్పుడు కాకపోతే మరొక ప్పుడైనా గుర్తుకు తెచ్చుకోవాలి. అది ప్రపంచపు రూల్'

'నాకు మాత్రం స్వార్థం యెందుకు వుండకూడదూ? యిన్నేళ్లూ నీ కూతు రేదోయ్ అన్నవాళ్లకి మెడ్రాసులో చదువు తోందని సమాధానం యిచ్చేను. మించి పోయింది లేదు. యిప్పు డెవరైనా అదే ప్రశ్న వేస్తే యెకరంగా ఫారిన్ పంపానని చెబుతాను. వింటున్నావా! అతని కంఠంలో యెక్కడా దయాదాక్షిణ్యం లేదు. అతని గొంతులో బర్మా పేలిన కొండరాళ్ల చప్పుడు వినిపిస్తోంది. పళ్లు పటపట లాడుతున్నాయి. ఆయాసంతో రొప్పు తున్నాడు. మనిషి కోపోద్రేకంలో ఒక విధంగా వూగిపోతున్నాడు. అతని కళ్లల్లో అగ్నిపర్వతాలు బ్రద్ద లౌతున్నాయి.

కాళిదాసు చేతులు కట్టుకుని గోడని [illegible]గా చేసుకుని మౌనంగా తండ్రి [illegible] యాల్ని శ్రద్ధగా వింటున్నాడు.

'ఈ రాత్రే బయలుదేరి వెళ్లిపోండి. మరో రెండురోజులు గడిచేయంటే ఈ వార్త రేడియోల్లో వినవలసివస్తుంది. నలుగురికీ తెలియకముందే దయచేసి మీ ముగ్గురూ నా కళ్లముందునుంచి వెళ్లి పొండి. జీవితంలో యిటువైపు నేను బ్రతికివుండగా రావద్దు. నీ తల్లినీ తండ్రినీ నీకు వేరుచేయడం న్యాయం కాదు. అవసరం అని తోచినప్పుడు నేనే



జరిపిస్తాను' రాజశేఖరం గొడవన్నాపు తిరిగి తలగ్గోసి మొహం దాచుకుని కుమిలి పోతున్నాడు.

కాళిదాసు ఆలోచించేందుకు వ్యవధిని కల్పించుకోలేదు. భార్యని పిలిచి ప్రయాణానికి యేర్పాట్లు చేయమని పురమాయించేడు. ఇంట్లో యేది జరిగినా తెలియనిదీ కల్పించుకోనిదీ ఒక్క విశ్వనాథం మాత్రమే. మనోరమ రాజశేఖరం వున్న గదిలోకి వెళ్ళి నిలదీసి అడిగింది: 'ఏరా ఇంత చదువు చదివేవు. జయ యెవరికో పుట్టిన బిడ్డ కాదురా, అంత నిర్దాక్షిణ్యంగా వెళ్ళగొట్టేందుకు. అది నీకూతురు. సాతికేళ్ళ క్రితం నువ్వుచేసిన తప్పిదాన్ని మేమంతా క్షమించలేదు. చూడు బాబూ! తప్పంటూ మొదలయ్యేక అది యెవరు చేసినా ఒకటే. కాళిదాసు వాళ్ళు చేసుకున్నారు. డబ్బు సంపాదించేవని పొగడ్తలతో ముంచెత్తుతూంటే సంబరపడిపోయేవుగాని డబ్బుని పక్కకి నెట్టేసి రమతో నీ జీవితం గురించి ఏరోజైనా క్షణికం ఆలోచించేవా?'

'ఎందుకొచ్చిన చదువు. కన్న బిడ్డని గ్రహించకుండా కాఠిన్యంగా ప్రవర్తించే నీ విజ్ఞానం గొప్పదే అనుకుంటున్నావా తెలిసో, తెలియకో పసిపిల్ల తప్పుచేస్తే నువ్వుచేసే రభస యిదా.'

'అక్కయ్యా!'

'అక్కని కనుకే నీ యెదుట నిలబడగలిగేను రాజా. దిక్కుమాలిన లోకం యెప్పుడూ యేదో ఒకటి అనుకుంటూనే వుంటుంది. జయ మనకేమీ బరువుకాదు. దాన్నలా వదిలేయడం ధర్మం కాదురా. అదేదో నిద్రావస్థలో వున్నదానిలా వున్నది. నువ్వు పెద్ద డాక్టరువే కదా. కన్న కూతుర్ని పదిమంది నోళ్ళల్లో వదిలేస్తావ్రటా!

'అక్కయ్యా,' నిర్ఘాంతపోయి చూశాడు రాజశేఖరం. 'నువ్వేమిటక్కయ్యా అంటున్నది? డాక్టర్ని కనుక చేసిన పొరబాటుని సరిదిద్దమంటున్నావా? అదెవరో తెలుసా సాక్షాత్తూ నా కన్నబిడ్డ. నేను దాన్ని... ఛ! ఆ మొహాన్ని మళ్ళీ చూడగలననే అనుకుంటున్నావా'

'తప్పేం?' మనోరమ యెత్తుత ప్రశ్న వేసింది.

రాజశేఖరం రెండుచేతులూ జోడించి నమస్కారం చేశాడు: 'నీకున్న ప్రేమ నాకు లేదక్కయ్యా నిజమే. నీకు మంచి దనిపిస్తే దానివెంట నువ్వూ వెళ్ళు. నా గుండెకోత నీకెలా అర్థం అవుతుంది? నేనంత పాపిష్ఠివాడినే అయితే కాళిదాసుకి భారతినిచ్చి పెళ్ళిచేసేందుకు ఒప్పుకునేవాడినే కాదు. అయినా నా మంచితనం గురించి నేనెందుకు చెప్పుకోవాలి? అది అప్రస్తుతం కూడా. జయకి నేనేం తక్కువ చేశానని అది యిలా చేయాలి? నా వల్ల కాదు. వాళ్ళని వెళ్ళిపొమ్మను. నేను పెళ్ళివాళ్ళకి ఏదో ఒకటి నచ్చచెప్పి సాగనంపాలి.'

'నిజ్జేదురా.'

'ఓ' ఆశ్చర్యంగా తలతిప్పి చూశాడు రాజశేఖరం: 'నీ కొడుకుని ఋణగ్రస్తుడిగా దెప్పిపొడిచేవనేగా. ఆ ఋణాన్ని ఈవిధంగా తీర్చుకోమని శాసించావనేగా. అర్థం అయింది అక్కయ్యా. నేను నవ్వినపుడు నాతో కలిసి మీరంతా యథేచ్ఛగా నవ్వేరు. ఇప్పుడు నా జవసత్వాలుడిగిపోయేయి. ఈ వయసులో యింత పెద్ద బరిపెపోటుకి భరించలేక నేను యేడుస్తున్నానక్కయ్యా. యిప్పుడు నాతోబాటు ఈ భాగం మీరంతా యెందుకు పంచుకుంటారు నా వెర్రిగాని. చూడక్కయ్యా!'

మనోరమ నిశ్చేష్టురాలైపోయింది! తనకా అంత స్వార్థం. తమ్ముడి అండదండల్లో పెరిగి వాడి వుప్పూ పులుసూ తిని ఇవాళ్టి రోజున వాడికింత కష్టం వచ్చిందని తనా ఆదుకోకుండా కృతఘ్నురాలైపోయేది.

'కాళిదాసునీ భారతినీ యెక్కడికీ పంపించనులే. వాళ్ళను వెళ్ళద్దని నా మాటగా చెప్పు. జయని నేనే దిగపెట్టి వస్తాను.'

'మావయ్యా,' కాళిదాసు గదిలోకి అడుగుపెట్టి అన్నాడు.

'కన్న కూతురిమీద మమకారం లేని పాషాణ హృదయం కాదు మావయ్యా నీది. జరిగింది కొంతకాలం నువ్వు కూడా మరిచిపో. నేను ఆరా తీస్తాను. నీఋణం ఏ జన్మలోనూ తీర్చుకుందాం అనుకున్నాలేదది కాదు. వాళ్ళిద్దరి హౌస్ సర్జన్ పూర్తి చేసేందుకు విశాఖ తీసుకు వెడతాను. మవ్వేమీ అభ్యంతరం చెప్పకు. జయ మానసికంగా దెబ్బ తిన్నది. ఇప్పుడు మనం కదిలించినా ప్రయోజనం అంతగా ఉండదు.'

కాళిదాసు ఆవిధంగా అంటూంటే రాజశేఖరం పొంగి పొర్లివచ్చే దుఃఖాన్ని దిగమింగేశాడు. 'ఇలా రా కాళిదాసూ,' అని దగ్గరగా పిలచి అతన్ని ప్రేమగా కౌగలించుకున్నాడు.


ఆ సాయంత్రమే ముగ్గురూ ప్రయాణమై వెళ్ళిపోయేరు. పిల్లలందరూ వెళ్ళిపోయేక భర్త గదిలోకి వచ్చి రమ అతని గుండెల్లోకి వాలిపోయి చిన్న పిల్లలా బావురుమంది.

'ఛ! అలా యేడవకూడదు. ఇందులో నీ తప్పేం వుందోయ్. నాకేసి చూడు రమా. నేను నిన్నేమీ అనడంలేదు. నువ్వెంత అమాయకురాలివో నాకు తెలీదూ' అన్నాడు రాజశేఖరం ఓదారుస్తూ. రమ కొంచెం కూడా జరగలేదు. 'అది నా కూతురని చెప్పుకుందుకే సిగ్గుగా వుంది. నేనేనా దాన్ని ఈవిధంగా పెంచి పెద్దదాన్ని చేసింది. నన్ను క్షమించరూ,' అంటూ యేడుస్తోంది.

తమ్ముడి స్వభావం తెలిసిన మనోరమ అతను అన్న ఏమాటనీ అంతగా పట్టించుకోలేదు. ఈ వయసులో బాధలో వున్న అతడిని అలా వదిలిపెట్టేందుకు యేకోదర సంబంధం ఒకపట్టాన ఒప్పుకోనివ్వలేదు. అందుకే అతడన్న మాటలు భరించి ఆ యింటి యజమానుల కత్తికోతలో పాలు తనూ పంచుకున్నది మానసికంగా.

* * *

విశాఖ చేరుకున్నాకగానీ కాళిదాసు మేధస్సు పని చేయలేకపోయింది. అతను ఈ జటిల సమస్యకి పరిష్కార మార్గం వెతుకుతున్నాడు. అర్ధరాత్రి పన్నెండు గంటలు సూచిస్తూ పక్కయింటి గడియారం ఠంగుమని శబ్దం చేస్తోంది. మూడు గదులూ, వరండా, చిన్న సైజు తోట వున్న ఆ యిల్లు ప్రత్యేకం తీసుకున్నాడు అతను. జయా, భారతీ యెవరి గదుల్లో వాళ్ళు మైమరచి నిద్రపోతున్నారు. 'జయకి యిప్పుడెలా నిద్ర పట్టింది?'



మీకు ఏ కారణము వల్ల
తల నొప్పి వచ్చినా
అది ఒకే ఒక
సారిడన్ తో
మటుమాయమై
పోతుంది
ఒకే ఒక సారిడన్ నొప్పిని త్వరగా పోగొట్టుతుంది. ఇంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేక పళ్ల నొప్పితోబాటు కలిగే భారమును పోగొట్టును మరియు మీకు హాయి నవోత్సాహములను కలిగించును. అదే సారిడన్ ప్రత్యేకత!
సారిడన్
ముక్కు దిబ్బడ వేయుట లేక విపరీతంగా రొంప పట్టుట వలన
తల నొప్పి
ఎక్కువగా పని చేయుట లేక మామూలు అలసట వలన
తల నొప్పి
భరించ లేని గొడవ వలన
తల నొప్పి
కళ్ల భారము లేక ఎక్కువగా చదువుట వలన
తల నొప్పి
ఎండ వేడి వలన
తల నొప్పి
ఎక్కువ ఆలోచన లేక బెంగ వలన
తల నొప్పి

పరితప్తం

కాళిదాసు ఆశ్చర్యంగా ప్రశ్న వేసుకున్నాడు. అది జవాబు లేని ప్రశ్న అని అతనికి పూర్తిగా తెలుసు.

ఆలోచిస్తున్న కొలదీ అతని బుర్ర వేడెక్కిపోతోంది. ఇప్పుడు యేమిటి చేయడం? ఏది దారి? జయ ట్రబుకెలా బాగు చేయడం? జయ వున్నట్టుండి మూగదై పోవడానికి కారణం యిదేనా? ఈ సమస్యకి కారణం సాంబశివమే అయితే... ఎన్ని సార్లు ప్రశ్నించినా జయ సమాధానం యివ్వదేం? తనని కొట్టినందుకు దుఃఖించిందే తప్ప యింత ఘోరం జరిగినందుకు ముందు భవిష్యత్, ప్రస్తుత వర్తమానం ఆలోచించదేం? కాలేజీలో చదివే రోజుల్లో యెంతోమందితో పరిచయాలుంటాయి. సాంబశివం అసభ్యంగా మాట్లాడడం కానీ, కనీసం యిద్దరూ కలిసి షికార్లు వెళ్ళడం కానీ అతడు చూడలేదే. ఏవిధంగా అంచనా వేయగలడు? జాము జాముకీ కోడి కూస్తూనే వుంది. భారతి గర్భవతి అన్న మాట విని ఆనందించిన కాళిదాసు, డాక్టర్ నోటివెంట జయని గురించి చెపుతూంటే స్తాణువైపోయేడు. ఇప్పుడు యేది దారి? అతనికి అంతరంగంలో కుమిలింపు అది. ఇంటికి జ్యేష్ఠుడి బాధ్యత యెంత వున్నదో అంతకు రెట్టింపు తనపైన వేసుకున్నాడు కాళిదాసు. కృతజ్ఞత కోసం చేయడం కన్నా మానవ మనస్సుతో తను నమ్మిన ధర్మాన్ని విస్మరించకుండా సోదరిలాంటి జయని ఆవిడ ఖర్మానికి వదిలిపెట్టలేక పోయేడు. నక్షత్రాలు వుండివుండి రాలుతున్నాయి అక్కడక్కడ. అతను సిమెంటు చప్టామీద కూర్చుని నిర్మానుష్యంగా వున్న ఆ వీధిలోకీ, ఆకాశం వైపూ చూస్తున్నాడు.

తలుపు చప్పుడు కావడంతో అతను ఉలిక్కిపడి వెనుతిరిగాడు. జయ వొంటి నిండా కొంగు వేసుకొని సన్నటి చల్లగాలికి కొద్దిగా వణికిపోతూ గేటు తీసుకుని ప్రయాణం అవుతోంది. కాళిదాసు తెల్లబోయి చూస్తూండిపోయాడు త్రుటికాలం. వెనకినుంచి అతన్ని బలంగా కర్రతో కొట్టినట్లయింది. జయ......వూరుకాని వూరులో యెక్కడికి బయలుదేరింది? అతని ఆశ్చర్యానికి అంతు లేదు. ఇక తాత్సారం చేయలేదు. జయ తల దించుకుని వీధి గుండా నడచి వెళ్ళిపోతోంది. వెనకే కాళిదాసు బయలుదేరి వస్తున్నాడు. ముందు జయా వెనుక కాళిదాసూ. నడిచి నడిచి నడిచి అలసిపోయింది జయ. అక్కడే వీధి లైటు స్తంభానికి చేరగిలబడి కుప్పలా కూర్చుండిపోయింది.

కాళిదాసు డాక్టరు. అతను ఆపాటి గ్రహించలేని మామూలు మనిషి కాదు. జయ బాధపడే ఈ జబ్బు సోమ్నాంబాలిజం. నిద్రలో ఆ విధంగా యెన్నిసార్లు వెళ్ళిపోయింది? ఎక్కడికి వెళ్ళింది? ఎవరింటికి వెళ్ళినపుడు ఈ వుపద్రవం జరిగింది? దీనికి కారకులెవరు? సాంబశివం కాకపోతే...అతను లేవనెత్తి జయని బలవంతంగా నడిపించుకుని తీసుకువచ్చేడు.

తెల్లవారాక కాఫీ తాగుతున్నప్పుడు కాళిదాసు భారతిని పిలిచి విషయం చెప్పేడు. భారతి యేదో గుర్తుకు తెచ్చుకుంటున్నదానిలా కాస్సేపు ఆలోచించి 'నేను యిదివరకే అనాలనుకున్నాను మీరు నామాటని లెఖ్ఖ చేస్తారనుకోలేదు. మద్రాసులోవుండగా జయ అర్ధరాత్రివేళ గార్డెన్‌లో ఆలోచిస్తున్నదానిలా కూర్చోవడం నేను యెరుగుదును,' అన్నది.

కాళిదాసు తలెత్తిచూసి 'అయితే నాకు చెప్పేవు కాదేం' అన్నాడు నిష్ఠూరంగా.

'మీకు గుర్తులేకపోవచ్చు. జయ ఆడుతూ పాడుతూ తిరిగేది. వున్నట్టుండి శూన్యంలోకి చూడడం, యెక్కువగా ఆలోచించడం మౌనంగా వుండిపోవడం ఒక్కసారిగా జరిగిన రోజున నేనే పనిగట్టుకుని మీదగ్గరికి వచ్చేను. జయ మారిపోయింది, డాక్టరుకి చూపిస్తే మంచిదేమో అన్నాను. అందుకు మీరు నవ్వి 'ఉక్కుగుండులావుంది దానికేం' అన్నారు. ఒకవేళ సాంబశివంతో స్నేహం గురించి తను మథనపడుతున్నదనుకున్నాను గానీ యిలా జరుగుతుందనుకోలేదు. ఒకసారి మీరు మద్రాసువెళ్ళి... అర్థోక్తిలో ఆగిపోయింది భారతి.

కాళిదాసు విరక్తిగా నవ్వేడు: 'నువ్వు చాలా అమాయకంగా మాట్లాడుతున్నావు భారతీ. అతనికి అపూర్వమైన ప్రేమానురాగాలు వుంటే వుండవచ్చును. కానీ...ఒకవేళ జయ నిద్రలో అతనిదగ్గరకే వెళ్ళకపోయి వుంటే దాని బ్రతుకు మరింత చీకటి చేసిన వాళ్ళం కామంటావా?'

'అయినా మీరు జయనే ఒక్కసారి కనుక్కొని చూడండి'

'నీకు తెలీనట్టు మాట్లాడుతావేం భారతీ. ఆ సమయంలో జరిగింది యేదీ ఆ తరువాత గుర్తుండదు. మనం అలా అడిగితే దానిగురించి ఆలోచించి ఆరోగ్యం పాడుచేసుకుంటుందే తప్ప ఫలితం వుండదు'

'అయినా మీరు ఒక్కసారి మద్రాసు వెళ్ళిరాకూడదా' కాళిదాసు భార్య మాటల్ని శ్రద్ధగా ఆలకించేడు. జయమొహం కడుక్కుని రాగానే భారతి రెడీగా కాఫీ అందించింది.

జయ తలెత్తినవ్వి 'యిద్దరూ యేదో మాట్లాడుకుంటున్నారు డిస్టర్బు చేశానా?' అన్నది.

'నో నో అలాంటిదేమీ లేదు రా, యిలా కూర్చో' అంటూ కుర్చీ చూపించేడు కాళిదాసు 'మరేంలేదు జయా నేను పనిమీద మద్రాసు వెళ్ళాలనుకుంటున్నాను. నువ్వు భారతి వుండగలరా అనే నా బాధ దాన్ని ముందు అడుగుతున్నాను'

'మేమేమైనా చిన్నపిల్లలం యేమిటి బావా? వెళ్ళినపని పూర్తిచేసుకుని త్వరగా వచ్చెయి' అన్నది.

ఆఖరి ప్రయత్నంగా అన్నాడు కాళిదాసు: 'సాంబశివం కనిపిస్తే తీసుకు రమ్మంటావా జయా.'

జయ శుష్కహాసం చేసింది. 'ఎగ్జిబిషన్‌లో వస్తువులా చూపించేందుకు అయితే అలాగే చేయి. అతనికి ఈ విషయం తెలిస్తే నన్నెంత హీనంగా చిత్రించుకుంటాడు?'

కాళిదాసు తెగించి అడగలేకపోయేడు. సాంబశివం కాకపోతే మరెవరు అనే ప్రశ్న వేయలేకపోయేడు అతను మామూలుమనిషి. రక్తం, చీమూ పూర్తిగా జయపట్ల అనురాగంతో నిండిపోయిన వ్యక్తి. అతను మరేమీ మాట్లాడకుండా వూరుకున్నాడు.

కాళిదాసు మద్రాసు చేరుకోవడంలోగల కారణం ముఖ్యంగా సాంబశివాన్ని కలుసుకోవాలనే. అతను రైలుదిగి సాంబశివం వుండే రూముకి వెళ్ళాడు. సాంబశివం గదిలో మరెవరో యిద్దరు కొత్తవ్యక్తులు

కూర్చుని పేకాట ఆడుతున్నారు. యితన్ని చూసి అందులో ఒకతను మర్యాదగాలేచి యెదురువచ్చేడు. అతను చాలా పెద్దమనిషిలా కనిపిస్తున్నాడు కాళిదాసుని చూస్తూనే గుర్తుపట్టిన వాడిలా 'మీరు సాంబుకోసం వచ్చినట్లున్నారు అతను ఈగది ఖాళీచేసి మాకు యిచ్చి వెళ్ళిపోయేడు' అన్నాడు.

కాళిదాసు నవనాడులూ కృంగిపోయేయి: 'యెక్కడికి వెళ్ళాడో మీకు తెలుసునాండీ'

'లేదండి వున్నట్టుండి పెట్టె బేడా సర్దుకుని రాత్రికిరాత్రి వెళ్ళిపోయేడు మేమంతా అడిగేం. త్వరగానే వచ్చేస్తానని మాత్రం అన్నాడు'

'వెళ్ళేప్పుడు అతను ఆపదలోవున్నట్లు యేమైనా కనిపించేడా' ఆందోళనగా అడిగాడు కాళిదాసు.

'యస్ అఫ్‌కోర్సు మీరు మిగత విషయాలు రాఘవరావుగారిని కనుక్కుంటే తెలుస్తుంది,ఆయన టి. నగర్‌లో వున్నారు యిల్లు మార్చేసి' అతను కాళిదాసుని కొంతదూరం సాగనంపి వచ్చేశాడు

కాళిదాసు టాక్సీలో రాఘవరావుగారి క్లినిక్ ముందు దిగాడు. ఆయన సాదరంగా ఆహ్వానించేరు పేషెంట్లు చాలా మంది వుండడంతో . క్లినిక్ పూర్తిగా రద్దీగా వుంది. ఆయన పిలుచేసుకుని కాళిదాసు దగ్గరికి వచ్చి అతని భుజం మీద చేయి వేసి 'నువ్వు యీ వూళ్ళో వుండడం లేదని విన్నాను. నీ భార్యా జయా కూడా పోయేరద,' అని అడిగేరు

'అవునండి నాలుగు నెలలైపోయింది. చూడండి సర్! సాంబశివం అడ్రసు మీకేమైనా తెలుసాండీ,' కాళిదాసు చాలా జాగ్రతగా అడిగేడు.

'అరె?' రాఘవరావుగారు ఆశ్చర్యంగా చూశేరు అతని వైపు. 'నీకి విషయం తెలియదూ?'

'యే విషయం సర్'


'వాళ్ళ ఫాదర్ పోయేరు గుంటూరులో వుండేవారు ఆయన టెల్రిగాం రాగానే రాత్రికి రాత్రి వెళ్ళిపోయేడు'

'మీ కేమి చెప్పలేదా సర్,' కాళిదాసు గొంతు నీరసించి పోయింది. అతను డీలా పడిపోయేడు.

'అతన్ని వాళ్ళ నాన్నగారు మెంటల్ స్పెషలిస్టు అయేందుకు ఫారిన్ పంపించే యేర్పాట్లు చేసే మరీ పోయేరు. అతను స్టేట్స్ వెళ్ళిపోయాడు కూడా. నాకు మాట మాత్రం కూడా చెప్పలేదే యిలా నువ్వు వస్తావని. యేదైనా పని వుందా అతడతో'

కాళిదాసు నిగ్రహించుకుంటున్నాడు బాధ బయటికి విజృంభించి కనిపించనీయకుండా: రాఘవరావుగారు కాలేజీ విషయాలు అడిగేరు అతని ప్రాక్టీసు గురించి ప్రస్తావించేరు. తెలిసిన లెక్చరర్ల కుశలం కనుక్కున్నారు యింత జరిగేక బలవంతంగా కాళిదాసుని యింటికి తీసుకు వెళ్ళి భోజనం చేయమని పట్టుబట్టారు. పితృవాత్సల్యంతో ఆయన చూపించే ఆదరణకి కళ్ళు చెమర్చాయి. విషయుని పూర్తిగా ఆయన ముందు వుంచేయాలనే తపన కలిగింది. యిన్నాళ్ళూ అతని పాతికేళ్ళ అనుభవంలేని హృదయంలో కార్చిచ్చు ప్రవేశించి దహించి వేయసాగింది విశృబ్ధంగా ఆ మంటల్ని దిగమింగేందుకు అతనికి సాధ్యం కాలేదు అయినా గుండె దిటవు పరచుకుని మొహం మీది చిరునవ్వుని కలుషితం చేయనీయలేదు.

కాని యివాళ్టి రోజున అనుభవాల సంఘటనలతో పండిపోయిన ఆ వృద్ధుడి కేశాలవంకా, శరీరంవంకా చూస్తుంటే తనని కన్న తండ్రి కాదు కదా! అనిపించింది కాళిదాసుకి. భోజనం చేయడంమాని తనవైపే చూస్తున్న రాఘవరావుగారు 'యేమిటోయ్ కాళిదాసూ! వచ్చినప్పటినుంచీ చూస్తున్నాను. మనసులో యేదో పెంచుకుని మధనపడుతున్నట్లున్నావు. నాతో చెప్పేందుకేం' అని అడిగేరు



కాళిదాసు వులిక్కిపడ్డాడు. 'ఈయన... కేవలం డాక్టరేనా లేక మంచి సైకాలజిస్టా?' అనుకున్నాడు హృదయంలో చెలరేగే భావాలకి ప్రతిబింబంలా మొహంలో వచ్చే మార్పుల్ని అవలీలగా అర్థం చేసుకుని అవగాహన చేసుకునేందుకు కేవలం అనుభవాలు, జీవితకాలం చాలనే సంగతి కాళిదాసు ఆ ఘడియలో గుర్తించుకోలేకపోయేడు.

'అబ్బే! యేంలేదు సర్,' అన్నాడు తల వొంచుకుని అన్నం మెతుకుల్ని కెలుకుతూ. నాయర్ మరీ మరీ అడిగి వడ్డిస్తున్నాడు. పంక్తి భోజనంలో పొరపాటు రానిచ్చి తనంతటతాను పట్టుబడటం కాళిదాసుకి యిష్టంలేదు. పెద్ద క్లినిక్, మెడ్రాసులో చెప్పుకోదగ్గ మేడల్లో ఒక మేడగా పేరు పొందిన భవంతి, చక్కటి కారూ. కొన్ని కంపెనీల్లో షేర్లు యిన్ని వున్న రాఘవరావుగారికి భార్య ఈ వయసులో లేకపోవడం విచారించవలసిన విషయమే. చిన్నతనంలోనే పెళ్ళిచేసి అత్తవారింటికి పంపించేసిన యిద్దరు పిల్లలు తప్ప మిగిలిన ఆస్తిపాస్తులే ఆయనకి తోడూ నీడా అయిపోయేయి. ఆయన పర్యవేక్షణలో యెంతో మంది బీదవిద్యార్థులు పైకి వచ్చేరు. కొంతమంది యిండియానే మరిచిపోయేరు. ఆయన అభిమానించేరు అంటే ఆ మనిషి మీద ఆయనకున్న విశ్వాసం, గురి, యివే ముఖ్యకారణాలు.

'మరి వస్తాను సర్' అన్నాడు కాళిదాసు హాల్లో భోజనం ముగించి అరగంట సేపు కూర్చున్నతరువాత.

'చూడు కాళిదాసూ! హౌస్ సర్జన్ చేసే పిల్లల్ని ఊరునుంచి తీసుకువెళ్ళిపోయేరంటే అందులో యేదో కారణం వుండివుంటుందని నా వుద్దేశ్యం. నువ్వు సాంబశివాన్ని గురించి ఆరా తీస్తున్నావు విపులంగా నీబాధ నాతో చెప్పుకోవడంవల్ల యెవరికో తీరని నష్టం వుండివుంటుందని తేలికగా గ్రహించేను నువ్వు బాధపడేది నీకు సంబంధించిన మనిషే అయివుండాలి. యింతదూరం పనిపెట్టుకుని సాంబశివం కోసం వచ్చేవంటే ఈ సందర్భంలో అతని

పరిలిప్తం

కూడా నిజా సంబంధం పుంటేవుంటుంది.'

'సర్' కాళిదాసు ఆశ్చర్యంలోంచి తేలుకోలేకపోతున్నాడు.

'నిజమే నీకు ఆశ్చర్యంగానే అనిపిస్తుంది. పెద్దవాడిని నేను ఈ విషయాలు నానోటిమీదుగా రావడం భావ్యం కాదు. కొన్నికొన్ని దౌర్భాగ్యపు ఘడియలు పెద్దా చిన్నా తారతమ్యం చూడవు' ఆయన లేచినిలుచుని తనకోసం ప్రత్యేకం యేర్పాటు చేసుకున్న గదివైపు దారితీస్తూ 'నువ్వుకూడారా! ,యిక్కడ మాట్లాడడం వుచితంకాదు' అన్నారు.

కాళిదాసు నాగస్వరానికి కట్టుబడిన నాగుపాముమాదిరే అయిపోయేడా క్షణంలో ఆయన మాటా, నీడా, కదలికా అతన్ని చల్లని మలయ సమీరంలో నిలబెట్టినట్టున్నాయి.

ఆయన పర్సనల్‌రూమ్ చాలా విశాలంగా వుంది. గది కిటికీలు పెద్దవిగా కర్టెన్లు సగానికి వ్రేల్లాడదీయబడి వున్నాయి: కిటికీపక్కన గాజు ఫ్లవర్ వాజుల్లో మనీప్లాంట్లు పైపైకి వూసలు మించి బయటికి వ్యాపించిపోయేయి. గోడల మీద ఖరీదైన చిత్రాలు చేత్తో గీసినవి విలువైన ఫ్రేముల్లో బిగించబడివున్నాయి. గది మధ్యగోడకి నిలువెత్తు శ్రీవేంకటేశ్వర స్వామివారి విగ్రహం చుట్టూ రంగు రంగుల చిన్నచిన్న విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. గులాబీలదండ అప్పుడే వేసింది గదినిండా ఘుప్పుమని పిస్తోంది సౌరభాన్ని. అగరొత్తుల మధ్య భగవంతుడు 'యెక్కడోలేను యిక్కడే యీగదిలో వున్నాను' అంటున్నట్టున్నాడు.

ఆయన వాలుకుర్చీలో కూర్చుని కాళిదాసుకి మరోకుర్చీ చూపించేరు కూర్చోమని.

కాస్సేపు మౌనం వహించేక ఆగిపోయిన ప్రస్తావన తిరిగి ప్రారంభించేరు: సాంబశివం మాత్రం వెలలేని యోగ్యుడు. అతని ప్రపంచమే వేరు. నేను ఆవార్త విని కలో, నిజమో తెలుసుకోలేక పోయేను. జయలక్ష్మి అందరిలాంటి ఆడపిల్లకాదు అయినా అంతర్రాత్రి అతని గదిలోకి వెళ్ళడం...గురించి లోకంఅంత సహృదయంతో నొప్పుకోదని నావుద్దేశ్యం.'

'సర్' కాళిదాసు కుర్చీలోంచి నొక్కసారిలేచి పారిపోవాలనుకున్నాడు, కానీ అలా చేయలేదు ఆయన మొహంలోకి చూస్తూ ఆవిధంగా చేయలేకపోయేడు.

'కరక్టు యువర్‌సెల్ఫ్ నాకు పిల్లలు లేరు'

బిక్కమొహం వేసుకున్నాడు కాళిదాసు. దేన్ని కరక్టుచేసుకోవాలో అతని వూహాకి అతీతం అయిపోయింది.

'పరాయి పిల్లల్ని చేరదీసి వాళ్ళని గురించి వివరాలు తెలియకుండా మన మూర్తిగా 'నాన్నా' అని పిలిపించుకోవడం నాకు యిష్టంలేదు ఋణం లేనిదే తృణం దక్కదని మనవాళ్ళు అంటారు సాంబశివం నా క్లినిక్‌లో పని చేసేవాడు. వాడు వున్నన్నాళ్ళూ నాకు యే చీకూ చింతా లేకపోయేది. వున్నట్టుండి వాడిలో యెన్నో మార్పులు గమనించేను పై హోదాలో వున్న మనిషిని గనుక నాదగ్గర బిడియపడేవాడు. అయినా ఆప్యాయంగా బాబుగారూ అనే పిలిచేవాడు. స్టేట్స్‌కి వెడుతున్నందుకు నేను చాలా గర్వపడ్డాను. వజ్రం మట్టిలో కొట్టుకుపోవడం ఎవరు మాత్రం సహించగలరు?'

కాళిదాసు ఆసక్తిగా వింటున్నాడు. అతని గుండెల్లో యెటువంటి బెరుకూ లేదు యిప్పుడు. ఆయన సర్వాంతర్యామిలా చెబుతున్న సంగతుల్ని కాదనగలిగే ధైర్యం పోగొట్టుకున్నాడు.

'సాంబశివం వుడుకురక్తంతో పిచ్చి పనులు చేసే జులాయి వెధవ కాదని నేను ఛాలెంజి చేస్తాను మెడ్రాసుకొడు యావద్భారతదేశంలో కాలేజీ ప్రొఫెసర్లందరూ యేకం అయి అతన్ని గురించి యేకగ్రీవంగా ఆమోదముద్ర వేసినా నాకు తెలుసు అతని నైజం.'

'సర్'

ఆయన చిరునవ్వు నవ్వి 'కాళిదాసూ! నిన్ను చూడగానే సాంబశివం గుర్తుకు వచ్చేడు. వాడు నన్ను బాబుగారూ? అనే వాడు. ఆ పిలుపు మళ్ళీ వింటాననుకోలేదు. నువ్వు వచ్చిన పనేమిటో నాకు తెలుసును. నేను పెద్దవాడిని అయిపోతున్నాను. నమ్మకం అనేది స్వతహాగా కలగాలి కానీ ఒకళ్ళు ప్రెస్ చేస్తే వచ్చేది కాదు.'

'నా క్లినిక్‌లో మరో డాక్టర్ యెంతో అవసరం. ఇప్పుడు నువ్వు వున్న పరిస్థితుల్లో నా యింట వుండడం యెన్నో విధాల మంచిది సాంబశివం నాకు అన్ని విషయాలూ చెప్పేడు,' అని ఆగారు.

కాళిదాసు పక్కలో బాంబు బ్రద్దలయింది. 'మీరు...మీరు యేమిటి అంటున్నారు' అన్నాడు నీరసంగా.

'జయ తన గదికి వచ్చిందనీ యేదీ మాట్లాడలేదనే చెప్పేడు.'

'అంతకుమించి యింకేమీ చెప్పలేదా బాబుగారూ!'

'లేదు. నాకేమీ చెప్పలేదు,' ఆయన గంభీరంగా అన్నారు

'మగవాడూ మంచితనం మించిపోయిన వాడూ యింతకుమించి యింకేమీ చెప్పరు. చెప్పలేరు. ఊహించుకోవాలి అంతగా తెలుసుకోవాలని వుంటే......అన్నట్టు నువ్వు జయనీ, భారతినీ తీసుకువచ్చేవా?' ఆయన గొంతులో ఆజ్ఞ అదృశ్యంగా కనిపిస్తోంది.

'లేదు'

'మిగిలిన యేర్పాట్లు నేను చేస్తాను. భారతిని హాస్టల్‌లో వదిలేయి. జయని తిన్నగా యిక్కడికే తీసుకురా.'

కాళిదాసు స్వంత అభిప్రాయాలకి చోటు లేకపోయింది ఆ క్షణంలో. సాంబశివాన్ని ఆయన నేర్పుగా స్టడీ చేసిన మనిషి. ధనవంతుడూ, పరువు ప్రతిష్ఠలూ, పలుకుబడీ పుష్కలంగా వున్న ఆయననుంచి దూరంగా వెళ్ళిపోవాలని పించలేదు కాళిదాసుకు పైపెచ్చు ఆయన నీడలో తల దాచుకోవాలనీ, గుండెల్లో చెలరేగే భయంకర తుఫానుల బారినుంచి తప్పించుకుని స్వేచ్ఛావాయువు పీల్చాలనీ అనుకున్నాడు. ఆ ఘడియలు కాళిదాసు పాలిట కల్పతరువులయ్యేయి. ఆ బంగారు క్షణాల్ని అతను నెమరు వేసుకుంటూ హఠాత్తుగా లేచి నిలుచుని కళ్ళు మూసుకున్న ఆయన పాదాలమీద చేతులు వేసి నేల మీద కూర్చుండిపోయేడు.

రాఘవరావుగారి కళ్ళల్లో ఆనంద భాష్పాలు చేరుకున్నాయి ఆయన వారించలేదు అతని తలమీద చేయి వేసి తనలో తనే అస్పష్టంగా ఏదో గొణుక్కుంటూండి పోయేరు.

(ఇంకావుంది)

ప్రాతఃస్నానం



ధర్మపథం

బులుసు వేంకట రమణయ్య

[illegible] శిష్టాలు తీర్చుకుని స్నానం చెయ్యడం ముఖ్యం. స్నానం చేస్తేనేగాని భగవంతుణ్ణి ధ్యానం చెయ్యడానికిగాని పూజ చెయ్యడానికి గాని, జపానికిగాని—వీలుపడదు—అంటే—స్నానం చెయ్యకుండా వాటిని ఆచరించ కూడదన్నమాట!

'అస్నాత్వా నా చరేత్కర్మ
జపహోమాది కించన'

స్నానం చెయ్యకుండా జపహోమక్రియాదులను వేటినీ చెయ్యకూడదని పయిశ్లోక భాగం అభిప్రాయం.

ఉదయాన్నే స్నానం ఎందుకు చెయ్యాలంటే—జపమునకు గాని, హోమానికిగాని, భగవదర్చనకు గాని మనస్సు నిర్మలంగా ఉండడం ఎంతో అవసరం. మనస్సు పరిశుద్ధంగా వుండాలంటే శరీరం కూడా పరిశుద్ధంగా ఉండాలి.

'ప్రాతఃస్నానం ప్రశంసంతి
దృష్టాదృష్ట ఫలప్రదం
సర్వమర్హతి శుద్ధాత్మా
ప్రాతఃస్నాయీ జపాదికం'

అనే దాన్నిబట్టి ప్రాతఃకాలంలో చేసే స్నానంవల్ల మనకు కనబడే ప్రయోజనాలే కాకుండా, కనబడని ఫలాలు కూడా కొన్ని కలుగుతాయనీ, ఆ స్నానం వల్ల పరిశుద్ధాత్ముడైన వ్యక్తి జపాదులకు అర్హుడు కాగలడనీ తెలుస్తూన్నది. స్నానం చెయ్యకపోతే పూజాదులకు అర్హత లేదు. స్నానం చెయ్యకుండా పూజను ఎవ్వరూ చెయ్యరు కూడా.

అర్హత వుండడం అదృష్టమైన—అంటే మనకు కానరాని ఫలం! మనకు కానవచ్చే ఫలం ఏమిటని ప్రశ్న కలగవచ్చును.


రాత్రి మైమరచి నిద్రపోయినప్పుడు నోటినుంచి చొంగ కారవచ్చును. శరీరం చెమటతో నిండవచ్చు. వాటివల్ల దుర్గంధం కలుగుతుంది. అవి కొందరికి లేకపోయినా, పడకనుంచి లేవగానే, శరీరం మలినమై ఉండడమూ, నోరు అపరిశుద్ధంగా వుండడమూ సహజం. స్నానం చెయ్యకపోతే ఆ మాలిన్యం తొలగదు. అంతే కాదు రాత్రింబగళ్ళు నవరంధ్రాలనుంచి మలం స్రవిస్తూ ఉంటుంది. ప్రాతఃస్నానంవల్ల మానవులకు మాలిన్యం పోయి పరిశుద్ధి కలుగుతుంది. ఈ విషయాన్నే,

'లాలాస్వేద సమాకీర్ణః
శయనా దుత్థితః పుమాన్
అత్యంత మలినః కాయో
నవచ్ఛిద్ర సమన్వితః
స్రవత్యేవ దివా రాత్రం
ప్రాతఃస్నానం విశోధనమ్.'

అనే శ్లోకాలు చెప్తున్నవి. ఇది అందరికీ అనుభవైక వేద్యమే కూడా.

స్నానంచేసి పరిశుద్ధుడైనవాడు స్నానం చెయ్యక అపరిశుద్ధుడైన వానిని చూచి అసహ్యించుకోవడం అందరికీ తెలును!

అందువల్ల ప్రతినిత్యమూ స్నానం అవసరం! దాన్ని ప్రాతఃకాలంలోనే చెయ్యడం ఉత్తమం! ●



మనుష్యులూ మృగాలూ

కర్రా ప్రభాకర్



'లెఫ్ట్...రైట్...లెఫ్ట్...రైట్...

కెప్టెన్ రావుగారు ప్రొద్దున కాలువ ఒడ్డున నడిచిపోతూంటే ప్రక్కగుడిసెల్లోని పిల్లలు సైనిక కవాతు తాళం వేస్తూ అరుస్తున్నారు. 70 ఏళ్లరావుగారు మందహాసంతో వినోదాలు మెలివేస్తూ, వాళ్లవైపు కోరచూపులు చూస్తూ 'నా వెనకాల నడవండి' అని వాళ్లకి సైగచేశారు. ఆ కుర్రాళ్లు వెంట బడ్డారు. కాని ఆయనతో సమానంగా నడవలేకపోయారు. పరుగెత్తారు. మంచం ఇంకా దిగని యువకులు మరి నిద్రపట్టని ముసలాళ్లూ అది చూస్తూ వినోదం అనుభవిస్తున్నారు. పిల్లలలా అంటున్నారని కెప్టెన్ రావుగారు ఉడుక్కోటంలేదు. పైగా 70 ఏళ్ల తనకు ఒక మెప్పుగా భావించి మనసులో మురిసిపడి, ఇంకా విసురుగా ఠంచన్‌గా అడుగేస్తున్నారు. అలసిపోయిన పిల్లలు వెనకబడిపోయారు. గుడిసెలు దాటి చేలవిూదుగా చకచకా నడిచిపోతున్నారు. కెప్టెన్ రావుగారు తన బంగాళా వైపుకి.

దారిలో శ్మశానం వుంది. దానిని సమీపిస్తూంటే ప్రక్క సందులోంచి శవం ఊరేగింపు ఒకటి వస్తూంది. బాండు బాగా మోగుతూంది. కెప్టెన్ రావుగారు మిలిటరీ కవాతులో నడుస్తూంటే బాండ్ వాళ్లు కూడా మిలిటరీవాద్యం వాయించపోగారు. ఆబాండ్ వాద్యం విని రావుగారు మరీ మిలిటరీ ఠీవితో నడిచారు. అది చూసి శవం మోసే నలుగురు అనుకోకుండానే 'లెఫ్ట్...రైట్...లెఫ్ట్...రైట్' వాద్యానికి అనువుగా తామూ చకచకా ఠంచనుగా అడుగువెయ్యడం మొదలెట్టారు. ఊరేగింపులోని జనం దుఃఖం మరిచిపోయి వినోదంగా చూస్తున్నారు.

కెప్టెన్‌రావుగారుగారికి తన మిలిటరీ జీవిత గత స్మృతులెన్నో మెదడులో రేగి నట్టున్నాయి—కవాతు నడకలోనే ఏక ధ్యానం చిత్తగించారు—తను మిలిటరీలో వున్న రోజుల్లో, వేరు వేరు సందర్భాలలో, ఈ మిలిటరీ బాండ్ వాద్యానికి వెంట నడిచేరు. మిలిటరీకాంపులో ట్రైనింగ్ అవుతున్నప్పుడు, తనకు కమీషను ఇవ్వబడినప్పుడు, ఉన్నత సైనికనాయకుల సందర్శనాలప్పుడు, స్వాతంత్ర్య రిపబ్లిక్ దినోత్సవాలప్పుడు మిలిటరీనాయకుల అంత్యక్రియలసమయంలో — ఇలా ఎన్నెన్నో పెరేడ్లు జరిగాయి-వాటి అన్నిటిలోనూ తను పాల్గొన్నాడు.

సైనిక అంత్యక్రియల పెరేడ్‌మాత్రం ఆయన హృదయంలో విశేషస్థానం ఆక్రమించుకుంది. అనాధగా అజ్ఞాతగా చచ్చి కుళ్లి నశించిపోయిన సైనికులు ఎందరో ఉన్నారు. చచ్చినవానికి శ్రద్ధతో, గౌరవంతో, విందులో, పొంపులో అంత్యక్రియలు జరగడంకంటె ఆత్మశాంతి జీవితసార్థకం మరేముంది, అనుకుంటారు కెప్టెన్‌రావుగారు. అందుకనే— 'కుల మత విభేదాలు లేకుండా చచ్చిన వారందరికీ బాండ్, బాజాభజంత్రీలు, భజనలు పాటలూ పూలూ దండలుతో పదిమందీ చేరి పండుగలా ఊరేగింపుతో స్మశానానికి తీసుకువెళ్లి అంత్యక్రియలు జరిపించాలి' అని బల్లగుద్ది వాదించేవారు రావుగారు— తను సర్వీసులోవున్న రోజుల్లో క్లబ్బు విూటింగుల్లో తను చచ్చిపోయిన తరువాత తనకు అటువంటి ఫక్కీనే అంత్యక్రియలు జరిపించాలి అని తన విల్లులో వ్రాసి దానికయే ఖర్చుకు ధారాళంగా

శవం కేటాయించారు!

ఆశవం ఊరేగింపు తన ముందునుంచి సాగిపోతూంటే ఠీవిగా టంచన్‌గా నిలుచుని సలాంపెట్టారు కెప్టెన్‌రావుగారు. అంతవరకూ వినోదంగా చూసిన ఆజనం ఆయనకు నమస్కారాలు చేశారు. కెప్టెన్‌గారిపట్ల గౌరవభక్తులతో వారి కళ్లు చెమ్మగిల్లాయి. శవం దాటి వెళ్లిపోయిన మరో నిమిషంవరకూ దానివైపే చూస్తూ నిలుచుండిపోయారు, పరధ్యానంలో గత స్మృతుల్లో. ఆ స్మృతుల ఉద్రేకంలో తెలివితెచ్చుకొని శక్...శక్, శక్...శక్...' అని బూట్లు తొక్కుతూ ముందుకు సాగిపోయారు.

ప్రతి ఉదయం ఇది కెప్టెన్ రావుగారి జీవితంలో మొదటిదీ ముఖ్యమయినదీ అయిన కార్యం. చీకటితోటే లేచి పైజామా కమీజాతోటే మిలిటరీ బటాటు హాట్ వేసుకుని తుపాకిలా చేతికర్ర అదిమిపట్టుకుని తన బంగాళానుంచి పొలం చివరకీ, ఆ చివరినుంచి తిరిగి తన బంగాళావైపుకి ఒకమైలుదూరం, కాలువగట్టున కవాతునడకలో 'మార్నింగ్ వాక్' చేస్తూంటారు. ఏళ్లువచ్చిన వృద్ధు అని చాటేది ఆయన నెరిసిన జుట్టు మాత్రమే. కళ్లలో కాంతి, కాళ్లలో చక చక, వంటిలో విసురు; మాటలో పటుత్వం— ముమ్మూర్తులా మిలిటరీ మూర్తి ఇంకా, కెప్టెన్‌రావుగారు. వారి 'మార్నింగ్ వాక్' ఆ పొలం వారికి పరిచితమయినదే, కాని ఎవరికీ వారిని ఆపి అడిగే సాహసంలేదు. మిలిటరీ కవాతులో ఆపడాలు ఆగడాలు ఉండవుకదా— కమాండరు ఆజ్ఞకు తప్ప!

పొలం ఓ చివర. కెప్టెన్ రావుగారి బంగళా మరోచివర. కాలువగట్టు వెంబడే వున్నాయి. పొలం గుడిసెలకీ రావుగారి బంగాళాకీ మధ్య ఒక ఫర్లాంగువరకూ ఇళ్లులేవు; చేలూచెట్లు మాత్రమే. ఆ గుడిసెలు ఆఖరయినచోట ఒక చిన్న 'మిలిటరీ హోటేలు' వుంది. దాన్ని ఎప్పుడో ముప్ఫయిఏళ్ల క్రితం మిలిటరీలో రిటైరయిన ఒక వంటవాడు పెట్టాడు, ఆ పొలంలో స్థిరపడిపోయి. అతను పోయిన తరువాత కూడా అతని కొడుకు కామయ్య, నడుపుతున్నాడు దాన్ని. మంచి పాక; శుభ్రంగానే వుంటుంది. పదార్థాలు కూడా రుచిగా శుభ్రంగా, చవకగా వుంటాయి. అమలాపురం నుంచి రాజమండ్రి వరకూ వెళ్లే దారి పడవలు ఆ పొలందగ్గర ఆగుతాయి అరగంటసేపు వెళ్లేప్పుడు వచ్చేప్పుడు, సరుకుల ఎగుమతులు దిగుమతులకి. అప్పుడు మంచి గిరాకీ వుంటుంది హోటలుకి. అప్పుడే వచ్చేలాభం కాస్తాను. అందుచేత చీకటితోటే మాత్రం జనం ఆట్టేమంది ఉండరు, బల్లలూ బెంచీలు రాత్రిపూట కడిగేస్తాడు కనుక పొద్దున్నకి ఆరి శుభ్రంగా వుంటాయి. అప్పుడే టీ తయారుచేస్తాడు; క్రితం సాయంత్రం అమలాపురం బేకరీ నుంచి వచ్చిన రొట్టెలు అద్దాలపెట్టెలో పేరుస్తాడు. దేముడికి దీపంపెట్టి అగరువత్తులు వెలిగించి లెంపలేసుకుని దండంపెట్టి వ్యాపారం ప్రారంభిస్తాడు కామయ్య. అతనికి రోజూ బోణీ కెప్టెన్ రావుగారు!

ఆ సమయానికి తన 'మార్నింగ్ వాక్' ముగింపు ఘట్టంలో ఆ హోటలులో కూర్చుంటారు రావుగారు. హాట్ బల్లమీద పెట్టి చేతి కర్రమీద గడ్డం ఆన్చి, తల కొంచం వంచి కళ్లజోడు పై అద్దాల లోంచి ఒక అర్ధరుమాపు కామయ్యమీద ప్రసరిస్తారు. సలాంకొట్టి 'ఫష్టుక్లాస్' టీ ఒకకప్పు తయారుచేసి వారి ముందు పెడతాడు కామయ్య, బట్లరుకున్న వినయ విధేయతలు ఒలకపోస్తూ—తన తండ్రి ద్వారా సంక్రమించిన మిలిటరీ వారసత్వం. మారుమాట ప్రక్కచూపులు లేకుండా, తామువేసిన కవాతు శ్రమకి పరిహార పానీయంలా తన్మయత్వం, తృప్తితో తాపీగా ఆ కప్పు టీ ఆరగిస్తారు కెప్టెన్ రావుగారు.

ఆనాడు అలా ఆ కప్పు పెదిమల ముందర పెట్టుకుని త్రాగబోతూంటే బల్లక్రింద బూటుకాలికి ఏదో అడ్డుపడినట్లయింది. గోనెసంచియో పడకచుట్టో అనుకుని బూటుకాలితో నెట్టెయ్యబోయారు రావుగారు. త్రోసినా కదిలినట్లు లేదు అది. తను కాలువ గట్టున నడుస్తూంటే దారిలో రాయోరప్పో వుంటే ఫెడీలున బూటుకాలితో ఒక్కతన్ను తన్నేవారు—అది రోడ్డు ప్రక్కకి దొర్లి పడేట్లు! అది స్మరణకి వచ్చిందేమో— ఒక్కతన్ను తన్నారు, 'కుంయ్...కుంయ్' మంటూ పట్టరానిబాధతో బొబ్బపెట్టింది బల్లక్రింద చిన్న కుక్క ఒకటి. 'అరే' అని త్రుళ్లిపడి బల్ల క్రిందికి వంగి చూడబోయారు. ఆ తొందరలో చేతిలోని టీ కప్పు బల్లమీద పడిపోయింది. అందులోని వేడి టీ మీదకి ఒలికిందేమో మళ్లీ 'కుంయ్...కుంయ్' మంది కుక్క. కెప్టెను రావుగారికి ఒళ్లు జలదరించింది. 'అరెరే' అంటూ లేచి నుంచోబోయారు. బల్లకీ బెంచీకీ మధ్య ఆట్టే ఎడంలేదేమో— బల్లముందుకి ఒరిగిపోయింది; బెంచి వెనక్కి పడిపోయింది. రెంటికీ మధ్య నిలువచోటు లేక క్రిందపడబోతూ వేలాడిన చేయి ఆని ఆపుకోబోయారు. ఆ దెబ్బ తనమీద బలంగా పడినట్లుంది, మళ్లీ 'కుంయ్... కుంయ్' మంది కుక్క. జుగుప్స కలిగింది రావుగారికి. వెంటనే లోపలనుంచి, టీ చేస్తూన్న కామయ్య పరుగెత్తి వచ్చి రావుగారిని లేవనెత్తాడు, ఆయన బరువుకి క్రిందకు పడబోతూ తప్పించుకుని. రావుగారులేచి బట్టలు దులుపుకుని సర్దుకున్నారు. కళ్లజోడు సవరించుకుని తీక్షణంగా చూశారు ఆచిన్ని కుక్కవైపు. తనని, కెప్టెన్‌ని భారీ 'మనిషి'ని క్రింద పడేసినకుక్క—'మృగం' వైపు చూశారు ఆశ్చర్యంగా!

ఆ చిన్న కుక్క ఎంతో దీనంతో, నిరపరాధి అయినట్లు, నోరులేని దీనురాలయినట్లు అమాయకంగా అసహాయంగా రావుగారికేసి చూసింది వణుకుతూ. ప్రశ్నార్థకంగా కామయ్య వైపు చూశారు రావుగారు. సమాధానంగా తనకేమీ తెలియదన్నట్లు తల అడ్డంగా ఊపి, కామయ్య, 'ఎక్కడో దెబ్బతిని రాత్రి ఎప్పుడో బల్ల క్రిందికి చేరుకున్నట్లుంది, సార్' వంజాయిషీ ఇచ్చుకున్నట్టు — కెప్టెన్‌గారు ఏ కోపంలో ఎవరిని ఏం చేస్తారో అన్న భయం కళ్లలో కక్కుతూ, అన్నాడు. కళ్లు మూసుకుని వేళ్లతో నుదురు ఒకసారి మర్దనా చేసుకున్నారు రావుగారు — 'కుక్క పిల్ల వల్ల తనకు పతనం కలిగిందా, తన వల్ల కుక్కపిల్లకి యాతన కలిగిందా' అన్న జిజ్ఞాసతో. ఒక సమాధానానికి వచ్చినట్లుగా గట్టిగా ఊపిరి పీల్చి విడిచారు.

వంగుని ఆ కుక్కపిల్లని ముట్టు

అన్నారు. మళ్ళీ కొడతారేమో అన్న భయం కలిగినట్లు 'కూ...కూ...' అని మూలిగింది కుక్క. దీని భావం గ్రహించి నట్లు 'చ్చు...చ్' అంటూ దాన్ని బుజ్జగించి వళ్ళు నిమిరారు. నమ్మకం కలిగినట్లు నాలిక చప్పరిస్తూ తోకాడించింది అది. దానివళ్ళు అన్నిచోట్ల నెమ్మదిగా నొక్కడం ప్రారంభించారు. గాయం ఎక్కడ తగిలిందో పరీక్షిస్తున్నట్లు. మోకాలి దగ్గర నొక్కేసరికి గభీలున 'కుయ్' మంది వళ్ళంతా వణికించుకుని. గ్రహించారు రావుగారు. ఎవరో కాలుమీద కొట్టినట్లున్నారు. ఇది చూస్తున్న కామయ్య పొకమూరులోంచి ఒక ఆకు పొట్లం తీసి రావుగారికి అందిచ్చాడు. అందులోని లేపనంతో కుక్క కాలు నెమ్మదిగా మర్దనా చేసి తన చేతి రుమాలు వేడినీళ్ళలో తడిపి దాని కాలుకి కట్టుకట్టారు రావుగారు. కొంచం రొట్టె, పాలు కామయ్య చేత తెప్పించి దానికి పెట్టారు. అది ఆరగించి కొంచెం తేరుకుంది. కుక్క, కృతజ్ఞతతో రావుగారికేసి చూస్తూ తోక ఆడించింది. తృప్తిగా నిట్టూర్పు విడిచారు రావుగారు.

మళ్ళీ ఆలోచనలో పడ్డారు. దాన్ని అక్కడ వదిలేస్తే ఎలా? ఇంకో వారం పదిరోజులు కట్టుకట్టి చికిత్స చేస్తేనే గాని అది పూర్తిగా కోలుకోలేదు. కామయ్యకి వదిలేస్తే తను వెళ్ళిపోయిన తరువాత తరిమి తోలెయ్యవచ్చు. పోనీ తన బంగళాకి తీసుకుపోదామనుకున్నారు ... 'అహఁహఁ...వద్దు ... వద్దు' అనుకున్నారు మరుక్షణంలో. తన బంగళాలో ఒక మంచి జాతి, అందమయిన, పరువమయిన అల్సేషియన్ కుక్క వుంది; మగది. దాన్ని చాలా గారాబంగా, దర్జాగా సంబరంగా పెంచుతున్నారు. మరి ఇది—ఏ జాతిదో, ఎక్కడిదో, ఎవరిదో, అసహ్యంగా పుసులుకట్టి, పీలగా, బక్కగా వుంది; ఆడది. రెంటిని తనయింట చేరుస్తే భండాలం అవుతుంది. ఎంత భూతదయ వున్నా హద్దులూ అంతస్థులూ వుండాలనుకున్నారు. ఆ కుక్కని తన యింటికి తీసుకువెళ్ళకూడదని నిశ్చయించుకున్నారు. మరి?

కామయ్యని పిలిచి అన్నారు: 'చూడు,

మనుషులా ...

కామయ్యా! దీన్ని నీదగ్గరే వుంచుకో. రోజూ రొట్టె పాలూ ఇస్తూ పెంచు: మందూ మాకులూ నయం అయేవరకూ వేస్తూ. దాని తిండిఖర్చుకి వారం వారం నీకు డబ్బిస్తా. నయం అయిన తరువాత నీ హోటలుకి కాపలా కాస్తుంది ... ఎప్పుడయినా అదంతట అదే లేచిపోతే మాట్లాడకూరుకో. నీ అంతట నువ్వు మాత్రం తరిమితోలెయ్యకు...ఏమంటావు?' ఇందులో తనకేం నష్టం కష్టం లేదనుకున్నాడు కామయ్య. 'ఎస్సార్!' అన్నాడు. 'అయితే మధ్యాహ్నం హోటలు మూసిన తరువాత నా బంగళాకి రా. మందూ మాదీ ఇస్తాను. డబ్బుకూడా ఇస్తాను' అన్నారు రావుగారు. అంతకుముందు కెప్టెన్ రావుగారి బంగళా సంగతి వినడమేకాని చూడలేదు, తను. తనతండ్రి మిలిటరీలో వున్నపుడు మిలిటరీ ఆఫీసర్ల జీవితం, ఇల్లూ ఎలా వుంటుందో గమనించాడు: 'బోయి'కి, బట్లరుకి మంచి తిండి సరదా వస్తువులూ తరుచు బాగా దొరుకుతూంటాయి. తనకీ ఎన్నో తెచ్చిపెట్టేవాడు తండ్రి. సంబరంతో 'అలాగే వస్తా సార్' అన్నాడు కామయ్య.

కెప్టెన్ రావుగారు లేచారు. ముందుకు సాగుతూ ఒకసారి కుక్కకేసి చూశారు. అది తన కృతజ్ఞత వెల్లడిస్తూ తలెత్తి చూసి తోక ఆడిస్తూ 'టా...టా' చెప్పింది! పొట్ట ఉబ్బరించి 'హహ్హహ్హ' అని నవ్వుతూ 'జిల్లీ...టా...టా' అన్నారు దానికి నామకరణంచేసి చెయ్యి ఆడిస్తూ రావుగారు. వెనుకనుంచి చెయ్యి ఆడిస్తూ ముందుకు అడుగువేస్తూ మళ్ళీ కవాతులో సాగిపోయారు. కామయ్య, జిల్లీ వారికేసే చూస్తూ ఉండిపోయారు—ఆనాటి విచిత్ర సంఘటనకి విస్తుపోతున్నట్లుగా!

*   •   •

మధ్యాహ్నం మామూలు ప్రకారం ఓ గంటసేపు హోటలుమూసి కెప్టెన్ రావుగారి యింటివైపు బయలుదేరాడు కామయ్య. కుక్కకి మందు, డబ్బుమీది శ్రద్ధకంటే కెప్టెన్ రావుగారి బంగళా బ్రతుకుతెరువూ చూద్దామనే ఆత్రం ఎక్కువగా వుంది అతనిలో. మలుపు మళ్ళడంతోటే ఎదుట కనిపిస్తుంది, రావుగారి బంగళా. పెద్ద బంగళా ఏమీకాదు. కాని అందంగా, రంగు రంగుల పెయింట్‌తో ముచ్చటగానే వుంది. కొత్త ఫక్కీని కట్టినది అది. ఒక చిన్న ఉద్యానం మధ్యగా వుంది. పూల వాసనలు ఘుమ ఘుమ లాడుతున్నాయి. ముక్కునిండుగా పీల్చుకున్నాడు కామయ్య. పొద్దుతిరుగుడు పూలు విచ్చి తనవైపు తిరిగి గాలికి క్రిందికీమీదికీ ఆడుతూ తనకు ఆహ్వానం చెప్పినట్లయింది అతనికి. చెట్లమీది పళ్ళు నోరూరించాయి. తోటమధ్యన పెద్ద కుండీవుంది. దాని నీళ్ళలో ఒకసారి తొంగిచూశాడు. 'నువ్వెవరవు?... ఎందుకొచ్చావు?' అని నిలదీసినట్లయింది ఆ నీటిలోంచి ఎవరో. తననీడకే జడిసినట్లుగా వెనక్కి వచ్చాడు కామయ్య. బంగళా మెట్లవైపు నడిచాడు. 'బ్భొంయ్యా... బ్భొఁయ్' మని గర్జించింది ఎదుటనుంచి కెప్టెను రావుగారి కుక్క పులి—'టైగర్'—'ఏమైనా చెడ్డపని చేశావంటే చంపేస్తా జాగ్రత్త' అని హెచ్చరించి నట్టుగా. ఆ గర్జనకే అతని గుండె ఆగిపోయినట్లయింది. మనసుని పరిశీలించుకుంటూన్నట్లుగా గుండెమీద చెయ్యివేసుకుని నిలుచుండి పోయాడు. టైగర్ మొరుగు విని తుడుస్తూన్న తుపాకితో బైటికి వచ్చారు రావుగారు. చట్టున ఒకడుగు వెనక్కేసి నిలుచున్నాడు కామయ్య తనని కాలుస్తారేమో అని భయపడినట్లుగా. 'రావోయి, కామయ్యా' అని ఆప్యాయంతో అన్న రావుగారి పిలుపువిని, కొలుకుని, జంకుతూ టైగర్ ప్రక్కనుంచి రావుగారి దగ్గరికి వచ్చాడు. టైగర్‌ని నిమురుతూ 'ఏం చెయ్యదులే' అన్నారు రావుగారు. ధైర్యంగా టైగర్‌కేసి చూశాడు కామయ్య. పరిగ్రహించినట్లుగా తలాడించి ప్రక్కగా వెళ్ళింది టైగర్ ఇక తన పని అయినట్లు.

'డబ్బిస్తా, తీసుకో' అంటూ లోపలికి నడిచారు రావుగారు. వెనుకనే నడిచాడు కామయ్య. తన గదిలోని ఇనప్పెట్టె తెరిచారు రావుగారు. దొంతర్లు దొంతర్లుగా ఉన్నాయి నోట్లకట్టలు అందులో. చట్టున వెనుతిరిగి చూశారు, రావుగారు. ఎదుటనే నుంచుని చూస్తున్నాడు ఇనప్పెట్టెలోకి కామయ్య. వెంటనే ఇనప్పెట్టె మూసేసేరు రావుగారు ఒక్క

క్షణం ఇటుతిరికి కళ్ళు మూసుకుని వేళ్ళతో నుదురు మర్దించుకున్నారు. 'ఇదంతా కామయ్య కళ్ళ ఎదుట ఎందుకు పెట్టాను' అని తర్కించుకున్నట్లుగా. వెంటనే కుదురుకున్నారు తన పిరికితనానికి తనవే పరిహసించు కుంటున్నట్లుగా నవ్వారు. నిన్ను అనుమానించటం లేదోయి అని హామీ యిచ్చినట్లుగా కామయ్య కేసి చూసి చిరునవ్వు నవ్వి అతని ఎదుటనే మళ్ళీ ఇనప్పెట్టె తెరిచారు. ఒక నోట్ల కట్ట తీసి కామయ్యకేసి తిరిగారు. అతను నిశ్చలంగానే నిలబడి వున్నాడు. ఒక ఐదు రూపాయల నోటు తీసి అతని కిచ్చి ఇనప్పెట్టె మూసేశారు. అలమారు తెరిచి ఒక మందు డబ్బా, కొంచెం గాజుగుడ్డ, దూది తీసి కాగితం సంచిలో పెట్టి కామయ్య కిచ్చారు. అణకువతో అవి అందుకున్నాడు కామయ్య. తరువాత యిద్దరూ తోటలోకి వచ్చారు. చెట్లూ మొక్కలూ పరికించారు. తోట పెంపకం గురించి అడక్కుండానే కొన్నిసలహాలు చెప్పాడు కామయ్య, ముందు ఎందుకైనా అవసరమవుతాడు అన్న దూరదృష్టితో శ్రద్ధగా తల ఆడించారు రావుగారు. మరి కొంచెంసేపు ఈమాటా ఆమాటా ఆడి కామయ్యని పంపించేశారు.

ఆమరునాటి ఉదయం 'మార్నింగ్‌వాక్' ముగించుకుని యథాప్రకారం హోటలులో

మనుషులా ...

కూర్చున్నారు రావుగారు. 'టీ' త్రాగుతూ జిల్లీకేసి చూశారు అది బల్లక్రిందనే పడుకుంది. కాని బాగా తేరుకున్నట్లుంది. సంతోషంతో నాలిక తోక ఆడించింది రావుగారి కేసి చూస్తూ. జిల్లీగురించి నాలుగు మాటలాడి కామయ్యని మళ్ళీ మధ్యాహ్నం హోటలు మూసినప్పుడు — తన బంగళాకి రమ్మన్నారు వెళ్ళిపోతూంటే తోకతో 'టా...టా' చెప్పింది జిల్లీ. నవ్వుతూ 'జిల్లీ ... టా ... టా' అంటూ వెళ్ళిపోయారు రావుగారు.

మధ్యాహ్నం మళ్ళీ వెళ్ళాడు కామయ్య రావుగారి బంగళాకి. ఈసారి టైగర్ మొరగలేదు. దాని తల నిమురుతూ సరాసరి లోపలికి వెళ్ళాడు. ఈవిధంగా 2, 3 రోజుల కోసారి చొప్పున వెళ్ళివస్తున్నాడు, రావుగారి బంగళాకి కామయ్య. అతని చేత తన తుపాకి పిస్తోలు తుడిపించేవారు రావుగారు. ఈపని తనతండ్రిదగ్గర ఇదివరకే నేర్చుకున్నాడు కామయ్య. నేర్పుగా శ్రద్ధగా చేసేవాడు. మెచ్చుకునేవారు రావుగారు.

ఇలా 5, 6 వారాలు గడిచిపోయాయి. జిల్లీ బాగా తేరుకుంది. తిండి పట్టేచ్చిందేమో ఒళ్ళుచేసింది. ఒళ్ళు రావడంతో రంగూ రూపం వచ్చాయి. చెంగు చెంగున చలాకీగా గంతులేసి పరుగెత్తుతూంది దాన్ని అప్పుడప్పుడు రావుగారి బంగళాకి వెళ్ళేటప్పుడు తనతో తీసుకువెడుతూండేవాడు కామయ్య. కాని, కాంపౌండు బైట చెట్టుక్రింద దాన్ని వదిలేసి వెడుతూండేవాడు. ఎంత శ్రద్ధ చూపినా ఈ కుక్క పెళ్ళికూతురు తన ఇంట్లోకి రావడం రావుగారికి ఇష్టంలేదని కామయ్యకి తెలుసు. మిలిటరీ అధికారి కోసమూ తనకి బాగా తెలుసు. రావుగారు హోటలునుంచి వెళ్ళిపోతూన్నప్పుడయినా జిల్లీ ఆయన వెంట వెళ్ళబోతే కామయ్యని పిలిచి కట్టేయ్యమనేవారు రావుగారు. అంతవరకే జిల్లీమీద వారి శ్రద్ధ.

కెప్టెన్ రావుగారు సాయంత్రాలు తరుచు పక్కని వున్న చిన్నపట్నంలోకి వెళ్ళి తనకు కావలసిన సరుకులు తెచ్చుకుంటూంటారు. పాలానికి కొన్నిగజాల దూరంనుంచి వెడుతుంది బండిరోడ్డు పట్నానికి. పాలెంలోకి బళ్ళు రావు. అందుచేత పాలెందగ్గర రోడ్డుమీద బండిదిగి బంగళాకి నడిచివెళ్ళి పోతూంటారు. అప్పుడప్పుడు చీకటిపడినా చేతిటార్చిలైటు వెలుతురులో చులాగ్గా వచ్చేస్తూంటారు బంగళాకి. బూట్ల టక్‌టక్‌లు పిల్లల 'లెఫ్ట్...రైట్' పదం — కెప్టెను రావుగారిపోకడ ప్రకటిస్తాయి పాలెంలోని జనానికి. పాలెంలో ఆగకుండానే, వెనుతిరగకుండానే, నడి తగ్గించకుండానే వెళ్ళిపోతూవుంటారు కెప్టెన్ రావుగారు.

ఓ రోజున అలా — పట్నంనుంచి బంగళాకి తిరిగి వస్తున్నారు. పాలెందాటివచ్చారు. బంగళావైపు దారి పాతదే కనుక టార్చిలైటు వెయ్యకుండానే చరచర నడుస్తున్నారు. చీకట్లో బంగళా సమీపానికి వచ్చేసరికి ఏదో చప్పుడయినట్లయింది. ఆగి పరికించారు. లైటువేసి చూశారు. చెట్ల చీకటిలో ఆనూకి ఏమీ దొరకలేదు. ఊపిరి బిగపట్టి విన్నారు. గాలిచప్పుడు అనుకున్నారు. మరి రోజూ వున్నదేకదా, ఈగాలిచప్పుడు ఏమి టో భ్రమ అనుకున్నారు. ముందుకు సాగారు. నేలమీది ఎండుటాకుల్లో ఎవరో నడిచినట్లయింది. శంకించి ఆగారు. చప్పుడూ ఆగినట్లయింది. మళ్ళీ టార్చివేసి నలువైపులా చూశారు. ఏమీ తెలియలేదు.



ఏ జంతువయినా పోతున్నట్లుంది అనుకున్నారు. 'ఏమిటీ భయం?' అనుకున్నారు. 'అబ్బే భయంకాదు! కుశ్శంక. కుశ్శంక వుంటడం మంచిదే మంచీచెడూ ఆలోచించడమన్న మాట' అని తర్కించుకున్నారు. చరచరా బంగళావైపు నడిచారు.

తను ఇంట్లో లేనప్పుడు టైగర్‌ను గొలుసు తీసేసి కాంపౌండులో వదిలేస్తారు. కాంపౌండు గేటుమాత్రం తాళం వేస్తారు. గోడలు ఎత్తుకనుక కుక్కలు దాటలేవు. తను తిరిగివచ్చి గేటుతాళం తీస్తుంటే తన బూట్లచప్పుడు పసిగట్టి గేటు దగ్గరికి వస్తుంది టైగర్ గుర్రు పెడుతూ, 'ఇంత అలస్యం అయిందేం' అని ఆరాతీసినట్లు 'టైగర్...టైగర్. అథిటూ' తాళంతీసి లోపలికి వస్తారు. రావుగారు. అయన కాళ్లకి రాసుకుంటూ ఆయన్ని లోపలికి తీసుకువస్తుంది టైగర్ దానితో 'అంతా క్షేమమే' అనుకుంటూ బంగళాలో ప్రవేసిస్తారు.


మరి ఆరోజున గేటుదగ్గరికి వచ్చేసరికి అక్కడ టైగర్ జాడలేదు. 'టైగర్... టైగర్' అని కేక వేశారు...బదులు లేదు. ఈ సారి నిజంగానే వళ్లు అదిరింది కెప్టెన్ రావుగారికి. ఏదో అపసవ్యం పొడగట్టింది. దానితో మొండిధైర్యం వచ్చింది. ఆ మొండిధైర్యంతో చకచకా టార్చిలైటులో మెట్లెక్కి వసారాలోని లైటు స్విచ్ వేశారు లైటు వెలిగీ వెలగడంతో 'హాండ్సప్' అన్న ఉరుము వినిపించింది. టార్చి పడేసి చేతులెత్తి వెనుతిరిగి చూశారు.

చేత పిస్తోలు గురిపెట్టి పదిగజాల దూరములో మెట్లక్రింద నుంచున్నాడు కామయ్య! 'కామయ్యా' అని అరిచి స్తంభించి పోయారు కెప్టెను రావుగారు. పరిస్థితి గ్రహించేశారు. కామయ్య తన ఇంటి వ్యవహారం అంతా ఆకట్టాడు. తనే తన ఇనపెట్టెలోని సొత్తు అతనికి చూపించాడు. అతని చేతిలోని పిస్తోలు తనదే. దానితో నిలువునా చంపి పారేస్తే అతనిమీద ఏమిటి బుజావు? తన డబ్బు తీసుకుని తనని వదిలేటంతటి మూర్ఖుడవుతాడా కామయ్య. అనుకున్నారు టైగర్ కోసం కళ్లు పరుగెత్తాయి. మెట్లక్రింద మత్తులో పడివుంది టైగరు. దాని ప్రక్కనే సారాయికంపు కొడుతూ పడివున్నాయి మిలిటరీ హోటలులోని రొట్టెముక్కలు కొన్ని. టైగర్‌ని మత్తు పెట్టి ముందుగానే జాగ్రత్తపడ్డాడు మరి, కామయ్య.

'నీకేం కావాలి' అన్నాడు ధైర్యంగా కామయ్యకేసి అసహ్యంగా చూస్తూ. బదులు చెప్పకుండా తనవైపు వస్తున్నాడు కామయ్య పిస్తోలు గురిపెట్టి. ఆ దృశ్యం కెప్టెన్ రావుగారికి పరిచితమైనదే తనూ ఎన్నోసార్లు శత్రువుని ఇలా కాల్చేశారు యుద్ధ సమయాల్లో. అది ఆఖరిఘట్టం. అంతా క్షణాలలో గడిచిపోతుంది. ఇక్కడా ఇది అంతా క్షణాలలో గడిచిపోయింది. ఈ క్షణమో మరుక్షణమో పిస్తోలు గుండు తన గుండెలోంచి దూసుకు పోతుంది. ఏలాగూ చస్తాం కాబట్టి మీదికి ఉరుకుదామా అనుకుంటూండగానే ఎక్కడ నుంచి వచ్చిందో అమాంతం కామయ్యమీదికి ఉరికింది జిల్లీ. అనుకోని పరిస్థితికి అదిరిపడ్డాడు కామయ్య. జిల్లీ, చేతమీదికి ఉరకడంలో పిస్తోలు వెనుతిరిగి పేలి కామయ్య కంఠంలోంచి కపాలంలోకి దూసుకు పోయింది గుండు. తెగేసిన కొమ్మలా కూలిపోయాడు కామయ్య. గభీలున తలుపు తీసి లోపలికి పరుగెత్తి తుపాకి తీసుకొచ్చారు రావుగారు.

రక్తంతో తడిసిన వంటితో తోక ఆడిస్తూ వారి దగ్గరకి వచ్చింది జిల్లీ. ఆ రక్తం వంటితోనే దాన్ని వడిలోకి తీసుకున్నారు రావుగారు. ఈ సందడికి తెలివి వచ్చినట్లుంది, మూలుగుతూ లేచింది టైగర్. జిల్లీనిమాసి కళ్లు పెద్దవి చేసింది. వళ్లు గట్టిగా ఝూడించుకుని తోక ఆడిస్తూ దాన్ని సమీపించ బోయింది.

ఇది చూసేసరికి జుగుప్స కలిగింది రావుగారికి. వెంటనే తుపాకి ఎత్తిపెట్టి కాల్చి పారేశారు టైగర్‌ని! గుండుదెబ్బకి 'బొంయ్' మని కామయ్యమీదికి ఒరిగి పోయింది టైగర్ — అందమయిన మగకుక్క! మహారాజులా పెరిగిన జాతికుక్క! ప్రాణంమీదికి వచ్చినప్పుడు పనికిరాని పాడు కుక్క! కాళ్లని చుట్టుకుంది జిల్లీ — వీధికుక్క, జాతిలేనికుక్క, ప్రాణంపోసిన కుక్క!! తనకేసి ఓసారి చూసుకున్నారు; ఆ ముగ్గురికేసీ ఒకసారి చూశారు; గట్టిగా నిట్టూరుస్తూ అన్నారు కెప్టెన్ రావుగారు 'హుఁ! మనుషులూ, మృగాలూ!!'



వారఫలం

19-9-1969 శుక్రవారం మొదలు 25-9-1969 గురువారం వరకు

మేషం: వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగ ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

వృషభం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన మైన వార్తలను వింటారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

మిథునం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కర్కాటకం: వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. పోటీవారిలో మాటపట్టింపులు తగవు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారలు బగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

సింహం వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వారం ఆఖరులో ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— నూతన విషయాలను తెల్సుకొంటారు. పోటీవారితో మాట పట్టింపులు తగవు.

కన్య: ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాంఘిక కార్యక్రమాలకు మార్పులు వస్తాయి.

స్త్రీలకు— బంధువులకు సహాయం చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణంద్వారా కార్యసాధన చేయుగలరు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

వృశ్చికం: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు: వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మిత్రులకు సహాయంచేస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మకరం అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— దైవ కార్యాలు నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి.

కుంభం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అధిక వ్యయం జరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూలత పరిస్థితులు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.


మీనం: అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

—మహేష్



LPE-AIYARS. A. 192A TEL.



జరిగిన కథ

ముకుందం, సుందరం, ప్రకాశం, శకుంతల, శశి సుభద్రమ్మగారి సంతానం. పొలంమీద వచ్చే ఆదాయమూ, ముకుందం తెచ్చే కొద్దిపాటి జీతమూ వాళ్ళకి జీవనాధారం. విశ్వనాథంగారు ఆ కుటుంబానికి ఆప్తుడు. సుందరం తెలివైనవాడు. అతనికి మద్రాసువెళ్ళి 'బియ్యి' చదవాలని వుంటుంది. మొదట్లో కొంత వెనకాడినా ముకుందం అతని అభిలాషని తోసిపుచ్చలేకపోయాడు. సుందరాన్ని అందరూ కలిసి మద్రాసు పంపిస్తారు. చదువుమీద శ్రద్ధచూపని శకుంతల మనస్తత్వం గ్రహించి ఒక మంచి సంబంధంచూసి పెళ్ళి చేసేస్తారు. సుందరం చదువు పూర్తి చేసుకుని వస్తాడు. ముకుందానికి పెళ్ళి అవుతుంది. విశ్వనాథంగారు చనిపోవడంతో ఆయన కొడుకులు అప్పు తీర్చమని తొందరపెడతారు.

6

చెప్పుకోదగిన ఆస్తిపాస్తులు లేని సుందరం వాళ్ళదృష్టిలో పడటం కాస్త చిత్రంగానే జరిగింది. రమణి పినతండ్రి సుబ్బారావుగారు సుందరం పనిచేసే కంపెనీలోనే ఓ పెద్ద పనిలో వున్నారు. తనచేతిక్రింద పనిచేసే ఇంజనీరు, చాకులాంటి కుర్రాడు సుందరంమీద అనుకోకుండానే ఆయన దృష్టిపడి ఓ ప్రత్యేకమయిన అభిప్రాయం ఏర్పడిపోయింది— కులంగోత్రం అన్నీ అనుకూలంగానే వున్నాయి—ఆస్తి అంతగా లేకపోయినా పిల్లవాడు తెలివైనవాడు, చేతిలో విద్య వుంది, పైకిరాగల అవకాశాలున్నాయి— బుద్ధిమంతుడు—చూడటానికి బాగుంటాడు అనిపించి రమణి అన్నగార్లకి వుత్తరం వ్రాశాడు— తల్లికి కాస్త గునుపుగానే వున్నా పినతండ్రి మాట కాదనలేక పెళ్ళి రాయబారాలు జరిపించారు — పిల్ల వాడిని చూశాక రమణి స్పష్టంగా తన మనస్సు విప్పిచెప్పటంతో పెద్దలెవ్వరూ అభ్యంతరం చెప్పలేదు—

అయిదువేలు కట్నం, అత్తగారికి ఆడబడుచులకి లాంఛనాలు పెళ్ళికొడుక్కి ఖరీదైన సూట్లు రవ్వలవుంగరం అన్నీ ఇచ్చి అట్టహాసంగా, తండ్రి దర్జాకి కోరికకీ ఎలాంటి లోటురాకుండానే జరిపించాడు పెళ్ళి.

వాళ్ళు జరిపించబోయేవన్నీ ముందుగానే తెలుసు కనక 'మనంకూడ గొప్పగానే వెళ్ళాలి లేకపోతే బాగుండదు.' అనుకున్నారు సుభద్రమ్మగారు ముకుందం— సుందరం స్పష్టంగా తల్లికి వుత్తరం కూడ వ్రాశాడు. 'ఏ విషయంలోనూ ఆడపెళ్ళివారిముందు మనం తేలిపోకూడదు— ఇంత కట్నమూ పుచ్చుకునీకూడ డబ్బు మొహం చూసుకుని ఖర్చుకి వెనకాడారని ఎవ్వరూ, అనుకోకూడదు— అది ప్రత్యేకంగా నాకెంతో చిన్నతనంగా వుంటుంది.' అంటూ—రమణికి తల్లీ వాళ్ళూ పెట్టే బంగారం పదిహేను తులాలపైనే వుంటుంది —ఈ కాలంలో అంతకన్న ఎక్కువగా మరీ మెడ తిరగకుండా బంగారం పెట్టుకోటం ఫ్యాషనుకాదు. రవ్వల దుద్దులు కొంటే బాగుంటుంది అనే సుందరం సూచనని వాళ్ళూ అంగీకరించారు.

మద్రాసులోనే సుబ్బారావుగారికి తెలిసిన వాళ్ళద్వారా దుద్దులు, సుబ్బారావుగారి భార్య పిల్లలు ఎన్నికచేసిన పట్టుచీరలు తీసుకున్నాడు— అవన్నీ కలిపి మూడువేల పయినే అయింది — అవి కాకుండా చెల్లెళ్ళకీ తల్లికీ చీరలూ పెళ్ళికి కావలసిన మిగిలినబట్టలూ చాలాభాగం అక్కడే కొనేశాడు.

పెళ్ళికి నాలుగురోజులు ముందుగా శలవపెట్టి వచ్చిన సుందరం స్నానం భోజనం కానిచ్చి తీరుబడిగా పెట్టెతెరచి అన్నీ బయట చాపమీద పరిచాడు—పెళ్ళికూతురుకోసం కొన్న ఖరీదైన పట్టుచీరలు' ధగధగ మెరిసిపోతున్న వజ్రాల దుద్దులూ చూస్తూంటే యశోద మనస్సు కలుక్కు మన్నట్లయింది. అసూయ తేలు కొండిలా తలఎత్తి వుండివుండి పొడవటం మొదలుపెట్టింది — అందరూ ఉత్సాహంగా పెళ్ళి ముచ్చట్లు చెప్పుకుంటూంటే తనూ సంతోషంగా వాళ్ళలో కలవాలనే ఆసక్తి లేక పోయింది.

'వదినా నీకోసం ఇది తెచ్చాను.' అంటూ లేత నీలంరంగు వెంకటగిరి జరీ చీర సుందరం చూపించినప్పుడు, దాన్ని చేతిలోకి తీసుకుని. 'చాలా బాగుంది.' అని మాటవరసకి అందేకాని తనకి ఏమాత్రం తృప్తి కలగలేదు.

తన ముభావాల్ని ఇంట్లోవాళ్ళు ముఖ్యంగా భర్త వెంటనే పసిగట్టేస్తా

రేమోననే భయంతోచి, మొహంమీద లేని నవ్వు పులుముకుని అన్నీ చూస్తూ కూర్చుంది.

ఆ తరువాత కాస్త వివేకం తెచ్చుకుని ఆలోచిస్తే వాళ్ళు చేసినదాంట్లో సబబు లేకపోలేదు అనికూడ అనిపించేది—

తన పెళ్ళికి పదిహేనువందలు కట్నం ఇచ్చారు. అది ఇవ్వటానికే తండ్రికి నానా ఇబ్బందీ అయింది. ఇంక విధిలేకనూ, ఎలాగో అమ్మాయికి పెళ్ళిచేసి పంపించే మరో మార్గంలేకనూ ఆ మాత్రంఅయినా ఇచ్చాడు తండ్రి—అదితప్ప పైన లాంఛనాలూ బట్టలూ అంటూ ఒక్క పూతిక పుల్లఅయినా పెట్టలేదు—వచ్చిన వాళ్ళకేదో మర్యాదగా రెండుపూటల భోజనం పెట్టి సాగనంపాడు—ఏమాట కామాటే చెప్పుకోవాలి. మర్యాదలు సరిగ్గా జరగలేదు అవి ఇవ్వలేదు ఇవి పెట్టలేదు అంటూ అత్తగారుగాని ఆడబిడ్డలుగాని ఒక్కసారైనా అనలేదు— అదంతా ముకుందం చేసిన కట్టడే అని తరువాత తనకి తెలిసింది.

'ఆడపిల్ల కలవాళ్ళని ఏడిపించి వాళ్ళ దగ్గిర వున్నదంతా ఊడ్చి తెచ్చుకుంటేనే గాని మనకి తృప్తిగా వుండదా ఏమిటి— కట్నం ఇంత కావాలి అని మీరు లెక్కించి అడగనే వద్దు — వాళ్ళు సంతోషంగా ఏంత ఇస్తే అంతే.' అని ముందుగానే అతను తల్లితోటి సీతారామయ్యగారితోటి చెప్పారుట.

అప్పులు పాలైపోయి ఆడపిల్లవాళ్ళు చెయ్యక్కర్లేదు అని వాళ్ళకి సూచించినట్లు గానే తనూ ఆచరించాడు— తామిచ్చిన పదిహేను వందలలోనే పెళ్ళిఖర్చు అంతా వెళ్ళదీసుకున్నారు — మహావుంటే నాలుగు తులాలుంటుందేమో. రెండుపేటల సన్నటి గొలుసు. ఏవో మామూలివే రెండు పట్టుచీరలు తనకు తెచ్చారు.

సరే, ఈ పిల్లతెచ్చే కట్నంతోనే ఈ పిల్లకి ఏవో కొంటున్నారు అని సరిపెట్టుకొని అనుకుంది—ఆ సమాధానం మాత్రం అట్టేసేపు నిలిచేది కాదు. ఎక్కడికక్కడే. తనకి ఏదో వెలితి జరిగినట్లు అనిపిస్తూండేది—

తన పెళ్ళినాటికి ఎవ్వరికీ వేడుకలూ ఆర్భాటాలూ అక్కర్లేక పోయాయి — తనని గృహప్రవేశానికి తీసుకు వచ్చినప్పుడు వూళ్ళో పదిమందినీ పిలిచి భోజనాలూ అవీ అంటూ ఏమీ హడావిడి చెయ్యలేదు—పెళ్ళికివచ్చిన బంధువులైనా అటు నుంచి అటే వెళ్ళిపోయారు — అసలు ఇంట్లో సందడేలేదు —మరిప్పుడు తమ్ముడిపెళ్ళికి అన్నీ సరదాలే కావలసి వచ్చాయి.

కోడల్ని తీసుకువచ్చిన మర్నాడు అట్టహాసంగా వూరందరినీ భోజనానికి పిలిచారు. 'అమాత్రం దర్జాగా అయినా ఖర్చు చెయ్యకపోతే ఆడ పెళ్ళివారికి మనం మరీ లోకువ అయిపోతాం.' అని సుందరమే ఆ ఏర్పాట్లన్నీ కావాలన్నాడుట.

పెళ్ళికూతురితో వచ్చినవాళ్ళకి విలువైన బట్టలు పెట్టారు—'వాళ్ళు ఇచ్చిన కట్నంలోదే' అంటూ. ఇలా ఒకటీ ఒకటీ ఖర్చు పెంచుకుపోయేసరికి ఆ డబ్బుఅంతా అయిపోవటమే కాకుండా పైన ఎనిమిది వందల రూపాయల అప్పు తేలిందిట — అత్తగారు భర్త మధ్యాహ్నం అనుకుంటూంటే వింది తను — తన విషయంలో ఏమీ వద్దు అనుకున్న మనిషి తమ్ముడి విషయం వచ్చేసరికి తల్లి తమ్ముడూ చెప్పినవాటి కన్నింటికీ 'వూ' అంటూ లెఖ్ఖ జమాలేకుండా ఖర్చుచేసేసి చివరికి ఎనిమిది వందలుదాకా బాకీలు వుండిపోయాయి అంటూ చల్లగా [illegible] పెట్టాడు భర్త — అదివిన్న అత్తగారికి కూడ చీమ కుట్టినట్లయినా అనిపింత



లేదు, 'అవుతుందిమరి—శుభకార్యం అన్నాక అన్నీ మనం అనుకున్నంతలోనే జరుపుకోటం సాధ్యం కాదు—వాళ్లు అంత దర్జాగా చేసి నందుకు మనం ఈమాత్రమైనా చెయ్యక పోతే అసలు బాగుండదు' అంటూ వాళ్ల గొప్పలన్నీ మళ్లీ కొడుకుదగ్గర ఏకరువు పెట్టింది.

'కోడలికి గాద్రెజ్ బీరువా మంచాలు ఇంకాబోలెడు సామాను అవికొని సారెంతా సిద్ధంగా వుంచారు. వియ్యపురాలు అన్నీ చూపించింది నాకు— మద్రాసులో ఇల్లు కుదరగానే ఏకంగా అక్కడికి పంపించమం టారా ముందు మీవూరు పంపించమంటారా అని అడిగింది—మళ్లీ ఇక్కడికీ అక్కడికీ ఎందుకు ఏకంగా మద్రాసే పంపించేయండి అని చెప్పాను' అంది.

'అల్లాగా బాగుంది—అయినా ఇంకెంత ఓ నెల్లాళ్లల్లో ఇల్లు చూసుకుని సంసా రం అదీ పెట్టుకుంటాడు.' అన్నాడు సంబరంగా—ఆ సంతోషంలో అప్పు విష యం ఆయన పూర్తిగా మరిచేపోయినట్లు న్నారు.

'ఒకవేళ గుర్తువున్నా అంతబాధ అని పించదేమో — ఆయనకి ఎంత సేపూ తమ్ముళ్లవీ చెల్లాయిలవీ అదృష్టాలుచూసి మురిసిపోవటంతోనూ, అవకాశంవస్తే పది మందికీ గొప్పగా చెప్పుకోవటంతోనూ సరి పోతుంది—వాళ్లకోసం తనుపడే ఇబ్బందుల్ని లెక్కకూడ చెయ్యరు' అనుకుంది యశోద.

ఆశలూ అనుభవాలూ

'హు...పడక కుదరక విసుగ్గాలేచి కూర్చుంది—ఓ క్షణం తరువాత లేచివెళ్లి కూజాలో నీళ్లు కంచుగ్లాసులో ఒంపు కుని తాగింది—గ్లాసు మళ్లీ కూజామీద పెట్టబోతుంటే చెయ్యిజారి క్రిందపడి పోయింది ఖంగున చప్పుడు చేసుకుంటూ— 'మనస్సు తిక్కగావుంటే పనులన్నీ ఇలాగే అవుతాయి.' అనుకుంటూ దాన్నితీసి మళ్లీ యథాస్థానంలో పెట్టింది.

'టయిమెంతయింది— ఇప్పటిదాకా నిద్ర మానుకుని కూర్చోకపోతే ఆస్టర్‌రూమూ అవీ రేపు సర్దుకోకూడదూ?' మెళుకువ వచ్చేసిన ముకుందం బద్ధకంగా ఇటు తిరుగుతూ అన్నారు.

'పదకొండవుతోంది—పనులన్నీ ఇందా కనే అయిపోయాయిలెండి—ఏమిటో నిద్ర పట్టలేదు — మంచినీళ్లు త్రాగబోయి మీకూ నిద్రా భంగంచేశాను.' అంది యశోద మంచంమీద కూర్చుంటూ.

'చిత్రంగానే వుందే' ముకుందం నిద్ర మత్తు పూర్తిగా వదిలిపోయింది. తీరిగ్గా భార్యతో ముచ్చట్లు పెట్టుకుని కూర్చో వాలనిపించింది. 'ఒక్కలా బొంగరంలా తిరుగుతున్నావు నీకు విశ్రాంతి అఖ్కర్లేదా' అని మొన్నఅడిగితే ఏమన్నావు—ఈ హడావిడి అయి పోనివ్వండి, ఓ రోజంతా లేవకుండా పడుకుని నిద్రపోతాను అన్నావు — మరి ఇవాళ పవని లకపోయినా నిద్దరావటం లేదేమిటిచెప్మా— అంతా వెళ్లిపోయారు, ఇల్లంతా బావురుమంటోంది అని బెంగ పెట్టుకున్నావా.'

'ఏంకాదు—ఏదో ఆలోచిస్తుంటే నిద్ర పట్టలేదు' అనాలోచితంగానే గబుక్కున అనేసింది యశోద.

'ఆలోచనలా—ఓ—నాకు తెలిసిపోయింది— చెప్పనా నువ్వు దేనిగురించి ఆలోచిస్తు న్నావు.'

'ఊ—చెప్పండి చూద్దాం.'

'ఇందాకా అమ్మ అన్నమాటలు విని వుంటావు. అదే ఆలోచిస్తున్నావు' ఉలిక్కి పడింది యశోద — 'ఎంత జాగ్రత్తగా వున్నా ఈయన అంతా గ్రహించేసుకున్నా రన్నమాట—నా మనస్సులో మెదులుతున్న వూహలుకూడ అలా అద్దంలో కనిపించి నట్లు తెలిసిపోయివుంటాయి ... అవసరం అయితే త్యాగాలుచేస్తాను మన బరువు బాధ్యతలు తీర్చుకునే సందర్భంలో ఇబ్బం దులు వచ్చినా లెఖ్కచెయ్యను అంటూ అవాళ గొప్పగా మాటలు చెప్పావుగా...మరి ఈ కాస్తకే వోర్వలేకపోతున్నావా అని అడుగుతున్నారేమో' అనుకుంటూ అతని మొహం వంక చూడటానికే జంకుతున్న దానిలా తల వాల్చుకుంది.


'ఏం—అదేకదూ.'

అబ్బ చి వా ట్లు పెట్టబోయేమురిదు కూడ ఎంత మెత్తగా మాట్లాడగలడు అనుకుంటూ 'అత్తయ్య ఏం చెప్పారో నేను వినలేదు' అంది బింకంగా.

'ఎంతయినా గడుసుదానివిలే—ఆమాటలు నా నోటితోనే చెప్పించాలని—అమ్మేమందో తెలుసా—యశోద ఎంతో ఎన్నదగినమనిషి ఇంత అనువర్తనగావుండే కోడళ్లు ఎక్కడో నూటికీకోటికీ ఒక్కరుంటారు— ఇదంతా నా అదృష్టం—ఒక్క నిముషం అయినా విశ్రాంతి అనేది లేకపోయినా ఎక్కడా విసుగు అనేది లేకుండా పనులన్నీ చక్కబెట్టు కుంటూంటే మనవాళ్లంతా కూడా ఎంతో మురిసిపోయారు. అంటూ నిన్ను తెగపొగిడేసింది...ఆ...అన్నీ నువ్వు వినే వుంటావులే' యశోద చేతిగాజులు సవ రిస్తూ చెప్తూన్నవాడల్లా సంతోషంగా చెయ్యిపట్టుకుని దగ్గరికి లాక్కున్నాడు.


'సాయంకాలం అత్తగారూ భర్తా మళ్లీ

స్ప్రూలు తయారు చేసే కంపెనీ వాళ్లదిరా ఆవిమానం!!





మీ తరుణ సౌందర్యాన్ని
ఎప్పుడూ వేరేక మార్దవంగా
వుంచుకోండి



పాండ్స్ వానిషింగ్ క్రీమ్‌తో

పాండ్స్ వానిషింగ్ క్రీములోగల ప్రత్యేక హ్యూమెక్టెంట్‌తో
మీ చర్మమందలి స్వాభావికతేమను వుంచుకోండి. పాండ్స్
వానిషింగ్ క్రీమ్ మీ చర్మాన్ని సుకుమారంగా మార్దవంగా నిత్య
యౌవనంగా వుంచి కాపాడుతుంది. దుమ్ము, వాతావరణాలనుండి కూడా
చర్మాన్ని రక్షిస్తుంది. అతి తేలికగా మంచులా వుండే వానిషింగ్
క్రీమ్ ఒక్కటే సమానంగా రాసుకోవచ్చు. లేకపోతే
పౌడరుకు పునాదిగా రాసుకొని పౌడర్ అద్దుకుంటే గంటలకొద్దీ
మీ సింగారము చెక్కుచెదరదు

పాండ్స్ వానిషింగ్ క్రీమ్ పౌడరుకు విశిష్టమైన పునాది.

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎలో స్థాపితము)

ఆశలూ అనుభవాలూ

ఖబుర్లు చెప్పుకుంటూ కూర్చోటం తను చూసింది— ఇంక పనేముంది మళ్ళీ చిన్న కోడలి గొప్పతే అనుకుంది అక్కసుగా— కాని ఆవిడచెప్పింది ఇదా'—యశోదకళ్ళలో నీళ్ళు తిరిగాయి—ఛ తనమనస్సు ఎంతో సంకుచితమైనదనీ, అర్థంలేని ఆలోచనలతో తలంతా వేడెక్కించేసుకుంటోందని, గుండెనిండా అసూయ పేరబెట్టుకుందని తెలియక వాళ్ళంతా తననిగురించి ఏవేవో మంచి అభిప్రాయాలు ఏర్పరచేసుకుని తెగ పొగడేస్తున్నారు — నిజంగా తన మనస్సులో మెదులుతున్న ఊహాలు ఒక్కసారైనా ఎవరి ముందయినా బయటపెట్టటం జరిగివుంటే—అమ్మో— తను మళ్ళీ తల ఎత్తి ఇంట్లోవాళ్ళమొహం చూడగలిగేదా...'

'వీళ్ళకేవో గొప్పగా జరిగాయని నువ్వేమయినా బాధపడతావేమో అనుకున్నాను— అలాంటి దేమీ లేకుండా నవ్వుతో తిరిగే నిన్నుచూసి నేనెంతో మురిసి పోతున్నాను— అక్షరాలా నా ఆశయాలకి తగిన అర్ధాంగివి దొరికావు నాకెంతో గర్వంగావుంది... ఇదుగో ఇటుచూడు' గడ్డంపట్టి ఆమె మొహం తనవేపుకి తిప్పుకుంటూ తెచ్చిపెట్టుకున్న అమాయకత్వంతో అడిగాడు. 'నేను పిచ్చివాడిలా మనస్సు విప్పి అంతా నీముందు వెళ్ళబోసుకుంటున్నాను—మరి— ఇది అలుసుగా తీసుకుని ఇంకనుంచి నెత్తినెక్కి కూర్చోకేం.'—

యశోద తడికళ్ళు చిరునవ్వుతో మిలమిల మెరిశాయి—అయితే అది కేవలం అతన్ని సంతృప్తి పరచటానికి తెచ్చిపెట్టుకున్న నవ్వుకాదు—కొన్నాళ్ళుగా పేరుకుపోయిన మాలిన్యమూ అసూయా కరిగిపోయి నిర్మలమైన అంతరంగంలోంచి పొంగుకు వచ్చిన స్వచ్ఛమైన చిరునవ్వు అది...మానవప్రకృతి ఏమిటో చిత్రవిచిత్రాలుగా వుంటుంది—తను పడినశ్రమకి తగిన ప్రతిఫలం దొరికినప్పుడు ఆవ్యక్తికి తనశ్రమా కష్టం కాస్తచూడ గుర్తుపుండదు—తనకి జరిగిన అన్యాయం తను చేసిన త్యాగంకూడ లెక్కచెయ్యడు — అంతే కాదు—ఆ ప్రతిఫలం పెద్ద విలువైనది కానక్కరలేదు—వస్తువులూ వాహనాలూ, నగలూ నాణాలూ ఏదీ కానక్కరలేదు— కేవలం ఒక చల్లనిమాట, తన శ్రమకి గుర్తింపుగా ఒకచిన్న ప్రశంశ — అంతే మనిషి పొంగిపోతాడు.'

ఇప్పుడు యశోద విషయంలో అచ్చంగా అదే జరిగింది—పన్నీటిజల్లులాంటి భర్త ప్రశంసావాక్యాలు, అత్తగారి మంచిమాటలు ఆమె హృదయంలో ఏర్పడిన వెలితిని పూడ్చివేసి సంతృప్తిని నింపివేశాయి.

'ఇప్పుడు ఏంజరిగిందని నేనింత గొడవ చేసుకున్నాను—ఎప్పటి పరిస్థితి అప్పటిది, ఎప్పటి వీలు అప్పటిది—ఆమాత్రం ఆలోచన లేకుండా వూరికే ఉడికిపోయాను.' అని తననే నిందించుకుంది. 'ఊహుం — ఇంకెప్పుడూ ఇలాంటి బలహీనత నాలో తల ఎత్తనివ్వను.' అని దృఢంగా సంకల్పించుకుంది—

ఆతరువాత నిర్మలమైన మనస్సుతో మెల్లిగా నిద్రలోకి జారిపోయింది.

* * *

'చిన్నన్నయ్య పుత్తరం వ్రాశారు. తనూ వదినా వస్తున్నారట.' అంటూ లోపలికి నడిచాడు ప్రకాశం అన్నగారు వ్రాసిన కార్డు చేతో పట్టుకుని.

వంటగది సవరించుకుంటున్న సుభద్రమ్మగారికి 'చిన్నన్నయ్యా వాళ్ళు వచ్చారు' అన్నట్లు వినిపించింది. 'వచ్చారా— అనుకుంటూ నేవున్నా' అంటూ సంబరంగా ఇంత మొహం చేసుకుని, చేస్తూ చేస్తూ వున్నపని అలాగేవదిలేసి హడావిడిగా ఇవతలికి వచ్చిందావిడ.

నడవలోనే ఎదురయిన తల్లికి మరోసారి ఆ వార్తచెప్పి కార్డు అందించబోయాడు ప్రకాశం.

'సరిపోయింది — చిన్నన్నయ్య వదినా వచ్చారు అన్నట్లు వినిపించింది నాకు— ఇంతకీ ఎప్పుడొస్తున్నాడు — ఎన్నాళ్ళు శలవుపెట్టాడు— ఇంకా ఏం రాశాడు— నాచేతులు మంచివికావు—నువ్వే చదువు.' అంది.

ఆవిడ అడిగిన వివరాలకి సమాధానం ఏమీలేదు. ఆ కార్డుమీద వున్న నాలుగు వాక్యాలలోనూ — 'రేపు ఒకటోతారీకు నుంచిశలవ పెడుతున్నాను— మే మిద్దరం ముందుగా మా అత్తవారి వూరు వెళ్ళి అక్కడ్నుంచి మనవూరు వస్తాం.' అని

వ్రాశాడు. అంతే—ఆ తరువాత—'అమ్మకి నమస్కారాలు—ఇక్కడంతా క్షేమం' అంటూ ఎప్పటివాక్యాలే వున్నాయి.

'ఈనెల శలవు పెట్టాడేమో—ఆమాత్రం అయినా లేకుండా ప్రయాణం ఎలా కుదురుతుంది— సరే ముందు అక్కడికి వెళ్తున్నారు కదా, అక్కడో పదిహేను రోజులుండి ఇక్కడికి వస్తారు.' అనుకుని మళ్ళీ వంటగదిలోకి వెళ్ళిపోబోతున్నదల్లా ఆగిపోయి—అవతలగదిలో పసిపాపని ప్రక్కలో వేసుకుని పడుకుని వున్న పెద్దకూతురితోనూ— పెరట్లో ఆరవేసినబట్టలు గాలికి క్రిందపడి పోతూంటే అవన్నీతీసి మడతలు పెట్టి పట్టుకువస్తున్న పెద్దకోడలితోనూ ఆ ఖబురు కాస్త చెప్పేసింది మురిసెంగా నవ్వుతూ.

'ప్రకాశం చెప్తూంటే వినిపించింది.' అన్నారు వాళ్ళిద్దరూ కూడ సరదాపడుతూ.

'ఒరేయి, మీ చిన్న మామయ్యా చిన్నత్తా వస్తున్నారుటరా.' అంటూ అక్కకొడుకు బుగ్గలు నులిమి మరీ తన సంతోషం వ్యక్తం చేసుకుంది శశి ముద్దుగా.

'ఎప్పుడూ.' బిక్కమొహం వేసుకుని, కందిపోయిన బుగ్గని నిమురుకుంటూ అడిగాడు వాడు—'వాడి బుగ్గమూడు ఎలా ఎర్రబడిపోయిందో—అదేం ముద్దు.' అంటూ చిన్నకూతుర్ని ఓసారి మందలించి 'రా బాబూ.' అంటూ మనవణ్ని తీసుకుని వంటింట్లోకి వెళ్ళిపోయింది సుభద్రమ్మగారు.

చిన్నకోడలు ఈ ఇంట్లో పదిహేను రోజులపాటు వుంటుంది అనుకుంటూంటే ఆవిడకి చాలా సంతోషంగావుంది—పెళ్ళి కాగానే తీసుకువచ్చినప్పుడు మూడురోజులు వుండంతే — తరువాత ఆ అమ్మాయి మళ్ళీ ఇక్కడికి రానేలేదు.


'మద్రాసులో ఇల్లూ అదీ కుదిరేదాకా కొన్నాళ్ళు ఇక్కడ వుంటుంది — ఓసారి పంపించండి.' అని వియ్యపురాలితో అంటే.

'మీ మాట కాదంటానా వదినగారూ— అయినా చూడండి, ఇంక అంతదూరం వెళ్ళిపోతే చిటికి మాటికీ రావటానికి ఎలాగూ కుదరదు — ఇప్పుడే ఓ రెండు వారాలపాటయినా నాదగ్గర వుంచుకుని ఆతరువాత పంపిస్తాను. ఏమిటో ఆడ పిల్లలకి పెళ్ళిచేసేసిందాకా తొందరపడి పోతామేకాని తీరా ఆ మూడుముళ్ళూ పడి వాళ్ళు దూరం వెళ్ళిపోతూంటే మనస్సు ఎలాగో అయిపోతుంది—మీకూ అమ్మాయిలున్నారు—మీకుమాత్రంతెలియదా ఈ కన్న ప్రేమ—' అంటూ కళ్ళొత్తుకుందావిడ—

సుభద్రమ్మగారు మరేమీ అనలేదు... ఆ తరువాత పదిహేనురోజులకే అక్కడ ఇల్లూ అదీ కుదిరిందని సుందరం వ్రాయటం, రమణివాళ్ళన్నయ్య ఆ అమ్మాయిని తీసుకువెళ్ళి మద్రాసులో దిగబెట్టి రావటం జరిగిపోయింది—

చిన్నకొడుకుతో కొన్ని ముఖ్యమైన విషయాలు మాట్లాడాలని ఆవిడ ఈమధ్య అనుకుంటూనే వుంది. 'ఉత్తరంలో ఆ సంగతులన్నీ వ్రాస్తే బాగుండదేమో— పోనీ నేనే ఓసారి వెళ్ళిరానా ఏమిటి— వాళ్ళ కొత్తకాపరం చూసి నాలుగురోజులుండి వచ్చినట్లూ వుంటుంది—వాడితో అన్ని వ్యవహారాలూ మాట్లాడినట్లూ వుంటుంది.' అని నది పదిహేనురోజుల నుండి ఆలోచిస్తూనేవుంది—ఇవాళ ఇలా అనుకోకుండా కొడుకూ కోడలూ వస్తారని ఉత్తరం రావటం చాలా శుభసూచకంగా అనిపించింది.

'ఇవాళ తారీకు ముప్ఫై—సరే మరో పదిహేనురోజులలో వస్తారన్నమాట' అనుకుంది తనలోతనే లెఖ్ఖలు వేసుకుంటూ



సాయంకాలం, ముకుందం ఇంకా వీధి వరండాలో వుండగానే ఆవార్త అందించే శాడు ప్రకాశం—శశి కలిసి.

'అహ—అల్లాగా' అంటూ లోపలికివెళ్ళి 'వాడు ఒకసారి వచ్చివెళ్తే బాగుంటుందని నేనూ అనుకుంటూనే వున్నాను' అన్నాడు తల్లితో.

'అదేమరి—అన్నీ కలిసివచ్చాయి' అంటా విడ అలమారులో జాగ్రత్తగా దాచిన కార్డుతీసి కొడుక్కి అందిస్తూ.

ఓ వారం రోజులు గడిచిపోయాయి— 'ఇంకెంత, ఈవారంలో వచ్చేస్తాడు' అనుకుంది.

అవాళ మధ్యాహ్నం ఆవిడ దగ్గరుండి అప్పలమ్మచేత గదులూ, వరండాలూ అన్ని బూజులు దులిపిస్తూంటే,

'మొన్నే దులిపించాంకదా, బాగనే వున్నాయని పూరుకున్నాను.' అంది యశోద. తను అశ్రద్ధచేశానని అత్తగారు అనుకుంటున్నారు కాబోలు అనిపించి ఎలాగో అయిపోయింది ఆమె మనస్సు,

'నిజమేలే— ఏమిటో మొన్న యథాలాపంగా అలా తలఎత్తి చూసేసరికి ఆ మూలగా బూజులు వేళ్ళాడుతూ కనిపించాయి—సరే, నిన్న మధ్యాహ్నం ఇది కనిపించి పనేమీ లేదు, ఏదైనావుంటే చెప్పండి అంది—పోనీ ఇవావాళవచ్చి ఈపని చేసిపెట్టు అన్నాను—ఏదో అర్ధరూపాయి డబ్బులు దానిచేతిలో పడేస్తే తీరి పోతుంది.' అంది సుభద్రమ్మగారు, అవతల వసారాలోవున్న అప్పలమ్మకి విని పించకుండా, మెల్లిగా.

మరో రెండురోజులు గడిచాయి—ఇన్ని మినుములు వేయించి పప్పుచేసి పొట్టుతీసి పిండివిసిరి డబ్బాలోపోసి కమ్మదనం పోకుండా గట్టిగా మూతపెట్టింది, వాళ్ళు రాగానే మినపసున్ని కలపటానికి సిద్ధంగా— మర్నాడు మళ్ళీ ఏదో గుర్తువచ్చి ఇన్ని బియ్యం, శనగపప్పు కలిపి మరకి పంపించి పిండి విసరించింది—అంతలోనే ఆవిడకి మరో అనుమానం వచ్చింది— 'జడ్జీగారి అమ్మాయి, అతి గారంగా అపురూపంగా పెరిగింది. బస్తీలో పెరిగి ఇప్పుడు పట్నంలో కాపురం చేసుకుంటోంది— అలాంటి పిల్లకి ఈ మినపసున్ని వుండలూ

పిట్ క్విజ్ నెం 55 – 18 క్లూలు

1. జీవనమందు సంశయములు అనేకం. అందులో ఒక్కటిమాత్రం నిశ్చయంగా గలది మృత్యువు/సత్య బోధ.

2. మన భావనలను అదుపుచేయుట గుప్తపరచుట, శోధించుట, కాదనుట/విధ్వంసపరచుటకు సహితం మనకు నేర్పబడింది.

3. సువిచారిత మనస్సు మరియు వికసిత మనస్సు ఎప్పటికీ ఉదాసీనతా/నిష్క్రియతా వశంకాదు. లేక ఒక్కప్పుడు కావచ్చు.

4. ప్రతిసభ్య సమాజమందును విధ్వంసకుల / సర్వాధికారుల బారినుండి రక్షించుకొనే శక్తి వుండవలెను.

5. జీవన పరిమాణము తుదకు దాని అవధి కాదు కాని దాని నిష్ఠా/ఈనాము అయి వున్నది.

6. భాగ్యాశ్రయం, అత్యాత్మ విశ్వాసం, అత్యధికకార్యాచరణాయత్నం భావప్రేరిత/నైతిక శక్తి లేశం—ఇవన్నియు స్వీయాభివృద్ధి శ్రమలో వాడుకైన సామాన్యబాధలే అయివున్నవి.

7. మనలో ప్రతి ఒక్కరికి ఒక లక్ష్యం/దైవం చేతన లేక అచేతన రూపంలో వుండుట నిక్కము.

8. అనివార్యంగా స్వీయ ఆనంద/సఫలత ఇచ్ఛతో మానవఆకాంక్ష జోడించబడివుంటుంది.

9. తరతరాలనుండి ప్రపంచం మానవతా పూర్ణ ప్రయత్నంతో రచన జరుపుచున్నది మరి అందు సిద్ధించింది ఇంతే తలవంపు/అవరోధం.

10. ఈ దినం మరియు యుగంలో కొంత పొద్దులవరకు ఉద్వేగం/చింత తప్పని సరిగా మానవుని భాగ్యమై యున్నది.

11. శారీరక/నీచ కృత్యముల నుండి దూరంగా తొలిగియుండే సామర్థ్యం మనలో గల సామాజిక–ఆర్థికస్థితియొక్క మహత్వపూర్ణ చిహ్నం అయివున్నది.

12. విరోధం/సంక్రమణ లేనిదే ఈ జీవనం నీరసం మరియు మాంద్యం అయిపోతుంది

13. తత్వశాస్త్ర/రాజనీతి మూర్ఖతాపూర్ణభావగర్భితా వాదులకు ఏమీ రణరంగావకాశం లేదు.

14. స్పష్టరూపంలో మానవుడు సహజ ప్రవృత్తివల్ల రాజనీతిక/వివేకశీల ప్రాణికాడు.

15. పేదరికం/దండన ఎవ్వరికీ భోగ్యమయిన ఆనందంకాదు, కాని ఇందుమూలకంగా సంభవించే పరికంపం, దయయొక్క ఆనందమును కొందరు అనుభవింతురని తోస్తున్నది.

16. లావణ్యమంతయు ఖిన్నత/లజ్జవల్ల కొంచెం రంగువేయబడినట్లు కనిపిస్తున్నది.

17. తన సాంప్రదాయకములు, పరలౌకిక జ్ఞానము మరియు దేవాలయాలు/సహనశీలత వీటికి భారతదేశం ప్రసిద్ధమై వున్నది.

18. శబ్దం/జగత్తు కేవలం మనస్సుయొక్క బహిర్గత రూపం లేక ఆకారం అయివున్నది.

No. 55: 18 CLUES

(1) Life holds many doubts but only one certainly, the knowledge of **Death / Truth.**

(2) We have been taught to control, to hide, to sublimate, even to **Deny / Destroy** our emotions.

(3) The well-stored and cultivated mind seldom if ever suffers **Depression / Stagnation.**

(4) Every civilized society must have powers to protect itself from **Destroyers / Dictators.**

(5) The Measure of a life, after all, is not its duration but its **Devotion / Donation.**

(6) Resignation, overconfidence, trying to do too much, lack of **Emotional / Moral** force—all these are familiar blocks to the self-improvement effort.

(7) Each of us has a **Goal / God,** conscious or unconscious.

(8) Inevitably, human ambition is bound up with the desire for personal **Happiness / Success.**

(9) For generations the world has gone on trying to build humanly, and all it has accomplished is **Humiliation / Limitation.**

(10) In this day and age a certain amount of **Hurry / Worry** is the inevitable lot of man.

(11) Ability to keep away from **Manual / Menial** work has been an important distinguishing sign of socio-economic statue among us.

(12) Without **Opposition / Transition,** this life would be dull and drab.

(13) **Philosophy / Politics** is no field for foolish sentimentalism.

(14) Obviously man is not instinctively a **Political / Rational** animal.

(15) No one enjoys **Poverty / Punishment,** but some people seem to enjoy the sympathy and compassion they can excite because of it.

(16) All gracefulness, it seems, is tinged with **Sadness / Shyness.**

(17) India is known for her traditionalism, for her other-worldliness and for her **Temples / Tolerance.**

(18) The **Word / World** is only an external manifestation or projection of the mind.

గమనిక: పైక్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు ఆఫిషియల్ సొల్యూషన్‌తో పొటురిట్ క్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

ఆశలూ అనుభవాలూ

జంతికలూ నయిస్తాయో నయించవో— నాకు పిండివంట లేమైనా చేసి పెడితే బాగుంటుందేమో — నాకే కొత్తరకాలేమీ బాగా చేతకావు కూడను—పాపం యశోదవంట్లో ఓపికవుంటే తనే ఏదో చేసి పారేసేది' అనుకుని మరి వూరుకోలేక ఆ ముక్క కాస్త పెద్దకోడలి చెవిని పడేసింది.

'మీరుచేసిన పిండివంటలు నయించక పోవటం ఏమిటీ—అయినా నాకు చేతనయినవేమో నేనూ చేస్తాను. ఏం ఫరవాలేదు—రాక రాక వచ్చిన ఆ అమ్మాయిని మర్యాద చేసి పంపించలేకపోము లెండి' అని ధైర్యం చెప్పింది యశోద అత్తగారికి.

సుభద్రమ్మగారి లెక్క ప్రకారం ఆ పదిహేనో తారీకుకూడ వచ్చింది—వెళ్ళింది—

ఎక్కడ కాకి అరుపు వినిపించినా, ఇదుగో ఇవాళ సుందరంవాళ్ళా వస్తారు అంటూండేది.

'నయమే — చుట్టాలు వస్తున్నారని చెప్పే అరుపుకాదది — వదిన నూతిదగ్గర బియ్యం కడుగుతోంది కదూ — ఆవిడ కాస్త ఏమారితే అవి పోసుకు పోవాలని నూతిగట్టుమీద వాలి అరుస్తున్నాయి.' అంటూ తల్లిని హాస్యం పట్టించేవారు ప్రకాశం శశి కలిసి—

ఆ తల్లికి తగినకొడుకే ముకుందం—'ఇవాళ మధ్యాహ్నం బండికి వచ్చారేమో—నేను వెళ్ళేసరికి ఇంట్లో వుంటారు—అనుకుంటూ వచ్చాను' అంటూండే వాడు ఆఫీసునుంచి వస్తూనే.

'పోనీ ఫలానా అప్పుడు వస్తున్నాం అని ఓ కార్డుముక్క రాసి పడేయొచ్చుగా.'—ఉడుకుమోత్తనం కనిపించనీయకుండా విసుక్కుంటూండేది సుభద్రమ్మగారు.

'పెళ్ళి అయింతరువాత ఆ అన్నయ్య మళ్ళీ ఇదే వెళ్ళటం—కొత్తఅల్లుడు కదూ మప్పితంగా పిండివంటలూ అవీజేసి మెక్కబెడుతున్నారేమో—అవన్నితిన్న ఆయాసంలో మనకి వుత్తరం వ్రాయాలన్న గుర్తుకూడ లేకపోయింది అబ్బాయిగారికి' అనేది శకుంతల వెక్కిరింతగా.

(ఇంకావుంది)

లిట్ క్విజ్ మిక్కిలి శక్తివంతమైన [illegible] యిస్తున్నది. రికార్డు బహుమతియైన
రు. 30,000 పూర్తిగా గెలుచుకొనేందుకు మీకు ఒక మంచి అవకాశము యిప్పుడు కలిగింది.

LitQuiz No. 55

Rs. 65,000

1st PRIZE Rs. 30000

2nd PRIZE Rs. 10000

MINIQUIZ 1st PRIZE Rs. 12000 2nd PRIZE Rs 4000

RUNNERS-UP (UP TO 4 ERRORS) RS. 9,000

ప్రధాన విషయములు

మొదటి బహుమతి మొత్తం హెచ్చింపు.

మినిక్విజ్ క్లూల సంఖ్య తగ్గింపు.

వీక్లీ లిట్‌క్విజ్ ఉచితకాపీని అడిగితీసికోండి.

లో రశీదులకు మరియు ఎక్కువ ఎంట్రీ ఫారములకు:— Eskay Enterprises, C/o. G. V. S. SAIKUMAR 4-1-213, హనుమాన్ టెక్డీ, హైదరాబాద్.

లిట్‌క్విజ్ నెం. 55 అధికార ఎంట్రీ ఫారము

ఆఖరు ముగింపు తేది 24-9-69 బుధవారం

ADDRESS: LITQUIZ No. 55, ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక: 1) ఒక్కొక్కకాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి. (2) ఒక కూపన్‌మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి. (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్‌చేయువద్దు. అది లిట్‌క్విజ్ నెం. 55, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

Re. 1		1
1	DEATH	TRUTH
2	DENY	DESTROY
3	DEPRESSION	STAGNATION
4	DESTROYERS	DICTATORS
5	DEVOTION	DONATION
6	EMOTIONAL	MORAL
7	GOAL	GOD
8	HAPPINESS	SUCCESS
9	HUMILIATION	LIMITATION
10	HURRY	WORRY
11	MANUAL	MENIAL
12	OPPOSITION	TRANSITION
13	PHILOSOPHY	POLITICS
14	POLITICAL	RATIONAL
15	POVERTY	PUNISHMENT
16	SADNESS	SHYNESS
17	TEMPLES	TOLERANCE
18	WORD	WORLD

Re. 1		2
1	DEATH	TRUTH
2	DENY	DESTROY
3	DEPRESSION	STAGNATION
4	DESTROYERS	DICTATORS
5	DEVOTION	DONATION
6	EMOTIONAL	MORAL
7	GOAL	GOD
8	HAPPINESS	SUCCESS
9	HUMILIATION	LIMITATION
10	HURRY	WORRY
11	MANUAL	MENIAL
12	OPPOSITION	TRANSITION
13	PHILOSOPHY	POLITICS
14	POLITICAL	RATIONAL
15	POVERTY	PUNISHMENT
16	SADNESS	SHYNESS
17	TEMPLES	TOLERANCE
18	WORD	WORLD

Re. 1		3
1	DEATH	TRUTH
2	DENY	DESTROY
3	DEPRESSION	STAGNATION
4	DESTROYERS	DICTATORS
5	DEVOTION	DONATION
6	EMOTIONAL	MORAL
7	GOAL	GOD
8	HAPPINESS	SUCCESS
9	HUMILIATION	LIMITATION
10	HURRY	WORRY
11	MANUAL	MENIAL
12	OPPOSITION	TRANSITION
13	PHILOSOPHY	POLITICS
14	POLITICAL	RATIONAL
15	POVERTY	PUNISHMENT
16	SADNESS	SHYNESS
17	TEMPLES	TOLERANCE
18	WORD	WORLD

Re. 1		4
1	DEATH	TRUTH
2	DENY	DESTROY
3	DEPRESSION	STAGNATION
4	DESTROYERS	DICTATORS
5	DEVOTION	DONATION
6	EMOTIONAL	MORAL
7	GOAL	GOD
8	HAPPINESS	SUCCESS
9	HUMILIATION	LIMITATION
10	HURRY	WORRY
11	MANUAL	MENIAL
12	OPPOSITION	TRANSITION
13	PHILOSOPHY	POLITICS
14	POLITICAL	RATIONAL
15	POVERTY	PUNISHMENT
16	SADNESS	SHYNESS
17	TEMPLES	TOLERANCE
18	WORD	WORLD

55 FREE AFTER 4 COUPONS



MINIQUIZ

MANUAL	MENIAL	POVERTY	PUNISHMENT
OPPOSITION	TRANSITION	SADNESS	SHYNESS
PHILOSOPHY	POLITICS	TEMPLES	TOLERANCE
POLITICAL	RATIONAL	WORD	WORLD

ఈ క్విజ్ ప్రవేశమునకుచెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటేషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/— ఈ పూర్తి ఎంట్రీఫారము (4 కూపనులకు) ఫీజు రు. 4/—M. O. రసీదు/I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రశీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం..........

55 (ASVP)

CAPITAL LETTERS

NAME..

....

ADDRESS ....


....

....

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

ముఖ్య అంశములు: లిట్‌క్విజ్ పోటీలన్నియు నిస్సందేహముగా సారస్వత సంబంధమైనవి. మరియు నేర్పు పరీక్షించునవి. లిట్‌క్విజ్ జవాబులు స్థిరమైనవి. కంపైలర్ వానిని స్థిరపర్చును. ఆయన వానిని మార్చలేడు. వానిని నిర్ణయించుటకు అడ్జ్యూడికేషన్ కమిటీ లేదు. రచయిత కొటేషన్‌లో ఉపయోగించిన "పదమే" ఒక్కొక్క కొటేషన్ క్లూకు సరియైన జవాబు, అందువలన, లిట్‌క్విజ్‌నందు విజయము అదృష్టము లేక అవకాశమువీద ఆధారపడి వుండదు. నేర్పు, విజ్ఞానము, అనుభవము, విషయపరిజ్ఞానము ఉపయోగించండి. మీరు తప్పకుండా గెలువగలరు. లిట్‌క్విజ్ క్లూలన్నియు ఇంగ్లీష్ రచయితల పుస్తకములనుండి తీసికొనబడిన కొటేషనులు అను విషయము మరువవద్దు.

ఆఖరు ముగింపు తేది: 24—9—69
సొల్యూషన్ ఆంధ్రపత్రిక: 28-9-69.
* సొల్యూషన్ వెంటనే పొందుటకు: 10 పైసల స్టాంపు, స్వంత అడ్రస్ గల కార్డును వెంటనే పంపవలెను.



కథాకాంచికి

బూదిపెద్ది లక్ష్మీనాథ్

గలా గలా నవ్వింది మంజుల. కారు సడన్‌బ్రేక్ పడింది. మంజుల నవ్వువల్ల కాదు—ఎదురుగావచ్చే పసిడినవ్వుల బాలుని వల్ల.

కారు బాక్ సీటులో మంజుల, మరియు ఆమె దైవం—అంటే— ధైర్యంగా—చొరవగా—ఎవర్నీ లెక్కచేయకుండా — సంగీత లయబద్ధంగా — గందరగోళ మంత్రాల మధ్య వింత సవ్వడుల పట్టుబట్టల సమీపాన — నప్పలయిచేసిన సిగరెట్లు కాల్చే పెద్దమనుష్యుల సాక్ష్యన — మంజుల స్వగృహమందు — ఆమె తల్లిదండ్రుల ఎదుట—ఆమె మెళ్ళో పుస్తెకట్టిన భర్త మోహన్ — యిద్దరు మాత్రం వున్నారు.

ఆ కారు అనబడే నాల్గుచక్రాల టాక్సీ తవగా దొరకడంవల్ల — ఆ డ్రయివరు యింగ్లీషులో మాట్లాడ్డంవల్ల — అందులో కంచికి ప్రయాణం అయ్యారు ఆ నవదంపతులు. మద్రాసు వుడ్‌లాండ్సునుండి కారు కంచికి చేరేలోపల కాలక్షేపానికి—విక్రమార్కునికి భేతాళుడు చెప్పినట్టు—ఏదేనా కథ చెప్పమంది—కోరింది మంజుల—డ్రైవర్నికాదు, తన పతి దైవాన్ని!

'కారు కంచికి వెళ్ళకముందు ఎలా చెప్పేది ? కంచి చేరాకా శ్రీశ్రీ గారు చెప్పినట్టు అక్కడ ఎన్నో కథలు దొరుకుతాయి. అక్కడ ఓ రెండు కథలు తాజాగా వున్నవి— సరసమైనవి—జేబులో వేసుకుని చెప్తాను' అన్నాడు మోహన్‌రావు.

చేదుమందు తిన్న పేషెంటులా పెట్టింది వధువు ఫేసు !

'ఫోజు మార్చు బాబూ — లేకపోతే నీ ఆ ఫోజులోని అందాన్కి విడాకులు యిచ్చేయాల్సి వస్తుంది.'

మంజుల మళ్ళా గలగలా నవ్వింది, స్పీడుగా పోతున్న టాక్సీ యింకా స్పీడుగా పోయింది. మోహన్ ముందుకు చూశాడు. డ్రైవరు స్టీరింగు ముందున్న అద్దాన్ని క్రిందకు దించాడు. 'థాంక్యూ' అన్నాడు మోహన్‌రావు.

మంజుల ఒడిలో తల ఆన్చాడు. ఏటవాలుగా పడుకున్నాడు మృదువుగా మోహన్ తలలోకి చేతులు పోనిచ్చింది మంజుల.

'కథ చెప్పనా మంజూ!' అన్నాడు.

'ఊ!' అంది లోయర్ పెదిమను అప్పర్ పెదిమతో నొక్కుతూ.

'అనగా—అనగా—మరి నువ్వు మధ్యలో ప్రశ్నలు వేయకూడదు.'

'అలా అవుతే బావుండదు'

'అయితే అనవసర ప్రశ్నలు వేయకూడదు.'

మంజుల కొంటెగా కొట్టింది తల మీద—'అనవసర ప్రశ్న లెందుకువేస్తాను. అయినా నాకు అవసరమైనది మీకు అనవసరమవచ్చు—వైస్ వెర్సా!'

'అయితే అయిదు నిమిషాలకు ఒక్క ప్రశ్నే వేయాలి' మోహన్ షరతుపెట్టాడు.

'హెన్రీ సేండజ్ ప్రకారమా ? ప్రెస్సు ప్రకారమా ?'

డ్రైవరు తనలో నవ్వుకుంటున్నాడు. ఇదేమీ గమనించే స్థితిలో లేరు బాక్‌సీట్ లవర్స్.

'అయితే ఐదు నిముషాల కోసారి నేను నీ చెంపమీద ముద్దుపెట్టుకుంటాను అపుడు నువ్వు ప్రశ్నవేయొచ్చు — ఏమం

టావ్ ?'

'ఏమిటీ మీ శౌడీ వేషాలు?' బుంగ మూతితో ప్రశ్నించింది మంజుల.

'శౌడీ వేషాలా? అవును మరి— అవి వేయమనే మీ పెద్దలు— మా పెద్దలు ఓ సుముహూర్తాన శాసించారు మన యిరువురిని'

'అదికాదు ప్రతీ ఐదునిముషాలకు నేను మీ తలమీద ఒక వెంట్రుక తీస్తుంటాను. అపుడు మీరు కథ ఆపాలి. నేను ప్రశ్న వేస్తుంటాను.'

'శ్రీ మద్రామణ గోవిందా—హ—కథ పూర్తయేసరికి — తిరుపతి వెళ్లనక్కర లేకుండానే...'

గలగలా నవ్వింది మంజుల. చాలానవ్వింది. ముందుకూ—వెనక్కూ వూగుతూ నవ్వింది. ఆపుకోలేకపోతున్నాది. ఎంతో నవ్వింది— ఆమె అలా నవ్వుతూ—ముందుకూ వెనక్కూ వూగుతూవుంటే— ఆమెఒడిలో తలపెట్టి ఆమె ముఖంవేపు చూస్తున్న మోహన్‌కు అమృతం దగ్గరగా వస్తూ — దూరంగా కదుల్తున్నట్టనిపించింది.

ఒక కిల్లీకొట్టుదగ్గర కారు అనబడే ఆ బండి ఆగింది. బాక్‌సీట్ లవర్స్ యిద్దరూ మూడు డ్రింకులు త్రాగారు. ముందు చెంగాహటి త్రాగారు—దాహం జోరుగా వుండడంవల్ల! తర్వాత ఆనందంగా ఒకరిపెదిమల రుచి మరొకరు చూడాలని ఒకే గ్లాసులోని డ్రింకును యిద్దరూ త్రాగారు—

కారు నడుస్తున్నాది. ఒక్క పెట్రోలు వల్లే ఆకారు నడుస్తున్నాదంటే అది వట్టి అబద్ధం. ఆ ఓనర్ అదృష్టం కూడా కొంచెం కలియడంవల్ల ఆ ఓల్డ్‌కారు నడుస్తున్నాది.

'పతిదైవమా?' అంది మంజుల.

'అలా పిలవకు మంజూ—నాకు వెగటు!' అన్నాడు మోహన్.

'ఏం మీరు నాకు పతికారా? యిహ లోకదైవం కారా?'

'కారూ కాదు లారీకాదు నువ్వు అలా పిలుస్తుంటే నాకు ఏదో అరవసినిమా తెలుగు డబ్బింగ్ పేరులా వుంది'

'సరే పిలవనులెండి. కథ ప్రారంభించండిహ' ఊపూరు మోహన్‌ఒడిలో మంజుల తల ఆన్చింది.

'అనగా—అనగా—'

'మరి ప్రశ్నల విషయం?'

'అవును— ఏం చేద్దాం—పోనీ ఓపని చెయ్యి. నువ్వు ప్రశ్నలు వేస్తుండు నేను ఐదునిముషాల కోసారి కథ చెపుతుంటాను— ఏం?' అన్నాడు మోహన్ చిరునవ్వుతో.

గలగలా నవ్వింది మంజుల, బలేనవ్వింది. యింత అందంగా మాట్లాడేవాడు తన

రత్నసనే గర్వంతో' యింకా నవ్వింది. ఆమె అంతయిదిగా నవ్వుతుంటే నివురు గప్పిన నిప్పుల్లావుండే ఆమె అందాలు గ్రాఫ్‌లోని రైజ్ అండ్ ఫాల్‌లా అవుతు న్నాయి. ఆవేశం అణుచుకోలేని మోహన్ ఏదో చెయ్యబోయాడు. డ్రైవరు కారు హారనుతో సర్దుకున్నాడు. తన రెండు చేతుల్తో మంజుల ముఖాన్ని గట్టిగా అదిమాడు. మంజుల తనచేతి నొకదాన్ని అతని వీపుమీద అన్చి—మరొక చేతితో అతని గుండెలపై బటన్స్‌ని తిప్పు తున్నది.

కథ కంచికి

'మంజులా! పెళ్లికాకముందు......

'అదేం కుదరదు మంజూపతీ—మాట మార్చక కథ చెప్పుము' నవ్వుతూ అంది మంజుల—మోహన్‌సతి!

నవ్వుతూ ప్రారంభించాడు మోహన్ కథను.

'అనగా—అనగా—'

మంజుల చెవులు మూసుకుంది.

'ఏం ?' అన్నాడు భర్త.

'అవును' అంది భార్య.

'అంటే?' మళ్లీ అన్నాడు భర్త.

'నేను వినను' అంది భార్య.

మోహన్‌కు యిదేమీ అర్థంకాలేదు.

'యిందాకటినుండి కథ చెప్పుమని అడుగుతూ యిపుడు వద్దంటావా ?'

'ముందు ప్రశ్నవిషయం తేల్చండే!'

'అహా—తెలంగాణా గొడవలా వదలటం లేదేమిటి ? పోనీ నీకు ఎపుడు ఎలా అడ్డు తగలాలంటే తగులు—నేనేం అడ్డుపెట్టను సరేనా ?'

'అడ్డు తగలడం అనకండి మహాశయా! కథల్లో సమస్యలావుండే...'

'అంత—సమస్యలావుండే కథ చెప్పను. లైట్‌గా— చిన్నగా—'

'అయితే చెప్పండి.'

ఈసారి యిద్దరూ ఆపోజిట్ డైరక్షనులో పడుకున్నారు. ఒకరి ముఖంలోకి ఒకరు చూసుకుంటున్నారు.

'మంజూ నీ సిగ్గంతా ఏమిటయింది'?

'సిగ్గా ? ఎందుకు?'

'నేను రౌడీ వేషాలువేస్తే సిగ్గనే దానివి.'

'అదా—పెళ్ళిలో మన మధ్య తెర కట్టారు గుర్తుందా?—అప్పటివరకువుంది. ఆతెర తొలగాగనే—సిగ్గుకూడా బండెక్కేసింది.

'అలాగా—అయితే మరి ఆవేళ రాత్రి పడినదేమిటి? సిగ్గుకాదా? సిరులా?'

'పోండి—మీరు. వీా రౌడీవేషాలు.'

మళ్లీ ముందుకొచ్చింది మంజుభాష! లేచి కూర్చుంది మంజుల—పమిట సర్దుకుంటూ. మోహన్‌కూడా లేచి కూర్చున్నాడు. డ్రైవరు తిన్నగా డ్రైవ్ చేసుకుంటూపోతున్నాడు.

'మంజూ! ఏమిటలా కూర్చున్నావ్?'

'నేను మీతో మాట్లాడను.'

'పోనీ పాటలు పాడు. సినిమాల్లో ఆనందాన్కి విచారాన్కి—ప్రశ్నకి జవాబుకి అన్నింటికి పాటలు పాడొచ్చు.'

'ఊహూ—అసలు నోరు మెదపను' చేతితో నోరు మూసుకుంది.

'ఫరవాలేదు—ఊఁ ఐడియా—'అంటూ దగ్గరగా జరిగాడు

'ఏమిటి ?' మంజుల క్వశ్చనించింది.

'కాగితం పెన్ను యిస్తాను, వ్రాసి యియ్యి. మాట్లాడకు.'

'నథింగ్ డూయింగ్!' నవ్వుతూ అంది మంజుల.

మోహన్ ఆలోచనల్లో పడ్డాడు.

'అసలు ప్రశ్న మరిచాను. నీ బెలూ రరీ ఆగ్రహనటనకు బేస్ ఏమిటో?'

'బేసిక్ బ్రిడ్జ్!'

'అదేమిటి?'

'అలాంటి వంతెనలు ... మాట పెంచుతున్నారు తప్ప అసలు కథ చెప్పడంలేదు.'

'అదాసంగతి. అయితే చెప్పేస్తాను విను' గొంతు సరు కున్నాడు.

'స్టాప్!' చేయెత్తింది మంజుల మోహన్ నుద్దేశించి.

టాక్సీ సడన్‌గా ఆగిపోయింది.

'ఏం ఆపావు' మోహన్ అడిగాడు డ్రైవర్ని యింగ్లీషులో.

'స్టాప్ అన్నారు మీరు' అన్నాడు సారథి మన పూర్వపరిపాలికుల భాషలోనే!

మంజుల గలగల నవ్వింది.

మోహన్ డ్రైవర్ని సమాధానపరిచి బండి పోనిమ్మన్నాడు.

'ఎందుకు మంజూ—స్టాప్ అని ట్రాఫిక్ పోలీసులా చెయ్యెత్తి నాకథ నాపావు.''

'మీకథకు కొన్ని నిబంధనలువుంటాయి మర్చిపోరాదు.'

'ఏమిటో అవి?'

'వినండి చెబుతున్నా—అవి మీ స్వంత రచనైవుండాలి. దేనికీ అనుకరణ కాని—అనుసరణ కాని అయివుండకూడదు. కథ తెలుగువారికి సంబంధించినదైవుండాలి.'

'ఇంకా' అన్నాడు కథ చెప్పేవాడు.

'ఊఁ- మరచాను. ముఖ్యమైన నిబంధన, ఏ నిబంధనను సడలించిన—సడలించ వచ్చునుగాని—యిదిమాత్రం ఏపరిస్థితు

లో నూ— తెలంగాణా సెపరేషన్ నిజమయినా సరే—నో!'

'ఏమిటబ్బా అంటటి ప్రత్యేకత — ఏమిటా నిబంధన?'

'అసభ్యరచనలై వుండరాదు. అశ్లీలత గోచరించరాదు.'

నవ్వుతూ అన్నాడు మోహన్ 'అటులనే మరొక్క షరతు విస్మరించారు తగినన్ని తపాలాబిళ్లలుగల......'

'ఆ రూల్ వేవ్ చేస్తున్నాం—యీ కథ లోకల్ కాబట్టి.'

'సరే—ఇహ ప్రారంభించవచ్చా—యింకా ఏమన్నా ట్రాఫిక్ రూల్సువున్నాయా?'

'ప్రస్తుతానికి యివే. షరా: సమయానుకూలముగా నిబంధనలు చేర్పబడు

తుండును. వాదన విషయాల్లో చివరి నిర్ణయం మన ప్రధానమంత్రి జాతి వారిదే!'

'ఇన్ని షరతులు ఒప్పుకుని కథ చెప్పక పోతేనేం ? నేను చెప్పను' మోహన్ అటు తిరిగాడు.

'మానేండి—నాకేం — నేను మాట్లాడను' యిటు తిరిగింది మంజుల.

'ఎవడిక్కావాలి నీ మాటలు? మాటలు లేకుండా అవసరాలు తీరకపోతేకదా బాధ'

'అబ్బ ఆశే! అదేం కుదరదు యిదిగో యిది మాక్‌మోహన్ లైన్. మీరు యిది దాటి రాకూడదు.' పీటుమీద వేలితో రాస్తూ—కళ్లతో అల్లరిచేస్తూ—పెదాలపై నవ్వులను - చెక్కిళ్లపై కెంపులు సృష్టిస్తూ—అంది మంజుల.

లైన్ దాటాడు మోహన్. అగ్రెసర్‌గా కాదు—సంధికి ఒప్పుకుని. 'అయితే కథ చెప్తాను' యిటు తిరిగాడు మోహన్.

'ఊఁ చెప్పండి' యిటు తిరిగింది మంజుల.

మోహన్ తదేకంగా తనవేపే చూస్తుంటే 'ఏమిటలా చిల్లంగి పెట్టే వానిలా అలా చూస్తున్నారు' అన్నది మంజుల.

'మంజూ! దైవం నిర్లక్ష్యంగా ఒక అందమైన సంపెంగను విసిరివేస్తే అది వచ్చి నీ పెదిమలపైన, నీ నయనాల దిగువ ఎలా స్థిరపడిపోయిందా అని చూస్తున్నా!'

'కవిగారూ! తమర్ని కోరింది నన్ను స్తుతించమని కాదు. కథను చెప్పమని!'

'అలాగే!' గొంతు సర్దుకున్నాడు మోహన్—'అనగా—అనగా—'

'స్టాప్!' అనబోయి 'బష్!' అంది మంజుల.

'ఏమిటి నీ విష్?' అన్నాడు బదులుగా.

'ఈ అనగా అనగాలు మీ స్వంతరచన కాదు కాపీరచన. ఎన్నోకథల్లో వున్నాయి నా చిన్నపుడు మా తాత చెప్పే కథలనుండి చూస్తున్నా ఈ అనగా—అనగా—'

'మరయితే ఏమిటనమన్నావ్—నగా—నగా అనమన్నావా ?'

'నాకు అభ్యంతరంలేదు అన్నట్టు. ఏమండీ—నగ అంటే జ్ఞాపకం వచ్చింది. నాకు వైజయంతీ నెక్లెస్ చేయిస్తానని మాటిచ్చారు—గుర్తుందా ?'

'ఛచ్చాం!' అనుకున్నాడు మొగుడు పక్షి! సరే—అవన్నీ మనవూరు వెళ్లాక—

కథ కంచికి

యిపుడు కథచెప్పనీ—

'నగా—నగా' అనబోయి సర్దుకుని 'గా—గా' అన్నాడు.

మంజుల గలగలా నవ్వింది.

'ఏం నవ్వుతున్నావు' సందేహంగా అడిగాడు.

'మీరు పాడబోతున్నారని'

'నేనా! పాట!'

'అవును గా—గా—అని!'

'ఇదా! అది పాటకాదు. కథప్రారంభం' నవ్వుతూ అన్నాడు మోహన్.

'అసలు కథ ప్రారంభించడానిక్కి మరో తోవలేదా ?'

'ఎందుకు లేదూ —యిపుడు వస్తున్న కథలు చూడనా! ముందు తలవుండదు. చివరతోక వుండదు 'ఆమె కన్ను మూసింది' అని ప్రారంభిస్తాడు కథను ఒహడు. తర్వాత కథంతా వెనక్కు నడిపిస్తాడు. అంటే కన్నుమూసినావిడ బాల్యదశ—ప్రేమ పీరియడ్—గృహిణిగా—వగైరాగా అన్నీ పూర్తయి తిరిగి మళ్లీ ఆమె కన్నుమూసిన దశకు చేరుకుంటాడు.'

'ఏమిటండీ ఆ ఉదాహరణ!' నీరసంగా అంది మంజుల.

'ఏం—ఏమిటయింది' అర్థంకాక అడిగాడు మోహన్.

'కన్నుమూసిందని అంటే నాకు అదోలా వుంటుంది. ట్రాజెడీ కథలు నాకు నచ్చుతాయనుకోండి. కాని మనసంతా అదోలా అయిపోతుంది.'

'ఇది ట్రాజెడీకథ అని ఎలాపోల్చావు?'

'కన్ను మూసిందని మీరే చెప్పుంటే నేను పోల్చడమేమిటి ?'

'ఆహా—బాగానే వుంది. కన్ను మూసిందంటే నిద్రపోయిందని—'

'అలాంటి బిగినింగులు వద్దు బాబూ—జంబేలు పడిపోవడానిక్కి—మీ అనగా—అనగానే కానిండి!'

'సరే అయితే—అనగా—అనగా—

'అది చెప్పేసారుగా— ఎన్నిసార్లు నత్తివానిలా అనగా, అనగా అంటారు అలా అనగా అనగా నాకు విసుగేస్తోంది.'

'సరే — అయితే అనగా అనగా మరి అనను. సరాసరి కథ చెప్పేస్తాను.

'ఊఁ!' అంది మంజుల.

'ఒక వూరిలో ముని వుండేవాడు'

'తప్పు తప్పు ముని వూరిలో వుండకూడదు'

'మరి ?'

'అడవిలో వుండాలి'

'సరే! అడవిలో వుండేవాడు'

'మళ్లీ ఆగాలి. కథ తెలుగు వారికి సంబంధించినదై వుండాలన్నాం. ముని సంస్కృతం మనిషి కుదరదు'

'లేదు మంజూ — ముని తెలుగువాడే తెలుగోడ్చు. బాగా మాట్లాడ్తాడు—కూడా! ఎన్నో పత్రికల్లో కథలు కూడా వ్రాసాడు.'

నవ్వుతూ ఒప్పుకుంది మంజుల.

'సరే! ముని వుండేవాడు ఒప్పుకున్నాను. తర్వాత—'

'తర్వాత—ఆ ముని తపస్సు నారంభించాడు.

'ఊరిలో తపస్సుచేస్తే— అది నిరాహార దీక్ష అయిపోతుంది. కాబట్టి అడవే మంచిది.'

'సరే — వుండేవాడు. ఆదివారం తప్ప మిగతారోజుల్లో నియమంగా తపస్సించేవాడు.'

'మంజూపతీ!'

'ఏం—నా సతీ!'

'తమరు ఈ కథ నెన్నుకున్నదెందుకు? పౌరాణిక చిత్రాలకు సెన్సారు నిబంధనలు తక్కువుంటాయనా ? తర్వాత రంభ వచ్చిందంటారు. మరి మీ వర్ణన ఆనకట్ట తెగిన నదిలా పరుగులు తీస్తుంది.'

'అబ్బెబ్బె—అలాంటిదేమీ లేదు రంభ పోనీ—రాదు. కథలో—వెంకమ్మ వస్తే సరేనా!'

'వెంకమ్మ బావుండదండి. చుట్ట నోట్లో! అయినా అది మన వూ



వుంటె యిప్పుడు ఎలా వస్తుంది?'

'సరే—రాదు. హామీ యిస్తున్నాను.'

'అయితే సరే—చెప్పండి.'

'ముని తపస్సుచేయగా చేయగా ఏమయ్యిందంటే—'

'చిక్కిపోయాడు.'

'అదెలాగా వుందనుకో, ముని చిక్కితే కాని దేవుడు చిక్కడు కదా!

'అయితే ముని చిక్కాడు, తరువాత'

'తరువాత ఏముంది - ఢీమ్—ఢీమ్'

మంజుల ఆశ్చర్యపోయింది. 'అదేమిటి? అలా అయిపోతున్నారు!'

'నేపథ్య వాయిద్యాలతో దేవుడు ప్రత్యక్షమయ్యాడు'

మంజుల గలగలా నవ్వింది. మోహన్ దేవుని పోజులో మొహం పెట్టాడు.

'ఏమిటి నీ కోరిక?' అని మునిని దేవుడు అడిగాడు.

'మంజూ పతి!'

'ఏం నా పతి!

'యిలా కథను పొడిగించడం బాగా లేదు సస్పెన్సు కోసం యిలా చేంతాడులా తీస్తే ఎలా క్లుప్తంగా వుండాలి.

'అంటే ఏం చేయాలి?'

'అక్కడ ముని తప్ప ఎవరూ లేరు కదా—దేవుడు మునిని కాక ఎవర్ని అడిగాడు. కాబట్టి—!!

'మునిని కట్! సరేనా—' మోహన్ అన్నాడు.

'సరే—కానీ......'

'ఏమిటి నీ సందేహం? ఇక్కడ చేపలు అమ్మబడును కథలా తయారవుతోంది.'

'అబ్బె అదేంటండీ ఆ మాటలు—నాకు చేపలంటె అసహ్యం. ఊఁ; కథ చెప్పండి.'

'సార్ కంచి వచ్చింది.' అన్నాడు డ్రైవరు కారునాపుతూ!

వాడు తెలుగులో మాట్లాడ్డం విని మంజుల ఆశ్చర్యపోయింది. తెగ సిగ్గుపడిపోయింది—తను మాటలన్నీ విన్నాడని. అందుకే రిటర్న్‌లో ఒక్కమాట కూడా మాట్లాడలేదు.

మోహన్ తనపై చేయివేస్తే సున్నితంగా తప్పించింది.

'... కోవెలలో బల్లిపాటేనా చేయి నన్ను అంటక పోవడానికి' అన్నమోహన్ మాటలకు మంజుల ఫక్కున నవ్వింది.

'కారు కంచికివెళ్ళి వచ్చేసింది కాని కథ యింకా ప్రారంభంలోనే వుంది. ఎపుడు పూర్తయి కంచికి వెళ్తుందో ఆ పరమాత్మునికి—ఈ మంజులకే తెలుసు మోహన్ అన్నాడు ఆవలిస్తూ—

ప్రేగులు లెక్కపెట్టకుండానే.


—మంజుల గలగలానవ్వింది.—టాక్సీ యింకా స్పీడుగా పోయింది. ●

తండ్రీకొడుకుల తగాదా

ఆగస్టు 28 వ తేదీన రాజమండ్రి క్వారీపేటలో తండ్రి, ముగ్గురు అన్నదమ్ములు (అంటే ఆయన కొడుకులు) తగాదాలో పడి, వాగ్యుద్ధం మీదుగా కేశాకేశియుద్ధానికి దిగారట. పర్యవసానంగా పెద్ద అన్న వేరి బలయ అనే అతని తల మీద బలమైన గాయాలేర్పడి, చనిపోయాడట. ఇంతకీ ఆ తగాదా ఎందుకొచ్చిందో బయటపడ్డట్టు లేదు.

ఫైళ్ల దొంగతనంలో పట్టుబడ్డ కోటీశ్వరుడు

బొంబాయి చార్టర్డ్ ఎకౌంటెంట్స్ ఫర్మ్ హెడ్ (పెద్ద) దిన్‌షా అనే కోటీశ్వరుడు ఓ దొంగతనంలో పట్టుపడ్డాడట. 21 వ తేదీ రాత్రి



ఆయన ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసులోకి జొరబడి తన రాబడి మీద పన్ను విధించిన విషయానికి సంబంధించిన ముఖ్యమైన ఫైళ్ళను దొంగతనం చేసి, అవి మంటలో కాలిపోయాయని చూపించడానికి ఫైళ్ళున్న భాగంలో మంటపెట్టాడట. ఆయన్ను చట్టం చుట్టరికానికి ఆహ్వానించింది.

కుస్తీపోటీలలో కక్షలు

అలహాబాదునుంచి 32 కిలోమీటర్ల దూరంలో వున్న పారాకుఫె అనే ఊరిలో కుస్తీ పోటీ జరిగింది. పోటీలో నిలచిన వ్యక్తికి సంబంధించిన ఒకాయన పిస్టలు తీసి, ఎదుటి వర్గం వారిలో ఒకతన్ని కాల్చాడట. ఇది చూసిన పోలీసు అడ్డుకోబోయేసరికి అతనికి గాయాలయ్యాయట. దాంతో అవతలి వర్గం వారు రెచ్చిపోయారు. గెల్చిన వారి పార్టీ, గెలవని వారి పార్టీ వెర్రెత్తిపోయి, ఈటెలు, బరిశలూ, కర్రలూ తీసుకుని యిష్టారాజ్యంగా కొట్టుకున్నారట. ఫలితంగా రెండు నిండు ప్రాణాలు పోయాయి.



కక్షకి కారణం

అహమ్మదాబాదులో "ది న్యూ ఆర్డర్ బుక్ డిపో" అనే పుస్తకాల షాపు యజమాని భార్యను ఒక వడ్రంగి దారుణంగా చంపేశాడట. భర్త ఊళ్ళో లేకపోవడం వల్ల, మామగారు షాపుకు వెళ్ళడం వల్ల వీరమతి త్రివేది (ఇంటాయన దినకర్ త్రివేది భార్య) ఒంటరిగా వుందట ఇంట్లో. అయితే 18 వ తేదీన ఉదయం 11 గంటల ప్రాంతంలో వీధి తలుపు చప్పుడు అయ్యిందట. వీరమతి త్రివేది బయటికి వచ్చి తలుపు తీసిందట. దాంతో వాళ్ళింటి ముగ్గురి పనివారిలో ఒకడైన మాన్సుక్ ఆమె మీదపడి, ఆమెను దారుణంగా హత్య చేశాడట. ఆర్తనాదం విని పనిపిల్ల జాతన్ అడ్డుపడబోయేసరికి ఆమెనూ గాయపరచి, మాన్సుక్ పారిపోయాడట. ఇంతకీ అంత కక్ష ఎందుకు పూనాడో తెలియలేదు. హత్యకి దొంగతనం మాత్రం కారణం కాదని తేలింది.

*　*　*

బాందుప్ అనే ఊళ్లో ప్రేమాబాయ్ అనే ఆమె మునిసిపల్ మెటర్నిటీ ఆసుపత్రిలో 11 వ తేదీన చేరి ఆరోజే ఆడపిల్లను కన్నదట. రివాజుగా నాలుగు రోజులలో ఆమెను ఆసుపత్రి అధికారులు ఇంటికి పంపబోయారట. కానీ, నా అనే వారెవరూ రానందున మరో కొన్నాళ్లుండడానికి అంగీకరించారట. ప్రేమబాయి 18 వ తేది సోమవారం తన పసికందును పీక పిసికి చంపేసిందట. గుడ్డ మెడ చుట్టూ వున్న పసికందు శవాన్ని చూసి, అదేమని అడుగుతే, "నేనే చంపేశాను. పిల్ల తండ్రికి నేనూ అక్కరలేదు, నా పిల్లా అక్కర లేదు. అందుకే ఇలా చేశాను." అందట.

*　*　*

ఇల్లాలి సాహసం

నవజీవన్ అనే పత్రిక ఎడిటర్ సత్యదేవ్ శర్మ అనే ఆయన యింట్లో దొంగలు పడి, దోచుకుపోతుంటే వాళ్ళావిడ లేచి వెంటబడిందట. దాంతో ఆ ఆరుగురు దొంగల్లో కొందరు లాఠీలతో ఆమె తల మీద మూడు దెబ్బలు కొట్టారట. అయినా ఆమెతలో చేతో పుచ్చుకుని పెడబొబ్బలు పెట్టిందట. దొంగలు వెర్రెత్తి ఆమె మీద రాళ్ళు విసిరారట. ఆ రాళ్లు వరండాలో నిద్రపోతున్న 16 ఏళ్ళ కుఱ్ఱాడికి తగిలాయట. అయినా ఆమె ఊరుకోక, యింకా అరిచేసరికి దొంగతనం చేసిన పెట్టె ఆ పక్క సాళాల్లో పడేసి పారిపోయారట.

*　*　*


కర్నూలు జిల్లా పెండేకల్లు రైల్వేస్టేషను సమీపంలో వాగు వొడ్డున గుడిసెల్లో నిద్రపోతున్న ఒక ఉపాధ్యాయుని, ఆమె నలుగురు పిల్లలు (21 వ తేది రాత్రి రెండుగంటలకు) వరద నీరు పొంగడం వల్ల కొట్టుకుపోయారట—పాపం!

*　*　*

తమిళ నటుడు యస్. యస్. రాజేంద్రన్ మద్రాసు ఎల్డామ్స్ రోడ్డులోని తన యింట్లో మొన్న సోమవారం 25 వ తేదీన రాత్రి ఒక నాటకం రాసుకుంటుండగా సుమారు రెండు గంటల ప్రాంతంలో వెనక నుంచి ఎవరో వచ్చి అతన్ని కత్తితో పొడిచారట. గాయాలు బలంగా మాత్రం తగల్లేదు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడాయన.

పిల్లల అపహరణ

నిక్రమ్‌గంజ్ అనే ఊళ్లో 17 వ తేదీన తన యింటి వరండాలో తన ఏడేళ్ళ పిల్లాణ్ణి పక్కన పెట్టుకుని నిద్రపోతున్న ఒక తండ్రికి తెలియకుండా ఆ పిల్లాణ్ణి ఎవరో ఎత్తుకుపోయారట. తెల్లారి విషయం తెలిసిన ఆ తండ్రి తల్లడిల్లిపోయాడట. ఆ పిల్లాణ్ణి పెట్టి తండ్రి వద్ద డబ్బు గుంజడానికే బహుశా ఎత్తుకుని పోయి వుండవచ్చు అనుకుంటోంది ప్రజ. అసలా ప్రాంతాల్లో పిల్లలెత్తుకు పోవడం కొంచెం ఎక్కువేనని అంటున్నారు. వాటీజ్ గవర్నమెంట్ డూయింగ్?



విరిగిన మనసు - ఆత్మహత్య

"నాయునా : నీకో మంచి పిల్లను చూశాం. పెళ్లి చేస్తాం. ఏమంటావ్" అని అడిగితే, "లేదమ్మా: నేను మద్రాసులో ఒకమ్మాయిని ప్రేమించాను. ఆమెనే పెళ్లి చేసుకుంటాను. వేరెవర్నీ చేసుకోలేను. అవును. లేను" అన్నాడట మద్రాసులో పోలీసు వుద్యోగం చేస్తున్న విన్సెంట్ అనే 24 ఏళ్ళ అతను. కానీ విన్సెంట్ తల్లి 'వీల్లేదు. నేను చూపించి నమ్మాయినే చేసుకోవాలి' అందట. దాంతో, మనస్సు విరిగిపోయిన విన్సెంట్ తుపాకితో రెండు సార్లు కాల్చుకుని, మరణించాడట. అతని జేబులో తన తల్లికి ఒక వుత్తరం, అక్కగారికో వుత్తరం, పోలీసు వున్నతోద్యోగికో వుత్తరం రాసి పెట్టుకున్నాడట.

* * *

ఆవు దూడ తల్లి వద్ద తాగే పాలు కూడా తనకే కావాలనుకున్న మానవుడు ఆ దూడను చంపి, ఆ చర్మం తల్లికి వాసన చూపి, పాలు పిండుకుంటాడు. ఈ రకంగా ఏటికి 3,50,000 దూడలు, (ఆవు గేదె కూడా) చంపబడుతున్నాయని ఇండియాగోలో లెక్కలు కట్టారు. అయితే కుటిలవి చేపల నుంచి పాలు తీయడం కనిపెట్టారట. ఇక యీ బాధ వుండదని, యీ చేపల నుండీ పాలు తీసి, పొడి చేసి దాచుతారని, ఆ పొడి నీళ్లల్లో కలుపుతే మామూర్లులా పాలలానే వుంటుందని, పాల కన్నా అధికంగా ప్రొటీనులు కలిగి వుంటుందనీ డాక్టర్, సి. జి. మార్టెనో అన్నారట. అనగా పాలు మాంసాహారంగా మారిందన్నమాట.

హిందీనటిపై నిర్మాత దావా

హింది నటి సాధన అమరనాథ్ నాయర్ అనే ... చలనచిత్ర నిర్మాత వద్ద ఓ అయిదు వేలు ...సుకుని, తిరిగి యిచ్చేటపుడు పంజాబ్ నేషనల్ బ్యాంకు చెక్కు రాసి యిచ్చిందట. కానీ ఆ బ్యాంకులో ... తన ఖాతా ఏనాడో మూసేసిందని బ్యాంకు ... చెప్పేసరికి అమరనాథ్ "ఇదేమిటు"ని ...గారట. ఇంతకాల్ అనే సినిమా విడుదల ...రోందని, అదయ్యాక డబ్బు యిస్తానని, ..., ఆమె భర్త నయ్యర్ నచ్చచెప్పారట. కానీ ... ప్రకారం యివ్వలేదట. దాంతో అమరనాథ్ ...ర్టులో దావావేశారట. కోర్టు పిలుపును కూడా ... లక్ష్యపెట్టక, పిలుపు ప్రకారం కోర్టుకు ...జరు కాలేదని, ఆమె కోర్టుకు వచ్చే తీరాలని, కేసు ...ద్దా వేస్తూ జడ్జిగారు అన్నారట.

* * *



ఊహ నిజంకంటె బాగుంటుంది

పూనాలో "ఆయా సావన్ ఝూమ్‌కే" అన్న చిత్రం ఆడుతున్న థియేటరుకు ఓ గుడ్డివాడు వచ్చి టిక్కెట్టు కొనబోతే, హాలువారు నవ్వి అవునూ నీకు సినిమా ఎందుకు అనడిగారట. దాని కతను తిరిగి నవ్వి, "నే సినిమా చూడలేకపోతే నేం పాటలు, మాటలూ వింటాను. దానిబట్టి పాత్రలనూ, వారి ఆకారాలనూ, దృశ్యాలనూ నా యిష్టం వచ్చినట్టు వూహించుకుంటాను. మీరు జరిగేదే చూస్తారు. నిజంగా మీకన్నా నేనే గొప్ప.. వూహ నిజం కన్నా బాగుంటుంది." అన్నాడట— రియల్లీ..


నిద్రపోతున్న పోలీసులపై నాటు బాంబు ప్రయోగం


ఆగస్టు 22 వ తేదీన తెల్లవారు ఝామున 4.30 గంటలకు ఎవరో ఓ సాహసీయుడు విసిరిన నాటుబాంబు పేలి (సికిందరాబాద్‌లో) ఆ చుట్టు పక్కల వాళ్ళను అదరగొట్టిందట. సికిందరాబాద్ రైల్వేస్టేషనుకు సమీపంలో వున్న ఒక కట్టడం పూర్తికానిబంగళాలోని నిద్రపోతున్న పోలీసు బలగం మీద విసరబడిందట. జంటనగరాల్లో ఇది ఎనిమిదో బాంబట. భలే లెక్కలు బాగుగనుందను.

* * *

గుల్బర్గా లక్ష్మణ్ గారికి—

"పేషంటుకు ఆపరేషను చేస్తున్న సమయంలో సూచరింగ్ నీడిల్ నుండి చిన్నముక్క విరిగింది. ఆ విషయాన్ని అదే క్షణంలో సర్జను గమనించడం జరిగింది. ఎంత ప్రయత్నించినా ఆ చిన్నముక్క కనిపించలేదు. ఆ సూది ముక్క దొరికినంత వరకూ వెదుకను రోగి పరిస్థితి (general condition) అనుకూలంగా లేకపోవడంవల్ల ఆపరేషను విధిగా ముగించవలసి వచ్చింది." అని రాశారు. అయ్యా: నే రాసిన విషయంలో పొరపాటు ఏమీ రాయలేదు. 18—4—69 వ తేదీ పక్క "దినత్తంతి" అనే తమిళ పత్రికలో పడిన వార్త యథాతథంగా రాశాను. ఇంతకీ మీరు సూది అని రాశారు. మీరు సూదిముక్క అని రాశారు. కానీ యినా - కుడుతుంటే ముక్క విరిగిపోడం ఏమిటి? రోగుల్తో పరిహాసమా! ప్రాణాలతో చెలగాటమా! నే రాసిన వార్త మరోసారి చదవండి! పాలాక్షుడు





"ప్రేమకానుక"లో విజయశ్రీ

సినిమా

హాస్యనటుడు శ్రీ పద్మనాభంకు పురాణ కథలన్నా, చారిత్రాత్మక కథలన్నా మక్కువ ఎక్కువ. అందుకే 'శ్రీ రామ కథ'ను నిర్మించిన వెంటనే 'కథానాయిక మొల్ల'ను ప్రారంభించారు. ఈ 'మొల్ల'ను శ్రీ ఇంటూరి వ్రాశారు; ఇన్నాళ్లకు శ్రీ పద్మనాభంద్వారా వారి శ్రమకు ఒక రూపం వచ్చింది. మూలానికి యెలాంటి ఇబ్బంది కలగనీయకుండా, పెల్యూలాయిడ్‌కు అవసరమయిన కొన్ని అంశాలను మాత్రం జతపరచి 'మొల్ల'ను సర్వజనాకర్షణీయంగా శ్రీ పద్మనాభం చిత్రీకరిస్తున్నారు. మొల్లపాత్ర పోషణ కుమారి వాణిశ్రీ, నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీ పద్మనాభం తెనాలి రామలింగడుగాను, వారి సతిగా ప్రమీలారాణి, భగవంతుని వేషంలో శ్రీ హరనాథ్, కృష్ణదేవరాయలిగా శ్రీ సత్యనారాయణ, రంగనాయకిగా గీతాంజలి నటిస్తున్నారు. చిత్రానికి మూలస్తంభాలయిన కేశన్న భూమికను శ్రీ గుమ్మడి, రామాచారిపాత్రను శ్రీ నాగభూషణం, తిక్కన్న వేషాన్ని శ్రీ రాజబాబు, సీతమ్మ పాత్రను హేమలత నిర్వహిస్తున్నారు.

శ్రీ ఇంటూరి కథకు శ్రీ బి. ఎల్. ఎన్. ఆచార్య మాటలను సమకూర్చారు; సంగీతాన్ని శ్రీ కోదండపాణి, ఛాయను శ్రీ సత్యనారాయణ, ఆర్టును శ్రీ అనంతరామన్, కూర్పును శ్రీ హరినారాయణ చూస్తున్నారు; సహాయదర్శకత్వంలో 'అందెవేసినచేయి' అనిపించుకునే శ్రీ ఆదుర్తి నరసింహమూర్తి 'కథానాయిక మొల్ల' దర్శకునికి సహాయకుడిగా పనిచేస్తున్నారు. శ్రీ పద్మనాభం సోదరుడు, వ్యాపారదక్షత గలవాడుఅయిన శ్రీ పురుషోత్తం ఈ చారిత్రాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరి



'అగ్గివీరుడు'లో రామారావు, విజయలలి

ఈ చిత్రాన్ని చూపించే బాధ్యతను లక్ష్మీ ఫిలింస్ తీసుకున్నారు.

* * *

జానపద చిత్రనాయకుడిగా శ్రీ కాంతారావుకు ప్రజల్లో ప్రత్యేకస్థానం యేర్పడానికి కారకులయిన వారిలో దర్శక శ్రీ జి. విశ్వనాదంకూడా ఒకరు; శ్రీ విఠలాచార్యకు గురువులు; జానపద చిత్రాలలో కనిపించే స్టంటు దృశ్యాల చిత్రీకరించడంలో వీరికి వీరే సాటి.

శ్రీ విశ్వనాధం ప్రస్తుతం నవ... వారి 'ఉక్కుపిడుగు' టి. సి. ఎస్ వారి ...



'తాళిబొట్టు'లో జ్యోతిలక్ష్మి.

భామి; విజయరాణి కంబైన్స్ చిత్రం; విజయరాముడు, శ్రీమతి కృష్ణవేణి నిర్మించే జానపద చిత్రాలకు దర్శకుడు; ఈ చిత్రాలన్నింటిలోనూ రాజశ్రీ, కాంతారావులు నాయకీనాయకులుగా నటించడం ఒక విశేషం.

* * *

'మరపురాని కథ' 'అపోద్యుడు' 'ఆస్తులు అంతస్తులు' 'అన్నదమ్ములు' చిత్రాలను విజయవంతంగా డైరెక్టు చేసిన శ్రీ వి. రామచంద్రరావుకు తెలుగు మార్కెట్టులో మంచి డిమాండ్ వుంది;




'మా మంచి అక్కయ్య'లో రాజబాబు రమాప్రభ.

రాజ్యలక్ష్మి సంస్థలో గట్టి అనుభవాన్ని గడించిన శ్రీ రామచంద్రరావు ఆపైన తన స్వయంకృషితో మంచి దర్శకుడనిపించుకోగలిగారు;

శ్రీ రామచంద్రరావు ప్రస్తుతం 'మా మంచిఅక్కయ్య', 'అఖండుడు', శ్రీకాంత్ ప్రొడక్షన్స్, తిరుమల పిక్చర్స్, కల్పనా చిత్రవారి కొత్త చిత్రం యొక్క దర్శకత్వ బాధ్యతలను నిర్వహిస్తున్నారు; 'మా మంచి అక్కయ్య'లో శ్రీ శోభన్‌బాబు కథానాయకుడు; మిగతా చిత్రాలన్నింటిలోనూ శ్రీ కృష్ణ హీరో.

* * *



'సిపాయి చిన్నయ్య'లో నాగేశ్వరరావు, పండరీబాయి, నాగభూషణం, జగ్గయ్య.

శ్రీయుతులు వి. మధుసూదనరావు, ఆదుర్తి సుబ్బారావులవద్ద సహాయ దర్శకుడిగా వుండిన శ్రీ పి. చంద్రశేఖరరెడ్డి అనూరాధా ఆర్ట్స్ ప్రారంభించనున్న చిత్రానికి దర్శకుడు. వీరు పనిచేసిన దర్శకుల చిత్రాల్లో ముప్పాతిక పైబాగం శతదినోత్సవ, రజతోత్సవం చేసుకున్న చిత్రాలే కావడంవల్ల, ఆ ఫార్ములా శ్రీ రెడ్డిగారికి కూడా తెలిసి వుంటుంది; కాబట్టి వీరి తొలిచిత్రమే విజయవంతమయిన చిత్రంగా వుండొచ్చు. శ్రీ ఎన్. వి. ప్రభాకరరెడ్డి నిర్మించనున్న యీ చిత్రానికి శ్రీ ఆత్రేయ మాటలను, శ్రీ మహదేవన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు; నాయకీనాయకులుగా విజయనిర్మల, కృష్ణ నటించగలరు.

* * *

'పరమానందయ్య శిష్యులకథ' వంటి హాస్యరస ప్రధానమయిన చక్కటి జానపద చిత్రాన్ని నిర్మించి, మొదటి ప్రయత్నంలోనే ఘనవిజయాన్ని సాధించిన శ్రీ తోట సుబ్బారావు అతిత్వరలో ఒకజానపద చిత్ర నిర్మాణానికి పూనుకుంటున్నట్లు తెలుస్తుంది; ఈ చిత్రానికి దర్శకత్వం



"అగ్గివీరుడు"లో విజయలలిత, రామకృష్ణ

వహించవలసినదిగా శ్రీ విఠలాచార్యను కోరి నట్లు, వారు ప్రయత్నిస్తానని చెప్పినట్లు రూఢిగా తెలియవచ్చింది; శ్రీ విఠలాచార్య దర్శకత్వానికి అంగీకరించి నట్టయితే నాయకుడిగా శ్రీ ఎన్. టి. రామారావు నటించడానికి అవకాశంవుంది.

* * *

శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించే ప్రతిచిత్రం సాంఘిక కథాంశం గలిగివుంటుంది. ఫ్యామిలీ సెంటిమెంటుకు ప్రాధాన్యత వుంటుంది; సంగీత ప్రధానంగా వుంటుంది; మంచికథ, చక్కటి ట్రీట్‌మెంట్ వుండితీరుతుంది. అన్నీ చక్కగావుంటేనే శ్రీ మధుసూదనరావు నిర్మాణాన్ని ప్రారంభిస్తారు; అందుకే వారి నిర్మాణంలో వెలువడ్డ అన్ని చిత్రాలు ప్రేక్షకుల అభిమానధనాన్ని సంపాదించగలుగుతున్నాయి; వీరు నిర్మించిన 'ఆత్మీయులు' ఆంధ్రప్రదేశ్‌లో విజయఢంకా మ్రోగిస్తోంది; వీరు అన్నపూర్ణా పిక్చర్స్ బ్యానర్‌లో నిర్మిస్తున్న చిత్రంకూడా వారి విడుదలయిన చిత్రాలకన్నా మిన్నగా వుండగలదని ఆశించవచ్చు. ఈ చిత్రానికి శ్రీ డి. వి. నరసరాజు మాటలను సమకూర్చారు. శ్రీ నాగేశ్వరరావు నాయకుడి పాత్రను పోషిస్తున్నారు. శ్రీ యోగానంద్ యీ చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు. చిత్రం యొక్క షూటింగు హైదరాబాదు సారథిలో జరుగుతూ వుంది.

* * *

సినిమా


నిర్మాత శ్రీ పింజల సుబ్బారావు శ్రీ విఠలాచార్య దర్శకత్వంలో నిర్మిస్తున్న జానపద చిత్రాన్ని ఒక ప్రముఖ డిస్ట్రిబ్యూటరుకు అవుట్‌రైట్‌గా కొన్ని లక్షలకు అమ్మగలిగారు; ఈ చిత్రంలో శ్రీ రామారావు నాయకుడయితే, నాయిక భూమికలను శ్రీమతి కే. ఆర్. విజయ రాజశ్రీ ధరిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ కోదండపాణి సంగీతాన్ని; నాగేశ్వరరావు ఆర్టును; శ్రీ వేణు ఛాయను నిర్వహిస్తున్నారు.

* * *

ఆగస్టు 16 న శ్రీ పింజల సుబ్బారావు మౌంటురోడ్డులోని ఒకపెద్ద భవంతిని (పాత పూర్ణాపిక్చర్స్ ఆఫీసును) కొన్నారు.

* * *

మిత్రా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న 'మళ్లీపెళ్లి' షూటింగు పూర్తయింది; కథలో నూతనత్వం కనిపించే యీ చిత్రాన్ని శ్రీ సి. ఎస్. రావ్ అన్ని జరగత్తుల టేస్టుకు తగ్గట్టు చిత్రీకరించారు ఒక తమిళచిత్ర ఆధారంగా నిర్మించబడ్డ యీ చిత్రానికి శ్రీ ఆత్రేయ మాటలను, పాటలను, శ్రీ మహదేవన్ సంగీతాన్ని; శ్రీ జి. కె. రాము ఛాయను, నిర్వహించిన యీ సమస్యాత్మకమయిన సాంఘికంలోని ప్రధాన పాత్రలను శ్రీయుతులు కృష్ణ, కృష్ణంరాజు,



'జన్మభూమి'లో బాలకృష్ణ, కల్పన.

ప్రభాకరరెడ్డి, రేలంగి, రాజబాబు ధూళిపాళ, మిక్కిలినేని, నాగయ్య విజయనిర్మల, అనిత, సూర్యకాంతం, స్నేహలత, నిర్మల, ఉదయచంద్రిక ధరించారు.

* * *

సహాయ దర్శకుడిగా రంగప్రవేశం చేసి, నిర్మాణ నిర్వాహకుడిగా మార్పుచెంది, నేడు నిర్మాత కాగలిగిన శ్రీ ఎ పూర్ణచంద్రరావు నిర్మిస్తున్న చిత్రమే 'మాతృదేవత' ఈ చిత్రానికి శ్రీమతి సావిత్రి దర్శకురాలు; ముఖ్యనటుడు శ్రీ ఎన్. టి రామారావు. ఈ చిత్రానికి శ్రీ సత్యగాత్ర స్క్రీన్‌ప్లే వ్రాయడం ఒక విశేషం; శ్రీ మద్దిపట్ల సూరి సంభాషణలను సమకూర్చారు. శ్రీ మహదేవన్ సంగీతం సమకూర్చారు ఈ చిత్రంలో వినిపించే పాటలను శ్రీ నారాయణరెడ్డి, శ్రీ దాశరథి వ్రాసారు శ్రీ బి ఎస్ కృష్ణ దర్శకత్వాన్ని, శ్రీ సింగ్‌రెబర్ ఛాయాగ్రహణాన్ని; కూర్పును శ్రీ ఎస్

సినిమా డైరీ

- సురేష్ మూవీస్ "సిపాయి చిన్నయ్య" బ్యాక్ ప్రొజక్షన్‌లో శ్రీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.
- "ఇల్లా—పెళ్లా" షూటింగు వాహిని స్టుడియోలోను, వేరీనా బీచ్‌వద్దను శ్రీ రామారావు దర్శకత్వంలో జరిగింది.
- "అఖండుడు" షూటింగు వాహినిలోనూ, ఏసస్‌లోనూ జరిగింది, కృష్ణ, భారతి పాల్గొన్నారు.
- పి.ఎస్.ఆర్ పిక్చర్స్‌వారి జానపదం షూటింగు వాహినిలో జరిగింది. బాలకృష్ణ, శుక్రశ్రీ పాల్గొన్నారు.
- "తాళిబొట్టు" షూటింగు వి. జి. పిలో జరిగింది. కృష్ణ, కృష్ణంరాజు, విజయనిర్మల, విజయలలిత, సూర్యకాంతం పాల్గొన్నారు.
- జగపతి పిక్చర్స్‌వారి "అక్కాచెల్లెలు" షూటింగు హైదరాబాదు సారథిలో జరిగింది ముఖ్యనటీనటులందరూ పాల్గొన్నారు.
- శ్రీ రాజ్ ఆర్ట్ ఫిలింస్‌వారి "విచిత్ర కుటుంబం" నూరురోజుల పండుగను నిర్మాత శ్రీ వి. కె. పి. సుంకవల్లి మద్రాసులోని హోటల్ "సవేరా"లో వైభవంగా జరిపారు. శ్రీ ఎన్. టి. రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఎన్. మూర్తి నిర్వహిస్తున్న ఈ చిత్రంలోని ప్రధానపాత్రలను శోభన్‌బాబు, నాగభూషణం, రేలంగి, రాజబాబు, ప్రభాకరరెడ్డి, జగ్గారావు, సావిత్రి, చంద్రకళ, హేమలత, బాలసరస్వతి, మంజుల, బేబిరాణి పోషిస్తున్నారు. ఈ చిత్రం పూర్ణా పిక్చర్స్‌ద్వారా విడుదలౌతుంది.

* * *


సెప్టెంబరు మొదటిరోజున టైగర్ ప్రొడక్షన్స్‌వారి 'అఖండుడు' షూటింగు వాహినీ స్టూడియోలో ప్రారంభమయింది. శ్రీయుతులు పహిల్వాన్ కాంతారావు, హుస్సేనుల్లా నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీ సి. ఎస్. రావు కథకుడు; మొదటి షాటుకు శ్రీ బాబ్జి క్లాప్ కొట్టగా, శ్రీ కామరాజు (పూర్ణాపిక్చర్స్) స్విచ్ ఆన్ చేసారు. ప్రారంభోత్సవానికి శ్రీయుతులు యు. విశ్వేశ్వరావు, పి. పుల్లయ్య, బెనర్జీ, సి. ఎస్. రావు, ఆనందమోహన్, జయలక్ష్మినాగేశ్వరరావు, మమత చిత్ర భద్రయ్య, టి. చలపతిరావు, మహారథి, విచ్చేసారు.

'హరహర సురహర
హరహర శంకరా'

అనెడి భక్తి ప్రపూరితమయిన పాటను శ్రీమతి జానకిచే మధురంగా సంగీత దర్శకులు శ్రీ చలపతిరావు పాడించారు. ఈ పాటను శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి వ్రాసారు. ఆదిదంపతుల సమక్షంలో (విగ్రహం ముందు) కుమారి భారతి ముకుళిత హస్తాలతో ప్రార్థించే సన్నివేశాన్ని దర్శకుడు శ్రీ వి. రామచంద్రరావు చక్కగా చిత్రీకరించారు.

* * *

'అసాధ్యుడు'గా మిమ్మల్ని ఆకర్షించిన కృష్ణ యిపుడు 'అఖండుడు' అయ్యాడు; అసాధ్యుణ్ణి శ్రీమతి కె. ఆర్. విజయ చేసుకుంటే, అఖండుణ్ణి కుమారి భారతి వరించబోతూంది. నేను అసాధ్యుణ్ణి మాత్రమేకాను, అఖండుణ్ణి కూడా అని శ్రీ వి. రామచంద్రరావు దర్శకుడిగా అనిపించుకుంటారు. ఈ చిత్రానికి శ్రీ వి. ఎస్. ఆర్. స్వామి ఛాయను, శ్రీ మహారథి మాటలను, శ్రీ ప్రకాశం కూర్పును, శ్రీ కుమార్ కళను చేపట్టారు. ఈ చిత్రంలోని ముఖ్యభూమికలను కృష్ణతో



"నా దేశం"లో ప్రభాకరరెడ్డి, సుజాత

ప్రభాకరరెడ్డి, రాజబాబు, భారతి, రమాప్రభ, ముక్కామల, పహిల్వాన్ కాంతారావు మరియు గీతాంజలి ధరిస్తున్నారు. ఈ చిత్రం పూర్ణాపిక్చర్స్‌ద్వారా విడుదలౌతుంది.

* * *

'కథానాయకుడు' చిత్రనిర్మాత శ్రీ కె. గోపాలకృష్ణ మరొక చక్కటి సాంఘిక కథకోసం వెతుకుతున్నారు. షూటింగు బహుశా 1970 ప్రారంభంలో వుండగలదని చెప్పారు. ఈ చిత్రాన్ని శ్రీ హేమాంబరధరరావు డైరెక్టు చేస్తారు.

* * *

శ్రీ రామానాయుడు నిర్మిస్తున్న 'సిపాయి చిన్నయ్య' షూటింగు (ఇన్‌డోర్) పూర్తయింది. ఈ నెల మూడవ తేదిన విలువయిన బ్యూక్‌కారును డయినమైట్‌తో నిజంగానే కాల్చివేసారు (సహజత్వం కోసం); 'అదృష్టవంతులు' చిత్రంలో క్లైమాక్స్ ఫయిట్‌ను అద్భుతంగా (ప్రాణాలకు తెగించి) చేసిన శ్రీ నాగేశ్వరరావు 'సిపాయిచిన్నయ్య'లో వొళ్ళు జలదరింపచేసే సాహసోపేతమయిన ఫయిట్లను చేసారు. ఈ చిత్రంలో శ్రీ అక్కినేని సిపాయి చిన్నయ్యగాను, కెప్టెన్ భాస్కర్‌గాను విశిష్టమయిన నటనను ప్రదర్శించారు. శ్రీ కురయూర్ మూర్తి వ్రాసిన బిగువయిన కథకు, శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ దీటయిన మాటలను వ్రాసారు; శ్రీ ఎం. ఎస్. విశ్వనాథన్



'సప్నోంకా సౌదాగర్'లో రాజ్‌కపూర్, హేమమాలిని

సినిమా

సంగీతం వినిపించారు. శ్రీ జి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకత్వపు ప్రతిభ రాణించే అవకాశం ఈ చిత్రం కలిగిస్తుంది. శ్రీమతి కె. ఆర్. విజయ, శ్రీ నాగేశ్వరరావుకు సంబంధించిన రెండు డ్యూయెట్ పాటలను రంగుల్లో కేరళ సుందర పరిసర ప్రాంతాల్లో అక్టోబరులో చిత్రీకరించడంతో 'సిపాయి చిన్నయ్య' షూటింగు పూర్తవుతుంది. ఈ చిత్రంలోని ముఖ్యపాత్రలను అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, మిక్కిలినేని, కె. ఆర్. విజయ, భారతి, పండరీబాయి ధరించారు. ఈ చిత్రాన్ని నవయుగా విడుదల చేస్తారు.

*   *   *

శ్రీ రామానాయుడు తమిళంలో నిర్మిస్తున్న సాంఘిక చిత్రంలోని ప్రధాన పాత్రలను మేజర్ సుందరరాజన్, వెన్నిర ఆడై నిర్మల, పండరీబాయి, రోజారమణి, ప్రభాకర్ పోషిస్తున్నారు. ఈ చిత్రం కన్నడంలో ముప్పైయైదు వారాలు ప్రదర్శింపబడింది. ఈ చిత్రానికి తమి



'అలిపిరి నుంచి పందెం'లో
భారతి, కాంతారావు

ళంలో 'నమ్మ కుళందైగళ్' అని పేరు పెట్టారు; ఈ చిత్రాన్ని శ్రీ శ్రీకాంత్ డైరెక్టు చేస్తున్నారు.

*   *   *

మహాలక్ష్మి మూవీస్‌వారి 'మా నాన్న నిర్దోషి' చిత్రంతో బాలబాలికల పాల్గొనే బాలను రంగుల్లో తీసార 'భగవంతుడు, న్యాయం, ధర్మం, పాపల హృదయం'—వీటియొక్క ప్రయోజనాన్ని చాటిచెప్పే చక్కటి సాం చిత్రం. శ్రీ నందనరావు దర్శకత్వం వహిస్తున్నారు. కృష్ణ, విజయనిర్మల, గుమ్మడి, నాగభూషణం, రాజబాబు, ప్రభ ముఖ్యభూమికలను పోషించిన చిత్రం పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదలౌతుంది.

*   *   *

శ్రీ హేమాంబరధరరావువద్ద
దర్శకుడుగా వుంటున్న శ్రీ కె. మహే
అకౌంటెంటుగా వుంటున్న శ్రీ

మీకు తెలుసా?

ప్రముఖనటుడు, దర్శకుడు శ్రీ ఎన్. టి. రామారావుకు పి. ఎస్. ఆర్ పిక్చర్స్ కత్తియుద్ధం సన్నివేశ చిత్రీకరణ సమయాన కత్తిదెబ్బ వల్ల బలమయిన గాయం తగిలింది. ఇప్పుడు నయమై షూటింగులో పాల్గొంటున్నారు.

కిలాడా అనేడి ఆంగ్లనటి హాస్యనటుడు శ్రీ నాగేష్‌కు జంటగా శ్రీ ఎన్. వి. సుబ్బయ్య నిర్మించే చిత్రంలో నటిస్తుంది.

ప్రముఖ హిందీనటి నర్తకి అయిన కుమారి హేమమాలిని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి 'నటన కళై అరసి' అనే బిరుదాన్నిచ్చారు

తమిళ నేపథ్యగాయకుడు శ్రీ టి. ఎం. సౌందరరాజన్ ఇప్పటికి సుమారు మూడువేల పాటలను పాడి వుంటారట

సెక్సువుంటే చిత్రానికి జనం వస్తారు, డబ్బులు యిస్తారు అంటారు. కానీ సెక్సులేని 'సౌండ్ ఆఫ్ మ్యూజిక్' బ్రహ్మాండంగా ప్రదర్శింపబడినది.

కృష్ణమూర్తి కలిసి స్థాపించిన సంస్థయే అజంతా మూవీస్.

వీరు నిర్మిస్తున్న చిత్రానికి 'మెరుపు వీరుడు' అని పేరుపెట్టారు; శ్రీ టి. ఎల్. కాంతారావు మొదటిసారిగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు; ఎడిటరుగా వుండే శ్రీ హరినారాయణ డైరెక్టు చేస్తున్న మొదటి చిత్రంకూడా యిదే కథ, మాటలను శ్రీ జి. కె. మూర్తి, సంగీతాన్ని శ్రీ ఘంటసాల, ఛాయను శ్రీ థామస్, కళను శ్రీ అనంతరామ్ నిర్వహిస్తున్న యీ జానపదచిత్రం వర్క్ రెండు రీళ్ళు పూర్తయింది.

శ్రీయుతులు కాంతారావు, రాజబాబు, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, కాకరాల, గణేష్, రాజశ్రీ, లక్ష్మి, విజయలలిత, పుష్పకుమారి, శ్యామల మరియు శ్రీ రాజనాల ప్రధాన భూమికలను ధరిస్తున్న యీ చిత్రాన్ని పూర్ణా పిక్చర్స్ విడుదలచేస్తారు.


* * *

రాజలక్ష్మి పిక్చర్స్‌వారి 'గూఢచారి 116'ను ప్రతిభావంతంగా డైరెక్టు చేసిన శ్రీ ఎం. మల్లికార్జునరావు స్థాపించిన సంస్థయే పద్మావతి ఫిలింస్. వీరు కస్టమ్ మరియు క్రయిం జ్యాక్ గ్రౌండు గల చిత్రాన్ని నిర్మిస్తున్నారు: శ్రీ ఆరుద్ర రచన సాగించారు; శ్రీ మహదేవన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు; శ్రీ వి. ఎస్. ఆర్. స్వామి కెమరాను నడపడానికి అంగీకరించారు! చిత్రంలో కనిపించే సెట్లను శ్రీ కె. నాగేశ్వరరావు నిర్మిస్తారు చిత్రంలోని ప్రధాన పాత్రలను శ్రీయుతులు కృష్ణ, విజయనిర్మల, రాజబాబు, విజయలలిత, సహాయను కాంతారావు ధరిస్తారు; కుమారి ఎల్. ఆర్. ఈశ్వరి పాడిన పాటను దర్శకుడు శ్రీ మల్లికార్జునరావు విజయా గార్డెన్స్‌లో శ్రీ మహదేవన్‌చే రికార్డు చేయించారు:

'సొగసు నాదే నాదే
సుఖం నీదే నీదే'

శ్రీ ఆరుద్ర వ్రాసిన యీ పాటకు త్వరలో విజయలలితపై చిత్రీకరిస్తారు: షూటింగు సెప్టెంబరు మూడవ వారంలో ప్రారంభమౌతుంది.

* * *



"భలే రాజా"లో మీనాకుమారి, రాజ్‌బాబు

ఆగస్టు 29న శ్రీ విజయరాణి కంబైన్స్‌వారి మొదటి చిత్రంయొక్క షూటింగు వెంకటేశ్వరా స్టుడియోలో ప్రారంభమైంది. జయలక్ష్మి పిక్చర్స్ అధినేత శ్రీ టి. నాగేశ్వరరావు స్విచ్ ఆన్ చెయ్యగా, శ్రీ ఎ. భీంసింగ్ క్లాప్ కొట్టారు; శ్రీ జె. ఎం. కృష్ణంరాజా నిర్మిస్తున్న ఈ చిత్రంలోని ముఖ్య భూమికలను కాంతారావు, రాజనాల, త్యాగరాజు, చంద్రమోహన్, అర్జా జనార్దనరావు, శేషయ్య, జయకృష్ణ, అంజనేయులు, రాజశ్రీ, జ్యోతిలక్ష్మి, సబిత, రాజశ్రీ ధరిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ జి. కె. మూర్తి సంభాషణలను, మధు ఛాయను, నాగరాజన్ కళను, టి. వి. రాజు సంగీతాన్ని, కె. ఎం. నాయుడు నిర్మాణ నిర్వహణను, జి. విశ్వనాథం దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు.

* * *

కుమారి వాణిశ్రీ మంచి నటి అనిపించుకుంటూ వుంది; పెద్ద హీరోలతో నటిస్తూ వుంది; తెలుగు తమిళ చిత్రాల కథానాయికగా తనకొక ప్రత్యేక స్థానాన్ని యేర్పరచుకుందామె. తన స్వార్జితంతో నుంగంబాకంలో ఒక పెద్ద భవంతిని కొన్నది. ఆ యింట్లోకి ఆగస్టు 23న ప్రవేశించింది; పరిశ్రమలోని ప్రముఖులందరి ఆశీస్సులనందుకుంది.

* * *

అనేక విజయవంత మయిన చిత్రాలకు నిర్మాణ నిర్వాహకుడిగా వుండిన శ్రీ



ఉక్కుపిడుగు' లో విజయలలిత, రాజబాబు.

ఆనందమోహన్, వి. వి. ప్రొడక్షన్స్‌కు అధినేత అయ్యారు. శ్రీ సేతునాథన్ వ్రాసిన కథకు శ్రీ బొల్లిముంత శివరామ కృష్ణ చేత మాటలను వ్రాయించారు; శ్రీ వి. రామచంద్రరావు డైరెక్టు చేస్తున్నారు; శ్రీ కోదండపాణి స్వరకర్త అయితే, శ్రీ వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రహణ నిర్వాహకులు. కళాదర్శకునిగా శ్రీ బి. ఎన్. కృష్ణ, నృత్య దర్శకునిగా శ్రీ తంగప్ప, కూర్పు నిర్వాహకునిగా శ్రీ గోపాల్ పని చేస్తున్న 'మా మంచిఅక్కయ్య' చిత్రాన్ని ఆంధ్రాలో లాయల ఫిలింస్, నిజాంలో ఉషా ఫిలింస్, సీడెడ్ లో జయలక్ష్మి పిక్చర్స్ విడుదలచేసేందుకు ఒప్పుకున్నారు. ఈ చిత్రంలో కనిపించే ప్రధానపాత్రలను కృష్ణ, టి. ఎల్. కాంతారావు, శోభన్ బాబు, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, పద్మనాభం, రాజబాబు, బాల క్రిష్ణ, అల్లు రామలింగయ్య, కె. ఆర్. విజయ, రాజశ్రీ, గీతాంజలి, సూర్యకాంతం, రమాప్రభ, హేమలత, పుష్పకుమారి, రాధాకుమారి, బేబిరాణీ పోషిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబరులో విడుదల కావచ్చు నని ఊహించబడుతుంది.

* * *

ప్రముఖ దర్శకుడు శ్రీ విఠలాచార్యకు సహాయకుడిగా వుంటున్న శ్రీ వైకుంఠ రామ శర్మ 'లంకె బిందెలు' చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు; గోపీ ఆర్ట్స్ వారు నిర్మించనున్న యీ చిత్రానికి శ్రీ కొడాలి

సినిమా

గోపాలరావు కథ, మాటలను వ్రాస్తున్నారు. శ్రీమతి విజయనిర్మల, శ్రీ కృష్ణ నాయకీ నాయకులుగా నటించనున్న యీ చిత్రానికి శ్రీ కృష్ణ ఛాయను, శ్రీ సోమనాథ్ కళను, శ్రీ గోపాలం సంగీతాన్ని, శ్రీ చిన్నిసంపత్ నృత్యాన్ని నిర్వహించనున్న యీ సాంఘిక చిత్రంలోని ప్రధాన పాత్రలను రేలంగి, రాజబాబు, సత్యనారాయణ, త్యాగరాజు, విజయలలిత, సంధ్యారాణి, ఉదయలక్ష్మి మొ॥ వారు పోషించగలరు. షూటింగు కార్యక్రమం వెంకటేశ్వరా సినీటోన్‌లో జరుగ గలదు.

* * *

శ్రీ ఆర్. ఎన్. నారాయణ నిర్మిస్తున్న 'శ్రీ దేవి' చిత్రానికి శ్రీ బి. ఎస్. నారాయణ దర్శకుడు. శ్రీ పద్మనాభరావు కథను శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ మాటలను వ్రాసారు; శ్రీ జి. కె. వెంకటేష్ సంగీతాన్ని సమకూర్చే ఈ సాంఘికచిత్రంలోని ముఖ్యపాత్రలను శ్రీయుతులు హరనాధ్, కె. ఆర్. విజయ, గుమ్మడి, సూర్యకాంతం, రాజబాబు, సంధ్యారాణి, రాధా కుమారి, బేబి పద్మిని, బేబి బ్రహ్మాజీ, సాక్షి రంగారావు ధరిస్తున్నారు. శారదా స్టూడియోలో నిర్మితమౌతున్న ఈ చిత్రానికి శ్రీ లక్ష్మణగోరె ఛాయా గ్రాహకుడు.

—శ్రీనివాస్

ఆవీ-ఇవీ...

'నెప్జా' నాటక కళాపరిషత్తు

నెల్లూరు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యాన, 1970 జనవరి రెండవవారంలో 'నెప్జా' నాటక కళాపరిషత్తు ఆరవ వార్షికోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంలో, నెల్లూరు టౌన్‌హాలులో భారీయెత్తున నాటక, నాటిక విశ బహుపాత్రాభినయ పోటీలు రాష్ట్రస్థాయిలో జరుపబడుతాయి. ప్రవాసాంధ్రులు సైతం ఈ పోటీలలో పాల్గొనవచ్చును. సినిమా నిర్మాతలు, దర్శకుల, నటీనటుల, యితర సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పోటీలు నిర్వహించబడుతాయి. వివరాలకు:—కార్యదర్శి 'నెప్జా' నాటక కళాపరిషత్తు, ట్రంకు రోడ్డు (నియర్ డిస్పెన్సరీ) క్లబ్ కోర్టు) నెల్లూరు—3 కి రాసి పొందవచ్చు.

* * *

పద్మశ్రీ నటసామ్రాట అక్కినేని నాగేశ్వరరావు చలన చిత్ర జీవిత రజతోత్సవ సందర్భంగా, విజయవాడలోని అన్నపూర్ణా ఆర్ట్స్ అసోసియేషన్ వారు జరిపిన వ్యాస రచన పోటీలో శ్రీ బుజ్జయ్య (ఆత్మకూరు), శ్రీమతి మునుపల్లె సరోజినీ (హైదరాబాద్), శ్రీ కె. విష్ణురావు (విజయవాడ గెలుపొందారు. ప్రత్యేక విజేతలుగా శ్రీ జి. వి. ఎస్. శాస్త్రి (గుంటూరు), శ్రీ ఇ. టి. రామారావు (విజయవాడ), శ్రీ ఎన్. వి. ఎస్. చలపతి (గుంటూరు) వచ్చారు. విజేతలందరికీ సెప్టెంబరు 20 వ తేదీన సంస్థ జరిపే శ్రీ అక్కినేని నాగేశ్వరరావు జ॥ దిన ఉత్సవ కార్యక్రమంలో బహుమతి ప్రదానం జరుగుతుంది. ఈ సందర్భంలో సంస్థ సావనీర్ కూడా విడుదల చేస్తారు.

వై. కె. మూర్తి
కార్యదర్శి, అన్నపూర్ణా ఆర్ట్స్
అసోసియేషన్
విజయవాడ—2

* * *

మద్రాసులోని ఉగాది కల్చరల్ అకాడెమీ వారు స్థానిక బెంగాల్ అసోసియేషన్ హాలులో యిటీవల హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన శ్రీ జి. రామానుజంగారిని సత్కరించారు. ఈ సభకి మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. వీరాస్వామి గారు అధ్యక్షత వహించారు. శ్రీ ఆత్మకూరి కస్తూరి రంగయ్య స్వాగతం చెప్పారు. అకాడెమీ అధ్యక్షులు శ్రీ సోమయాజులు తాము రాసిన ఇంగ్లీషు ప్రశంసాపత్రాన్ని చదివి శ్రీ రామానుజంగారికి సమర్పించారు. అనంతరం చి: శ్రీవిద్య, చి. ... నృత్యప్రదర్శన, ధూళిపాళ, ఛాయాదేవి, మిక్కిలినేని, ప్రభాకరరెడ్డి, చంద్రమోహన్, భానుసారవు, ... భాస్కర్‌లు నటించిన దంత వేదాంతం ప్రదర్శన జరిగాయి. కార్యదర్శి శ్రీ క్రిష్ణ ... వందన సమర్పణ చేశారు.



ఇటీవల కరీమ్‌నగర్‌లోని ఆసుపత్రిలో గాంధీ శతజయంత్యుత్సవ అవుట్ పేషంట్ బ్లాకుకు ప్రారంభోత్సవం చేసిన కరీమ్‌నగర్ జిల్లా కలెక్టర్ సతీమణి శ్రీమతి లక్ష్మీ మాలకొండయ్య.

పుస్తకాలు

అది ప్రశ్న-ఇది జవాబు (నవల)

శ్రీ అవసరాల రామకృష్ణారావు రచన. ఎమెస్కో సైజు 184 పేజీలు. వెల :రూ 2. యం. శేషాచలం కంపెనీ, మద్రాసు, సికింద్రాబాదు, మచిలీపట్నం.

ఎక్కడో యుద్ధం వుందనుకుంటాం. దానిలో చెలటానికి అర్థం ఏమిటి? ఆలోచించి చూస్తే ...మనసుగల ఏ మనిషిలో అంతర్యుద్ధం కాదు?—అని ఒకానొక పాత్ర ప్రశ్నిస్తుంది. దానికి జవాబే ఈ నవల.

...సంవిధానం, ఎత్తుబడి, నడక, ముగింపు అవసరాల వారి కలంతో ఎంత అందంగా నడుస్తాయో ...ఇరవు సొంపులు మనకి కొత్త కాదు.

అయితే—లోగడ వచ్చిన 'ప్రాణాంతక ప్రణయం' (ఎమెస్కో) నవలకీ, ఈ నవలలో శ్రీకృష్ణమూర్తికీ ...పోలికలున్నాయి. రెండు నవలలూ చదివిన ...కులకు ప్లాటు ఇంచుమించు ఒకటిగానే ...స్తుంది. ఆ నవలలో నారాయణ ఆత్మహత్య, ...లో విజయలక్ష్మి దూరంగా పారిపోవడం. ...దులో పినతల్లి, సవతికొడుకుల మధ్య జరిగిన ...హారం. అటువంటిది జరక్కుండా తప్పిపోయింది ఈ నవలలో.

...రచనలలో ఇంత సన్నిహితమయిన ఇటువంటి ...లికలు కన్పించడం అత్యంత సహజం. అయితే ...విన కధనే మళ్లీ చదువుతున్నామా? అని ...కునే అవకాశం ఇవ్వకుండా, జాగ్రత పడవలసిన ...తర బాధ్యత పూర్తిగా ప్రకాశకులదే. అందునా ఎమెస్కోవంటి సంస్థపట్ల ఇలాటి పొరపాటును ...కులు ఎంతమాత్రం వప్పరు.

...దరం ఒకటే

...చన: శ్రీ వీరాజీ. ఎమెస్కో పాకెట్ సైజు ...2 పేజీలు. వెల రూ 2. ప్రచురణ: యం. ...చలం కంపెనీ, మచిలీ పట్నం, మద్రాసు, ...ద్రాబాదు.

...తొలిమలుపు వీరాజీ రచనలో మరొక మలుపు ...నవల. ధనిక మధ్య తరగతి కుటుంబాల మధ్య ...న్న వంతెన. ప్రేమ వివాహాల మధ్య కులమత ... ఉండకూడదని ప్రబోధించే ఒక ...ణ.

...గ్య హాస్య దోరణులలో నడిచే వీరాజీ శైలి ...కొత్త కాదు. ఈ నవలలాంటి ప్లాటూ ...కాదు. ఈ నవల వీరాజీ శైలిలో నడవటమే ...నం.

...ధికారి పేరు లక్ష్మీపతి, సీతారాంభార్య కౌసల్యమ్మ మగడు దశరథరామయ్య—వంటి ...ఏదో ఉద్దేశంతో కావాలని కల్పించి ...రు. మంజుల, జానకి వీరి మధ్య అనురాగం ...చలేదు. వదినా ఆడబడుచుల మధ్య ... సహజం, అనురాగం అసహజం. జానకి మద్దతు చూసుకుని మంజుల మనోహర్‌తో నెయ్యం నెరపడం ఎంతమాత్రం నప్పని విషయం.

మనోహర్, మంజుల—ఇద్దరి పేర్లూ కాలేజీ గోడలమీదికి ఎక్కాయికదా. దీనికి తగినంత పబ్లిసిటీ ఇవ్వక మాటుపరచడంలో రచయిత ఉద్దేశం ఏమిటో?—

ఆధునిక యుగంలో ఆదర్శ వివాహాల ప్రోత్సాహానికి ఇటువంటి నవలలు ఎంతయినా తోడ్పడతాయి.

—శివకుమారి

షణ్ముఖప్రియ

ప్రచురణ: యం. యస్. ఆర్. ఎస్. పబ్లికేషన్స్ ఎస్. ఎ. డి. (పోస్టు) విశాఖపట్నం—9, పేజీలు: 95., వెల:రు.1—50లు.

ఈ రచనను ప్రయోగాత్మక సాంఘిక నవలగ ప్రచురణకర్తలు వర్ణించారు. ప్రయోగం ఎందులోనా అని పరిశీలిస్తే ఆరుగురు రచయిత్రులు కలసి ఒక వంద పేజీల ఊహా చిత్రణాన్ని అందంగా గీయడానికి చేసిన ప్రయత్నంగా ఇది కనిపిస్తుంది. మూలకథను శ్రీ వాత్సవ అందిస్తే కథనాన్ని శ్రీమతులు సరళాదేవి, వాచస్పతి, రంగనాయకమ్మ, దుర్గాకుమారి, సులోచనారాణి, ఐ. వి. యస్. అచ్యుతవల్లిలు చేశారు. ఒకరి కథాకథన పద్ధతికీ, మరొకరి పద్ధతికీ పోలిక లేక పోవడంతో పుస్తకం చదువుతున్నంత సేపూ పాఠకుడికి ఖండానందమే తప్ప పూర్ణతృప్తి లభించదు. 'దేవీకళ్యాణం'లో సరళాదేవి, దేవసేన తలిదండ్రుల అభీష్టానికి వ్యతిరేకంగా మెడిసన్ చదవడం బాలసుబ్రహ్మణ్యంతో కులాంతర ప్రేమ వివాహం చేసుకోవడం వర్ణిస్తుంది. రచన సాఫీగా వున్నా, 'గుండెను కొట్టడం' వంటి ప్రయోగాల్లో ఏదో కృతిమత్వం కనిపిస్తుంది. బాలూతో రైల్లో కొంతసేపు కల్గిన పరిచయంతోనే అతడు దేవసేనతో 'మళ్ళీ స్వయంవరపు ఏర్పాటుంటే వీడికో ఛాన్సు ఇప్పించకూడదూ?' అనడం ఆ పాత్రకు తగినట్లుగా లేదు. అయితే 'ఆమె కన్నీళ్ళే కళ్యాణ గీతిక . లయ్యాయి' వంటి ప్రయోగాలు నవల మొత్తం మీద చాలా ప్రౌఢంగా కనిపిస్తాయి. శ్రీమతి వాచస్పతి విరచిత 'విధివిలాసం' ద్వితీయ ప్రకరణం . బాలూ మరణం, దేవి లక్షాధికారిణి కావడం అయినవారందరూ ఆమె చుట్టూ ఈగల్లా మూగడం ఇందు వర్ణితం. ఈ రచయిత్రికి భాషా భేషజం చాలా ఎక్కువగా ఉన్నట్లుంది. రచనలో 'భాష్పాలూ, చిరునవ్వులోని పరిమళాలూ, విషాద గాథలకు (వ్యక్తులకుగాదు) కాలం దివ్య ఔషధం కావడం, చివ్వున నీళ్లు తిరగడం, రక్తసిక్తం పునరుక్తిగా కన్పించడం' ఉంటాయి. శ్రీమతి ము. రంగనాయకమ్మ రచనలో చదివించుకుపోయే గుణం తప్ప, తిరిగి ఆలోచించుకుంటే మరేమీ కనిపించదు. మధ్యలో ఉపన్యాసాలూ, వింతండవాదనలూ! (పేజీ 38.) శ్రీమతి వనం దుర్గాకుమారి వ్రాసిన భాగంలో దగ్గరనుంచీ తెలనలో 'యూనిటీ' లోపించింది. 'మానవతి' అనడానికి 'మానవతి' అని వ్రాస్తారీ రచయిత్రి. ఈమెలో అరువు తెచ్చుకున్నశ్లోకాల బరువు పాఠకుణ్ని క్రుంగదీస్తుంది. ఉన్నవాటిలో సులోచనారాణి అచ్యుత వల్లిల రచనలే కొంచెం బాగున్నాయి. అయితే అందరిలోనూ సంఘాన్ని ఈ రాసాయల కూడలిగా చూపించే యత్నం కనిపించడం మాత్రం హర్షదాయకం కాదు.

—శ్రీరామచంద్రమూర్తి


పద్మప్రియ

శ్రీ భరణి సంపాదకత్వంలో వెలువడిన "పద్మప్రియ" మాసపత్రిక ప్రారంభ (సెప్టెంబరు) సంచిక మా కార్యాలయం చేరింది. ఇందులో కథలు, సీరియల్, గేయాలూ, సినిమా, రచయితల పరిచయాలూ ఉన్నాయి. ముచ్చటైన ముఖపద్మంతో వెలువడిన ఈ సంచికలోని 64 పేజీలూ పాఠకునికి ఆసక్తిదాయకంగా ఉన్నాయి. వెల – 60 పైసలు. వివరాలకు పద్మప్రియ కార్యాలయం 1/10, తాండవరాయ ముదలి వీధి, మద్రాసు-21 కి రాయాలి.

వనితాలోకం

(14-వ పేజీ తరువాయి)

పక్కింట్లోకి రాబోయేవాళ్లని గురించి మా అత్తయ్య చేసినంత ఊహాగానం రెండు సంవత్సరాలపాటు లత రాసిన దానికంటే ఎంతో ఎక్కువ. 'ఏ పదిమందో పిల్లల వాళ్లొస్తారో!' అనేది సగం స్వగతంగా. 'తెల్లారిందే మొదలు కాకిలా గీపెడుతుంది కాబోలావిడగారు' అనుకునేది. 'ఈ ప్రశాంతం ఇక భస్తే ఉండదు' అనేది. ఆవిడ గారితోపాటు నన్నూ ఊహల శిఖరాన్నెక్కించి కూర్చోపెట్టింది. 'లక్ష్మి మీ అత్తయ్యని పిలు; పక్కింటాయన పల్కరించి పోదామని వచ్చారు' అని మామయ్య పిలిస్తే... రామ! రామ; పరుగున వచ్చి పిల్చాం. 'అది మూగదంట మాట అందుకే వినిపించదు' అన్నారాయన నెమ్మదిగా. నేనూ అత్తయ్యా ఆ క్షణంలో పూర్తిగా మూగబోయాం!



Editea, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

ప్రత్యేకత ఉట్టిపడుతుంది...

టెరీన్-కాటన్ సూటింగులు ధరిస్తే పురుషులు ఎంతో హుందాగ కనపడతారు. వివిధ నేతలలో లభించే యివి మీ రీవికి తగినట్లు ఉంటాయి. దావణగేరే కాటన్ మిల్స్‌చే నేయబడిన టెరీన్-కాటన్ సూటింగులు.

థామ్సన్ మరియు వైడ్ స్ప్రెడ్
67% TERENE (టెరీన్) మరియు 33% కాటన్ సూటింగులు

ది దావణగేరే కాటన్ మిల్స్‌చే నేయబడినవి



ది దావణగేరే కాటన్ మిల్స్ లిమిటెడ్, దావణగేరే.

ASP-DCM-4 TEL